సినిమారంజని
చందా వివరములు
నిడి ప్రతి వెల - రెండు రూపాయిలు
ఏజంటు - పోస్టు
3 నెలలు — రూ.26-00-రూ. 29-25
6 నెలలు — రూ.52-00-రూ. 58-50
సంవత్సరం - రూ.104-00 - రూ.117-00

ANDHRA PATRIKA
Regd. H/VJ NO. 49
ఉదయం
+++

ఆంధ్రపత్రిక

PUBLISHED SIMULTANEOUSLY FROM VIJAYAWADA & HYDERABAD

వ్యవస్థాపకులు : దేశోద్ధారక కాశీనాథుని నాగేశ్వరరావు పంతులు

విజయవాడ మంగళవారం 16-2-88 సంపుటం : 74 సంచిక : 316 పుటలు : 8 వెల : 90 పైసలు

స్వాస్ మింట్స్
అమృతాంజన్ లిమిటెడ్
వారి మరొక గొప్ప కృషి

3/2/983

సంపాదకీయం :-

మార్పులు - చేర్పులు

—*—

కేంద్రమంత్రి వర్గంలో మార్పులూ, చేర్పులూ హటాత్తుగానే వచ్చాయి కాని ఇందులో ఆశ్చర్య పడవలిసినది ఏమీలేదు. ఇటువంటివి జరగటం ఇంచుమించు పరిపాటి అయిపోయింది. ఇద్దరు ముఖ్యమంత్రులు కేంద్రానికి బదిలీ అయ్యారు. ఇద్దరు కేంద్రం నుంచి రాష్ట్రాలకి ముఖ్యమంత్రులుగా వెళ్లారు. కొందరు మంత్రులకి శాఖలు మారాయి. కొందరు కొత్తగా మంత్రివర్గంలో చేరారు-కొత్తగా అంటే అసలే మంత్రులుగా ఉండని వారుకారు, శ్రీ దినేష్‌సింగ్ ఇంతకి ముందు కేంద్ర మంత్రిగా ఉన్నవారే. భారతదేశం ప్రధానమంత్రి హిందీ ప్రాంతం నుంచి తప్ప రావటానికి వీలులేదనేవారు ఉన్నారు. (శ్రీ మొరార్జీ దేశాయిని మినహాయిస్తే); అందుచేత, ఆ పదవిలో ఉన్నవారు ఎవరయినా ఆ భాష అధికంగా మాట్లాడే రాష్ట్రాలలో తమ అధికారం పోకుండా చూసుకోక తప్పదు. పంజాబు, హర్యానాలు శుద్ధ హిందీ రాష్ట్రాలు కావు. ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, బీహార్-ఇవి మూడూ హిందీరాష్ట్రాలలో అతిముఖ్యమయినవి. ఒకప్పుడు వీటిలో తమకి తాము స్వయంగా పేరు పొందిన వారు ఉండేవారు. ఉదాహరణకి, శ్రీకృష్ణసిన్‌హా, చంద్రభాను గుప్త, రవిశంకర్, శుక్లా పేరులు చెప్పవచ్చు. శ్రీమతి ఇందిరా గాంధీ కాలంలో ముఖ్యమంత్రుల విలువ పడిపోవటం మొదలుపెట్టింది. ఆ పద్ధతి ఇంకా కొనసాగుతోందని భావించక తప్పటంలేదు. అయితే, కాంగ్రెసు-ఐ పార్టీకి చెందనివారు రాష్ట్రాలలో అధికారంలో ఉంటే వారు కాంగ్రెసు-ఐ నాయకులకి అధికారం కేంద్రీకరించే విషయంలో భిన్నంగా ప్రవర్తిస్తున్నారనటం కష్టం. (శ్రీ రామకృష్ణ హెగ్డేని ఇక్కడ మినహాయించవలసివస్తుందేమో.) శ్రీ రాజీవ్ గాంధీ కూడా తమ తల్లివలెనే కేవలం తమ "వ్యక్తిగత-కీర్తి" మీద హిందీ ప్రాంతాలలో ఘనంగా గెలిచి కొనసాగవచ్చునని ఊహిస్తూ ఉండవచ్చు. భారతదేశంలో మొత్తంమీద వ్యక్తులమీద ఆధారపడే రాజకీయాలే మరుకుగా కొనసాగుతూ ఉన్నాయి కాబట్టి ఆయన ఊహని గురించి ఎక్కువగా వ్యాఖ్యలుచేసి ప్రయోజనంలేదు. ఈ అవకాశాన్ని తీసుకుని శ్రీ రాజీవ్‌గాంధీ గవర్నరు పదవులని కొన్నిటిని కూడా నింపారు. శ్రీ కాను బ్రహ్మానందరెడ్డి మహారాష్ట్ర గవర్నరుగా నియమించబడ్డారు. ఆయన సామర్థ్యానికి ఇది తగిన పదవి కాదని ఎవరికయినా అనిపించినా అనిపించవచ్చు కాని, భారతదేశంలోకెల్లా ఎక్కువగా అభివృద్ధి చెందిన మహారాష్ట్ర గవర్నరుగా శ్రీ బ్రహ్మానందరెడ్డి ఆ రాష్ట్రం రాజకీయాలలోకి కొంత నిలకడ తీసుకురాపటానికి దోహదాలు కల్పించగలరని ఆశించాలి. మధ్యంతర ఎన్నికలు లేవని శ్రీ రాజీవ్‌గాంధీ అంటున్నారు. ఆయన ఈ ప్రకటనని ఎందరు నమ్ముతారు ?



• పారిశుద్ధ్య పనివారి సమ్మెతో విజయవాడ వీధులలో గుట్టలుపడుతున్న చెత్తాచెదారం.

గవర్నర్‌ను తొలగించేదిలేదు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 15: ఆంధ్రప్రదేశ్ గవర్నర్‌ను తొలగించబోయేదని ప్రధానమంత్రి శ్రీ రాజీవ్‌గాంధీ స్పష్టం చేశారు.

శ్రీ రాజీవ్‌గాంధీ సోమవారం హైదరాబాద్ విమానాశ్రయం విమానాశ్రయంలో పత్రికలవారితో మాట్లాడుతూ పైవిధంగా చెప్పారు.

గవర్నరు శ్రీమతి కుముద్‌బెన్ జోషి పక్షపాతంగా వ్యవహరిస్తున్నారని ఆమెను తొలగించాలని రాష్ట్రపతికి విజ్ఞప్తిచేస్తూ రాష్ట్ర మంత్రివర్గం తీర్మానించిన విషయాన్ని ఒకవిలేఖరి ప్రధాన మంత్రి దృష్టికి తీసుకురాగా రాష్ట్ర మంత్రివర్గం చాలా చాలా తీర్మానాలు చేసింది వాటిని గూర్చి తాను వ్యాఖ్యానించనని ప్రధాని చెబుతూ ప్రస్తుతం గవర్నరును తొలగించే దామని అన్నారు.

గవర్నర్ల నియామకంలో నియమనిబంధనలను పాటించడంలేదనే విమర్శలను ప్రధాని దృష్టికి తీసుకురాగా అది ఏ విధంగా అని ప్రధాని అడిగారు.

గవర్నరు నియామకంలో రాష్ట్ర ప్రభుత్వం సంహాను పాటించాలనిసర్కారియా కమీషన్ సిఫార్సు చేసింది కదా అని ఒక విలేఖరి అడగగా సర్కారియా కమీషన్ సిఫార్సులను కేంద్రప్రభుత్వం ఆమోదించలేదు కదా అని శ్రీ రాజీవ్ అన్నారు.

20 సూత్రాల కార్యక్రమంలో 20వ సూత్రంమేరకు వెనుకబడిన వర్గాల సంక్షేమం విషయం చూస్తూరించేందుకు పరిపాలనలో వచ్చే అడ్డంకులను ఏ విధంగా అధిగమించారో వివరించి ఆత్మావలోకనం చేసుకోవడానికే జిల్లా కలెక్టర్ల సమావేశం ఏర్పాటుచేసినట్లు ప్రధాని తెలిపారు.

ఆత్మావలోకనం రహస్యంగా జరగాలి కనుక ఈ సమావేశం రహస్యంగా జరుపుతున్నట్లు ఆయన మరో ప్రశ్నకు జవాబుగా చెప్పారు.

ఈ సందర్భంగా తాను నిర్ణయాలు తీసుకోవలేదని, జిల్లా మేజిస్ట్రేట్ నిర్ణయాలు తీసుకొంటారని ఆయన చెప్పారు.

రాష్ట్ర ప్రభుత్వం ప్రమేయంలేకుండా కలెక్టర్ల సమావేశంఏర్పాటుచేయడంరాష్ట్ర ప్రభుత్వ అధికారాలను హరించడం కాదా అని ఒక విలేఖరి అడుగగా రాష్ట్ర ప్రభుత్వాల అధికారాలను ఏ విధంగానూ హరించడం లేదని శ్రీ రాజీవ్‌గాంధీ చెప్పారు.

కలెక్టర్లను ఫలానావిధంగా చేయాలి అని ఆదేశించడంలేదని కలెక్టర్లను సలహాలు మాత్రమే అడుగుతున్నామని అలాంటప్పుడు రాష్ట్రప్రభుత్వం అధికారాలను హరించినట్లు ఎలాఅవుతుందని ప్రధాని ఎదురుప్రశ్న వేశారు.

ప్రకాశంజిల్లా ప్రత్తిరైతుదాడులను గురించి అడుగగా ఆ విషయం రాష్ట్ర ప్రభుత్వానికి సంబంధించిందని ఆయన అంటూ అవసరమైన సహాయంకేంద్ర అందజేస్తుందని ప్రధాని చెప్పారు.

ప్రధాని శ్రీ రాజీవ్ గాంధీ వెంట కేంద్ర మంత్రులు సర్వశ్రీ జగం వెంగళరావు, భజన్‌లాల్, చిదంబరం, రామానందయాదవ్, రాజేష్ పైలట్ హైదరాబాద్ వచ్చారు.

బేగంపేట విమానాశ్రయంలో లోక్‌సభ స్పీకరు శ్రీ బలరామ్‌జాక్కర్, రాష్ట్రగవర్నరు శ్రీమతి కుముద్‌బెన్ జోషి ముఖ్యమంత్రి శ్రీ ఎన్. టి. రామారావు ఆయన మంత్రి వర్గ సహచరులు, మహారాష్ట్ర గవర్నరుగా నియమితులైన శ్రీ కాను బ్రహ్మానందరెడ్డి, అనేకమంది కాంగ్రెసు నాయకులు ప్రధానికి ఘనస్వాగతం చెప్పారు.

విమానాశ్రయంవద్ద నగరకాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ ఏ. జనార్దనరెడ్డి నాయకత్వంలో వందలాదిమంది కాంగ్రెసు కార్యకర్తలు ప్రధానికి స్వాగతంచెబుతూ రాజీవ్‌గాంధీ జిందాబాద్ అంటూ పెద్ద పెట్టున నినాదాలు చేశారు.

ఇదిఇలా ఉండగా శ్రీ బ్రహ్మానందరెడ్డిని విమానాశ్రయంలో అనేకమంది రాజకీయ ప్రముఖులు అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.

ముఖ్యమంత్రి శ్రీ ఎన్.టి. రామారావు శ్రీ రెడ్డికి అభినందనలుతెలిపారు.

ఆ సమయంలో సమీపంలో ఉన్న మాజీ కాసనసభ్యురాలు శ్రీమతి కమల అయ్యంగారి ఆశీర్వచనం తీసుకోండి దాసుపడతారు అని శ్రీ బ్రహ్మానందరెడ్డిని ఉద్దేశించి అన్నారు. ఆయన ఆశీర్వాదాలు నాకు మొదటినుండీ ఉన్నాయిలేదమ్మా అని ముఖ్యమంత్రి అన్నారు.

తెలుగుదేశం పార్టీ మేయర్ పాలిటీ నాయుడును శ్రీ ఉపేంద్ర, శ్రీ బ్రహ్మానందరెడ్డిని కౌగిలించుకొని అభినందనలు తెలిపారు.

ఉద్యమిస్తున్న ఎన్. జి. ఓ. లు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 15 : తమ కోర్కెలు సాధనకు ప్రత్యక్షచర్యతోసహా భవిష్యత్ కార్యక్రమాన్ని నిర్ణయించడానికి ఆంధ్రప్రదేశ్ ఎన్.జి.ఓ.సంఘ కార్యవర్గం ఈనెల 21, 22, తేదీలలో హైదరాబాద్‌లో సమావేశమవుతున్నది.

ఆంధ్రప్రదేశ్ ఎన్.జి.ఓ. సంఘ, రాష్ట్రాలిక సంఘ అధ్యక్షులు శ్రీ సుందర ప్రభాకరరావు, సహాయ అధ్యక్షుడు శ్రీ కె. దానియాయుడు సోమవారం పత్రికల వారితో మాట్లాడుతూ, తమ సంఘంలో ఇటీవల చదివిన నేదాలి ప్రాయాలు, అనైక్యతను ప్రదర్శించాకుగా తీసుకొని వుద్యోగ వ్యతిరేక చర్యలను చేపడుతోందని విమర్శించారు.

గతంలో అనేక పోరాటాలు ఐక్యంగా ఎన్.జి.ఓలు పరెండర్‌రీపు సౌకర్యం వంటివి సాధించుకోగా, ఉద్యోగులలో ఈ ఉద్యమ ఏర్పడిన అనైక్యత అధికంగా ప్రభుత్వం సెంపురోఅంను ప్రభుత్వానికి దాసిచేసి అరోజలకు డబ్బు తీసుకోవడాన్ని నిషేధించడం, పండుగ అడ్వాన్సులను ఇవ్వకపోవడం లోపనీయమని వారు అన్నారు.

ఇప్పుడు ఎన్. జి. ఓ. లలో ముతాలు లేవని అంతా ఐక్యంగా వుంటారని వారు చెబుతూ, గతంలో 53 రోజుల సమ్మెకాలానికిదీటం సాధించుకోవడంతో పాటు ఇతరకోర్కెల సాధనకు ప్రత్యక్ష చర్యకు ఉద్యోగులు పాల్పడేరోజు దగ్గరలోనే వుందని వారు హెచ్చరించారు.

సమ్మె దిశగా లెక్చరర్లు

విజయవాడ, ఫిబ్రవరి 15: వారం రోజులోగా రాష్ట్ర ప్రభుత్వం గతంలో తయారిచ్చిన హామీలు అమలు జరపకపోతే ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లోని జూనియర్ లెక్చరర్లు సమ్మెచేసే అవకాశాలున్నాయని సంఘనాయకులు నేడిక్కడ పత్రికా ప్రతినిధుల సమావేశంలో చెప్పారు.

మహాపాత్ర కమిటి నివేదిక అనుసరించి జూనియర్ లెక్చరర్‌లను డిగ్రీ కళాశాల లెక్చరర్‌లుగా నియమించుటకు, పి. హెచ్. డి., ఎం. ఫిల్, వంటి అదనపు అర్హతలు లేక పోయినా ప్రమోషన్ చేయుటకు జి.ఓ.ను రద్దు విధంగా సవరించటానికి, ప్రమోషన్ వేతన స్కేళ్ళను వర్తింప చేయటానికి పరీక్ష పేపరు వాల్యుయేషన్ చేసినందుకు కిస్సు రు. 1.50నుం డు. 2లకు పెంచటానికి, వాణిజ్యంలోని గ్రేడ్-1 టీచర్లను లెక్చరర్లుగా నియమించటాన్ని రద్దు చేయటానికి రాష్ట్ర ప్రభుత్వం అంగీకరించినా అమలుజరపలేదని సంఘప్రధాన కార్యదర్శి శ్రీ చినేషినాయుడు చెప్పారు.

తెలుగుఅకాడమీ.ఆర్ డి.సి,వయోజన విద్యా కేంద్రాలలోని అధికార ఉద్యోగాలకు ప్రమోషన్ చేయటానికి, ఎస్.ఆర్. 27 నిబంధనవల్ల సీనియర్ లెక్చరర్‌లు కన్న జూనియర్ లెక్చరర్‌లకు ఎక్కువ జీతంవస్తే వద్దని రద్దు చేస్తామని, హిస్టరీ సబ్జెక్టులకు వేరు వేరుగా అధ్యాపకులను నియమించటానికి 1.6 లోపలకు విడి విడిగా ఆర్.జె.డి. ఆఫీసులు నెలకొంపటానికి డి. 40 డి. ఎ. ఇవ్వటానికి గతమురో రాష్ట్రప్రభుత్వం అమలు జరుపుతామని హామీఇచ్చినా అమలుచేయలేదని సంఘ అధ్యక్షుడు శ్రీ సుబ్బారామిరెడ్డి ఆరోపించాడు.

ఒకవారంలోజాబితా అమలు జరపాలని ప్రభుత్వానికి పోస్టుకార్డులు, టెలిగ్రాంలు ద్వారా కోరతామని,నల్లబ్యాడ్జీలు పెట్టుకొని నిరసన తెలుపుతామని, ప్రభుత్వంలో ఏ విధమైన మార్పురాకపోతే అత్యవసర కార్యవర్గ సమావేశంవేసి తగిన చర్యలకు ఉద్యమిస్తామని, బహిరంగ సమ్మె చేయాలని నిర్ణయించవచ్చని సంఘ నాయకులు చెప్పారు.

సమావేశంలో ఉపాధ్యక్షుడు శ్రీ భగవంతరెడ్డి, సహాయకార్యదర్శి శ్రీ డి. ప్రభాకర్‌రావు పాల్గొన్నారు.

ప్రాజెక్టుల ఆమోదం: ప్రధానికి వినతి

హైదరాబాద్, ఫిబ్రవరి 15 : అవరి సమర్పించాలని బడు రాజకీయపార్టీల ప్రతినిధులు సోమవారం నాడిక్కడ స్వచ్ఛందంగా వున్న రాష్ట్ర ప్రాజెక్టులకు సహమేళమై ప్రధానమంత్రికి సమర్పించ కేంద్రం అనుమతిని కోరుతూ ప్రధాని దుచున్న వినతిపత్రాలను భారు శ్రీ రాజీవ్‌గాంధీకి రెండు వినతిపత్రాలు చేశారు.

నిర్ణయించాలి.

తెలుగుదేశం, సి.పి.ఎం., సి.పి.ఐ., బి. జె. పి., జనతా పార్టీలకు చెందిన నగరంలో ప్రధాని రెండురోజుల పర్యటనసందర్భంగా వీటి తీవినతిపత్రాలను అందజేస్తారు.

కేంద్రంవద్ద అపరిష్కృతంగా వున్న ప్రాజెక్టుల వ్యవహారం గురించి ఒక వినతి పత్రం, ప్రత్తి రైతుల సమస్యలను ప్రతిబింబించే మరొక వినతి పత్రం వీటి ప్రధానికి అందజేస్తారు.

ఈ వినతి పత్రాలను అందజేసేందుకు సోమవారంనాడు గాని, మంగళవారంనాడు గాని ప్రధానిని ఇంటర్వ్యూ కోరతామని తెలుగుదేశం పార్లమెంటరీ పార్టీ నాయకుడు శ్రీ ఎన్. టి. రామారావు తెలియజేశారు. ఈ సందర్భంగా తమ ప్రతినిధి వర్గంలో చేరవలసిందిగా కాంగ్రెస్ (ఐ)ను కోరడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు.

తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో సమావేశమైన వారిలో శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు, ప్రొఫెసర్ సి.ఎం.స్టీఫన్, శ్రీ ఎ. రాధాకృష్ణ, శ్రీ ఖలీల్‌రెహమాన్, శ్రీ ఎన్. సర్వింగ్ నాయక్ (తె.దే) శ్రీ ఎన్. ప్రసాదరావు, శ్రీ ఎన్. రాఘవరెడ్డి (సి.పి.యం). శ్రీ పి. దాబుర్ రెడ్డి, (జనతా). శ్రీ బంగారు లక్ష్మణ్ (సి.పి.ఐ). శ్రీ సి. హెచ్. రాజేశ్వరరావు(సి.పి.ఐ.) వున్నారు.

అజంతాను బోలిన మూడు గుహలు వెల్లడి

హైదరాబాద్, ఫిబ్రవరి 15 : మహారాష్ట్రలోని మరాఠ్వాడా మండలంలో బయటి గ్రామంవద్ద పురాతన కాలానికి చెందిన మూడు ప్రముఖమైన రాతిగుహలను పురావస్తు శాఖ గత బుధవారంనాడు కనిపెట్టినట్లు అధికారి శ్రీ సి. ఎన్. కాంబ్లే అన్నారు.

అక్కడ కనిపించిన శిల్పాలు, చిత్రపటములు, అలంకరణలు, స్థంభాలు ప్రపంచ ప్రసిద్ధమయిన అజంతాలోని 1,5,14,21,23,24,25 గుహలలోని వివరాలను పోలి ఉన్నాయని ఆయన చెప్పారు.

సర్పంచ్‌లకు రిజర్వేషన్

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, ఫిబ్రవరి 15: ప్రకటిత ప్రాంతాలు మినహా రాష్ట్రంలో ఇతర చోట్ల గల గ్రామ పంచాయితీ సర్పంచ్‌స్థానాలను ఆదివారం గిరిజనులకు రిజర్వుచేస్తూ ప్రభుత్వం ఆర్డినెన్సు జారీచేసింది.

25 మందికి తక్కువ కాకుండా గిరిజన జనాభాగల షెడ్యూల్డ్ ప్రాంతాలలోని గ్రామ పంచాయతీలలో సర్పంచి పదవులున్న షెడ్యూలు రెగులు వారికి రిజర్వు చేయబడతాయి.

1964 ఆంధ్రప్రదేశ్ గ్రామ పంచాయితీల చట్టానికి సవరణ చేస్తూ రాష్ట్ర గవర్నర్ శ్రీమతి కుముద్‌బెన్ జోషి జారీచేసిన 1988 ఆంధ్రప్రదేశ్ గ్రామపంచాయితీల (సవరణ) ఆర్డినెన్సు వెంటనే అమలులోకి వస్తుంది.

ఇది ఇలావుండగా రాష్ట్రంలోని గ్రామపంచాయితీలకు ఎన్నికలాగటమంటే మార్చి 13లోగా ఎన్నికలు పూర్తిచేయాలని ప్రభుత్వం భావిస్తున్నట్లు విశ్వసనీయంగా తెలిసింది.

ఈ ఎన్నికలను 4,5 దశలుగా నిర్వహించాలని ప్రభుత్వం అనుకుంటోంది.

1965 ఆంధ్రప్రదేశ్ పురపాలక సంఘాల చట్టంలోని సెక్షన్ (2) సవరిస్తూ రాష్ట్రగవర్నర్ మరో ఆర్డినెన్సు జారీ చేశారు.

ఏదైనా ఒక ప్రాంతాన్ని పురపాలక సంఘ పరిధిలోకి చేర్చాలంటే ప్రజల నుండి అభిప్రాయాలు తీసుకోవడానికి గరంలో 6 వారాల సమయం ఉండేది.

ఇప్పుడు ఆరు వారాల కాలాన్ని పదిరోజులకు తగ్గిస్తూ ఈ ఆర్డినెన్సు జారీ చేయబడింది. దీనివెంటనే అమలులోకి వస్తుంది.

ఉపాధ్యాయుల పికెటింగ్: అరెస్టులు

(ఆంధ్ర పత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 15: తమ సమస్యలు పరిష్కరించకుండా ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందని నిరసన తెలుపుతూ సచివాలయం ముందు పికెటింగ్ జరిపిన వేలాదిమంది ఉపాధ్యాయులను సోమవారంనాడు పోలీసులు అరెస్టు చేశారు.

"ఫ్యాప్టో" ఇచ్చిన పిలుపు మేరకు రాష్ట్రం నలుమూలల నుండి వచ్చిన ఉపాధ్యాయులు ఉదయం రెమ్మిదిన్నర నుంచే సచివాలయం ప్రాంతం రోడ్లను దిగ్బంధం చేశారు.

దాంతో పోలీసులు ఎటూ దిక్కుతోచని పరిస్థితిలో పడిపోయారు.

ఈదిగ్బంధం కారణంగా వాహనాల రాకపోకలకు సుమారు రెండున్నర గంటలపాటు అంతరాయం కల్గింది. పోలీసులు మరోచోటునుంచి వాహనాలను మళ్ళించే ప్రయత్నంచేస్తూనే ఎలాంటి లాఠీచార్జీ జరపకుండానే అరెస్టుచేశారు.

ఇదేసమయంలో కొందరు ఉపాధ్యాయులు అకస్మాత్తుగా సచివాలయం గేట్లవద్ద కూర్చొని నిరసన నినాదాలు చేశారు. అయితే పోలీసులు వారిని వెంటనే అక్కడినుండి బలవంతంగా లేపి అరెస్టు చేశారు.

370 జి.ఓ.ను వెంటనే ఉపసంహరించాలనీ, ఎయిడెడ్ పాఠశాలల ఉపాధ్యాయులకు పి.ఆర్.సి.ని వర్తింప చేయాలనీ, ప్రైవేటు విద్యాసంస్థల యాజమాన్యాలను రక్షించిన విద్యాశాఖ కారణం వెంటనే రద్దు చేయాలనీ, ప్రమోషన్ పాలసీని అమలుపరచాలనీ ఉపాధ్యాయులు డిమాండ్ చేశారు.

అరెస్టయినవారిలో "ఫ్యాప్టో" నాయకులు శ్రీ మోహనరెడ్డి, శ్రీ రవీంద్ర నాథ్‌లతో పాటు చిత్తూరుకు చెందిన మహిళా టీచర్లు కూడా వున్నారు.

కొలంబో చేరుతున్న తమిళ టైగర్లు

కొలంబో, ఫిబ్రవరి, 15 : బట్టికలోవా పట్టణంలో ధరత ఆంతిసేన నాలుగురోజులుగా తమిళ టైగర్ల కోసం తీవ్రంగా గాలిస్తున్నది. ఈ కారణంగా అక్కడినుండి పారిపోవులకు తమిళ ఈలం లిబరేషన్ టైగర్లు కొలంబోలో తలదాచుకునే అవకాశం వుందని అధికారులు హెచ్చరించారు.

ఈలం టైగర్ల నాయకుడు ప్రభాకరన్‌కు ముఖ్య సహచరుడైన మేహతియా తూపు ప్రాంతం సరిహద్దులోని అడవులలో ప్రవేశించినట్లు సైనిక అధికారులు తెలిపారని "డీక్ ఎంబ్" అనేవారపత్రిక వెల్లడించింది.

మరొక ఈలం నాయకుడు దాల సింగం బట్టికలోవా జిల్లాలోనే చిక్కుకుపోయినట్లు ఆ వారపత్రిక పేర్కొన్నది.



శ్రీ కాళహస్తీశ్వరుడికి ఎరువుల బస్తా కానుక

తిరుపతి, ఫిబ్రవరి 15 : ఇక్కడకు 40 కిలోమీటర్ల దూరంలో వున్న శ్రీకాళహస్తిలోని శివుడికి అల్లూరి భట్టిదొరకు గుర్తుకొరనాడు 40 కిలోల డి. ఎ. పి. ఎరువుల బస్తాదొరకదానిని కానుకగా సమర్పించాడని ఆలయ ప్రతినిధి ఒకరు తెలియజేశారు. ఈ బస్తాను వేలంవేయబడం జరుగుతుందని ఆ ప్రతినిధి వివరించారు.

ఉగ్రవాదుల హింసా కాండలో ఇద్దరు మృతి

అమృతసర్, ఫిబ్రవరి15 : అమృతసర్ జిల్లాలో అదివారం రాత్రి ఉగ్రవాదులు జరిపినహింసాకాండలో రెండు వేర్వేరు సంఘటనల్లో ఒక పూజారితో సహా ఇద్దరు వ్యక్తులు మరణించారు.

ప్రత్తిరైతులను ఆదుకోవాలి

విజయవాడ, ఫిబ్రవరి 15 : అనావృష్టి సంభవించినప్పుడు వరదలు వచ్చినప్పుడు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకునే సహాయక చర్యలకు, అప్పులు భారంతో తాళలేక ఆత్మహత్యలకు పాల్పడుతున్న ప్రత్తి రైతులకు అందించాలని మార్క్సిస్టుపార్టీ అధ్యర్యంలోని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘ అధ్యక్ష, కార్యదర్శులు శ్రీ భీమిరెడ్డి నరసింహారెడ్డి, శ్రీ కొలాలం సత్యనారాయణలు నేడిక్కడ జరిగిన పత్రికా విలేఖరుల సమావేశంలో కోరారు.

గత నాలుగు సంవత్సరాలలో వర్షాలు లేక, గిట్టుబాటు ధరలేక, తెల్లదోమ వల్ల ప్రకాశం, గుంటూరు జిల్లాలలోని ప్రత్తి రైతులు పాట్లు అనికపై అప్పుల భారాలు తాళలేక ఆత్మహత్యలకు పాల్పడ్డారని, ఇంతవరకు అనికారికంగా 8 మంది ఆత్మహత్యలకు పాల్పడినట్లు నిర్ణయించబడినదని. కానీ 13 వరకు ఉన్నాయని, 21కి పెరిగినట్లు తెలుస్తోందని వారు వివరించారు.

రాజకీయాలకు దూరంగా పార్టీలన్నీ కలసి ప్రత్తి రైతు సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరారు.

కేంద్ర ప్రభుత్వంపై విమర్శలు

పీటా ప్రత్తి, వస్త్రాలపై కేంద్ర ప్రభుత్వానికి సుమారు రు 1400కోట్ల ఆదాయం వస్తున్నా కనీసం బీమా సౌకర్యం కల్పించలేదని, రైతుల ఆత్మహత్యల వల్ల కేవలం సానుభూతి,సంతాపాలు వ్యక్తం చేయడమే గాక సహాయ పడటానికి కర్యయత్నిస్తుకోవాలనికోరారు.

ప్రపంచంలో పలుచోట్ల రైతులపాలిట మహమ్మారిగా మారిన సింథటిక్ పెరిత్రాయిడ్ మందును బహుళ జాతి సంస్థల వత్తిడికి లొంగి మన

(మిగతా 8 వ పేజీలో)

శిక్షణ.

MAMS/DAMS/LIMS/RMP/MLT పోస్టుల కొరకు. వివరాలకు రెండు 50పైసా స్టాంపులు పంపండి IMMWS, Chilakaluripet-522 616.

ఆంధ్రపత్రిక వారి వనితా పత్రిక
కలువరాల
వనితా పత్రిక

సెంట్రల్ వేర్‌హౌసింగ్ కార్పొరేషన్
(భారత ప్రభుత్వ యాజమాన్య సంస్థ)
రీజనల్ ఆఫీసు, హైదరాబాదు — 1.

టెండరు నోటీసు

ఆంధ్రప్రదేశ్ కిడిబజార్‌లో ఈ దిగువ పేర్కొన్న సెంట్రల్ వేర్‌హౌస్‌వద్ద విపద డిపాజిట్లను పెంచిన ఆహార ధాన్యములు/ఎరువులు నిల్వచేయ లేదా ఏదేని యింట రెలియజేయబడిన సదుపాయాలను రెండు సంవత్సరముల కాలము ఈ క్రింద కనబరచిన వివరములా హ్యాండ్లింగ్ మరియు రవాణా పని చేయుటకాను కాంట్రాక్టులను నియమించుటకు సీల్డు పన్నుచేసి రేటు పెంచుటకు సెంట్రల్ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ (భారత ప్రభుత్వ యాజమాన్య సంస్థ)వారిచే కోరబడుచున్నవి.

క్రమ సం.	వేర్‌హౌస్ పేరు	టెండరు అమ్మకం నుండి	వరకు	టెండరు అంగీకరించు అఖరు తేది సా. 3 గం.	రెండవదవ తేది సా. 3.30 గంటలకు	డిపాజిట్ మొత్తం
1.	రాజేంద్ర గూడెం	17-2-88	2-3-88	5-3-88	5-3-88	10000

టెండరు ఫారములు మరియు వివరాలకు ఒక్కొక్కదానికి రూ. 30 (ముప్పయి రూపాయలు మాత్రం) (తిరిగి యివ్వబడదు) చెల్లించి మరియు ఇతర వివరములను వేర్ హౌస్ మేనేజర్, సంబంధిత వేర్‌హౌస్ నుండి పొందవచ్చును.

అన్నిటిలో టెండరుదారులు టెండర్లు వచనుటకు ముందుగా తమ ప్రదేశమందు పని స్వభావమును తెలుసుకొనుటకు పని చేయవలసిన స్థలములను సందర్శించవలసిందిగా సూచ యిచ్చబడుచున్నది. పనులంతాగల టెండర్లు మరియు టెండర్లు జతపర్చి టెండర్లు పంచిరబడునా తిరస్కరించబడును. టెండర్లు సీలువేయబడిన టెండర్లు నిరాకరించబడును. రిజిస్టరు చేయబడ్డ కాంట్రాక్టు కో-ఆపరేటివ్ సొసైటీలు, రిజిస్ట్రార్ ఆఫ్ కో-ఆపరేటివ్ సొసైటీల వద్ద రాలుకా కో-ఆపరేటివ్ ఆఫీసర్‌చే అటెస్టు చేయబడిన తమ రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్ మరియు వైలాస్ యొక్క నకలీ దాఖలుపర్చవలెను. వీటితో పాటు టెండరు ఎంక్లోజరీలో హార్డ్‌నెట్ సొసైటీవారి రిజిస్ట్రేషను జతచేయవలెను.

అన్ని విధాల రక్షణ చేయబడిన టెండరుతోపాటు రరవత్తు సొమ్ము క్రింద రీజనల్ మేనేజర్, సెంట్రల్ వేర్ హౌసింగ్ కార్పొరేషన్, హైదరాబాద్ వారిచేత్న పొందిన డిమాండు డ్రాఫ్టును జతపర్చి అక్కడ సీలు చేసిన కవరుమందుంచి ఆ కవరు మీద పని పేరును స్పష్టంగా వ్రాసి పోటీలోపాటు ఎగువ అధికారిచే జారీ చేయబడిన సాల్వెన్సీ సర్టిఫికేట్ లేదా బ్యాంక్ సిఫారసును దాఖలుపర్చవలెను. పనిది టెండరుండు రీజనల్ మేనేజర్, సెంట్రల్ వేర్ హౌసింగ్ కార్పొరేషన్, రీజనల్ ఆఫీసు, వేర్ హౌసింగ్ సదన్, 1వ అంతస్తు, గాంధీరవన్ వెనుక, నాంపల్లి, హైదరాబాద్-500001వారిచే పై తెలియజేయబడిన తేదీలో సా.3గంటల వరకు అందజేసబడి, అదే రోజున సా. 3.30 గంటలకు ప్రాంతీయ కార్యాలయములో స్వంత ఎదుటనే హాజరు కాగల టెండరు దారుల సమక్షములో తెరవబడును.

(సం.) కె. ఆర్. శ్రీనివాసన్,
తేది: 10-2-88 రీజనల్ మేనేజరు.

దక్షిణ మధ్య రైల్వే
టెండరు నోటీసు
No. 2/BN.NDKD/1988/dt. 5-2-1988

ఈ దిగువ తెలియపర్చిన పనులకు సీలు చేసిన టెండర్లను తేది 23-3-88 సా. 3 గంటల రకు డివిజనల్ ఇంజనీర్, కన్‌స్ట్రక్షన్, కృష్ణా బ్రిడ్జి, ద. మ. రైల్వే, విజయవాడ వారు కోరుచున్నారు.

వ. నెం.	టెండరు నెం.	పని వివరము	సుమారు విలువ	రరవత్తు సొమ్ము
1.	BN/C/88/	డివిజనల్-నడికుడి మధ్య కొత్త బ్రాడ్‌గేజ్ లైన్ నిర్మాణము,సెక్-II నడికుడి వద్ద బ్రిడ్జి నిర్మించుట, రన్నింగ్ రూము,అప్రోచ్ రోడ్‌లను నడికుడి వద్ద నిర్మించుట. (ఒక బదం మాత్రమే)	రు. 261750/-	రు. 6600/-

సీనియర్ డివిజనల్ ఇంజనీర్, కన్‌స్ట్రక్షన్, కృష్ణాబ్రిడ్జి, ద. మ. రైల్వే, విజయవాడవారి ఆఫీసులో ఈ క్రింది పరంగా క్యాష్ రసీదులు దాఖలు చేసుకొని పొందిన నిర్ణీత ఫారాలలో టెండర్లు దాఖలు చేసుకొనాలి.

1) టెండర్లు: రూ. 30+1-85 (ఎస్. టి. అండ్ సర్‌ఛార్జి) = రు. 31-85

2) పోస్టులో: రూ.30+1-85 (ఎస్. టి. అండ్ సర్‌ఛార్జి) = రు. 41-85+పోస్టేజి రు. 10

పై తెలియపర్చిన రుసుమును వీధి క్యాషియర్, ద. మ. రైల్వే, నికింద్రాబాద్ వారికిగాని లేదా డివిజనల్ క్యాషియర్ (పే) ద. మ. రైల్వే, విజయవాడ/గుంటూరు లేదా గుడ్లవల్లేరు వారికిగాని లేదా ద. మ. రైల్వేలోని ఏ స్టేషన్ మాస్టరుకైనా చెల్లించి, సదరు రసీదును పై తెలియపర్చిన ఆఫీసులో అర్థ్యులగు జనవరి టెండరు ఫారము కొనుగు దాఖలు చేసుకోవలెను. ఈ ఆఫీసులో నేరుగా వెచ్చించుటకు అంగీకరించబడదు. టెండరుఫారాలు పొందుకొనడానికి వీలులేదు. టెండరు ఫారం ఖరీదు తిరిగి ఇవ్వబడదు.

గమనిక: (1) సీనియర్ డివిజనల్ ఇంజనీర్, కన్‌స్ట్రక్షన్, కృష్ణా బ్రిడ్జి, ద. మ. రైల్వే, విజయవాడవారి జారీచేయబడిన టెండర్లు/కంట్రాక్టుల రద్దు టెండరులోపాటు తగు పార్టీస్, ఇదివరలో పనులలో తదుపరగా అనుభవం వివరాలు, ప్రస్తుతపు ఇన్‌కంటాక్స్ క్లియరెన్స్ సర్టిఫికేట్‌లను దాఖలు చేసుకోవాలి. లేనియెడల ఎటువంటి సమాచారం యివ్వకుండా నిరాకరించడం జరుగుతుంది.

(2) ద. మ. రైల్వేలో కాంట్రాక్టు పనులకు రు. 25,000/- లంసం స్టాండింగ్ ఎర్నెస్టు మని డిపాజిట్ చేసియున్న టెండర్లు/కంట్రాక్టులు ఆయా వివరాలను పూర్తిగా తెలియచేయాలి.

టెండరు ఫారములు దాఖలకు ఆఖరు తేది (పోస్టుద్వారా): 14-3-1988
టెండరు ఫారములు దాఖలకు ఆఖరు తేది (ఒద్దున): 21-3-1988 సా. 5.00 గం.
డివిజనల్ క్యాషియర్ (పే), విజయవాడ వారికి
రరవత్తు సొమ్ము చెల్లించుటకు ఆఖరు తేది: 22-3-1988 మ. 2 గం.
టెండర్లు దాఖలుచేయుటకు ఆఖరుతేది,సమయం: 23-3-88సా.3-00గం.
టెండరు తెరచు తేది, సమయము: 23-3-1988 సా. 3-30 గం.

గమనిక: 1. అంస్యం/పోస్టల్ దాఖలాలు టెండర్లు ఖచ్చితంగా తిరస్కరించబడును.

2. 23-3-88న సెలవు దినమైనపుడు, టెండర్లు ఆ దినమున పని దినమున తెరవబడును.

డివిజనల్ ఇంజనీరు,
కన్‌స్ట్రక్షన్/ద. మ. రైల్వే, విజయవాడ.

Pub. 680/87-88

కురుక్షేత్రం పక్క 2వేల ఎకరాలు సిద్ధాలు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 15: హర్యానాలోని కురుక్షేత్ర జిల్లాలో స్థానికుల ప్రదేశంలో పరిశ్రమలను ఒక ప్రాంతప్రదేశం రాబట్టేందుకు 62 శాతాన్నికి చెందిన పన్నుపడ్డనని వాడాని. ఆ ప్రదేశం 2 నెలల్లోగా పారిశ్రామిక సంస్థలకు పనిచేస్తుందని ఆ వివరాలు తెలుపుతుందని అంటున్నారు.

భారత పరిశ్రమల మరియు సమీప 3 ప్రత్యేక రాష్ట్రాలలో నేరంగుపరుచుల పాత్రనాన్ని బయట పడింది. అది అన్యుల అనంతరం మహారాష్ట్రాలు నాడిని కావచ్చు నని సూచిస్తున్నట్లు వారన్నారు.

స్థానికులు, కురుక్షేత్రులు గరిష్ట ప్రయోజనాలు. అందులో కురుక్షేత్ర మహా ధారాణికి, ప్రత్యేకించి భిన్నపక్షాలకు సంబంధించింది.

ఇప్పటికే ఆరంభమయిన ఈ ప్రత్యేకాలలోని నిర్మాణం కాలానికి సంబంధించి అప్పుడే స్థిరయానికి రావడం లాంటివాటితో కాబట్టి అని పురావస్తుశాఖ డైరెక్టర్ జనరల్ శ్రీ జి. సి. జోషి, ప్రత్యేకాల కార్యక్రమ అధికారి శ్రీ టి. ఎం. పాండే పి.టి.ఐ.లో అన్నారు.

హర్షకారిలా అనే ప్రదేశంలో ఈ దిబ్బలుబయట పడింది. అది క్రీ.శ. 606-647 మధ్యకాలంలో హర్షుడు పరిన ప్రదేశమని, ఆయన తన రాజధానిని కనౌజ్‌కి మార్చేకరకు స్థానేశ్వరమే రాజధానిగా ఉండేదని శ్రీ జోషి చెప్పారు.

ఉత్తరదక్షిణాలుగా 900 మీటర్లు తూర్పుపడమరలుగా 600 మీటర్లు వ్యాపించియున్న ఈ దిబ్బలతవ్వకాలు దేశంలోనే అరుదయినవి. ఇంతవరకు జరిగిన త్రవ్వకాలనుబట్టి ఇక్కడ 2000 సిన్ను ప్రజలు నివసిస్తూ ఉండినట్లు వెల్లడి అయిందని కూడా శ్రీ జోషి చెప్పారు. దిబ్బ పరిధి రాంకన్నా 25 మీటర్లు ఎక్కువ ఎత్తులో ఉంది అని ఆయన అన్నారు.

ఆర్థిక శాస్త్రంలో నిర్ణీత పాఠ్యక్రమం అమలు

బొంబాయి, ఫిబ్రవరి:15దేశ ప్రస్తుత అవసరాలకనుగుణంగా ఆర్థికశాస్త్రాన్ని తయారుచేసేందుకు రానున్న విద్యా సంవత్సరంలో గ్రాడ్యుయేట్, పోస్టు గ్రాడ్యుయేట్ స్థాయిలో ఆ పద్ధతిలో ఒక కొత్త నిర్ణీత పాఠ్య క్రమాన్ని విశ్వ విద్యాలయ గ్రాంట్ల సంఘం (యు.జి.సి.) అమలు చేస్తుంది.

ఈ కార్యక్రమ అభివృద్ధి కేంద్రంకో ఆర్గనైజర్ శ్రీ రంగనాథ్‌రావ్ నాగ్వాణ్ యు. ఎస్. ఐ. విలేఖరితో మాట్లాడుతూ దేశ ఆర్థిక సమస్యలను పరిష్కరించేందుకు వీలుగా ఆర్థికశాస్త్ర విద్యార్థులకు సిలబస్‌ను మార్పులు జరుగుతుందని తెలియ చేశారు. వివిధ పట్టభద్రులలో సమాన పాఠ్యక్రమాలను తయారు చేసేందుకు యు. జి. సి. 1985లో ఈ అభివృద్ధి కేంద్రాన్ని స్థాపించేందని అయన తెలిపారు.

యు.జి.సి. ఆదేశిక సూత్రాల కనుగుణంగా దేశంలోని వివిధ విశ్వ విద్యాలయాలకు చెందిన రెండు నిపుణుల సంఘాలు ఈ కొత్త పాఠ్య క్రమాన్ని తయారు చేస్తాయని శ్రీ నాగ్వాణ్ పేర్కొన్నారు.

గ్రామీణ ఆర్థిక వ్యవస్థ ప్రగతికి దీక్ష

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 15: పైలట్ ప్రాజెక్టుగా ఎంపికయిన గ్రామీణ అర్థికవ్యవస్థలేకదిలే దాదాపు ప్రతిష్ఠంభనాన్ని, రాష్ట్రపతి పాలనలోనే ప్రగతిపథాని తుంచనని ప్రధాని శ్రీ రాజీవ్ గాంధీ అన్నారు.

లాల్‌బహదూర్ స్టేడియంలో భారత్ కృషిక్ సమాజ్ 25వ వార్షికోత్సవసభను ప్రారంభించిన ప్రధాని శ్రీ రాజీవ్‌గాంధీ ప్రసంగిస్తూ పైవిధంగా అన్నారు.

భారతదేశం వ్యవసాయక రంగంలో తన స్థానం పటిష్టపరచుకుంటే అంతర్జాతీయ స్థాయిలో మనదేశం స్థానం పటిష్టంగా ఉంటుందని అయన అన్నారు.

గ్రామీణాభివృద్ధికి మన కార్యక్రమాలు పరికాలం అవుటకు సంబంధించి మనకు నిర్దిష్టమైన దృక్పథం. నిశ్చితమయిన అంకితభావంఉన్నదని, ఈ విషయంలో వెనుకంజ వేసేది లేదని అయన స్పష్టం చేశారు.

దాదాపుగా పరిస్థితులన్నింటిలో మన వ్యవసాయం అనేరంగా అధారపడి వున్నదని, వ్యవసాయ రంగం అభివృద్ధికి దారితీసేలా సౌకర్యం ప్రదాన్యత సంతరించుకున్నప్పటికీ కొత్తవేత్తలు, అధికారులు వర్షాధార పంటలకు మరిన సదుపాయాలు ప్రాధాన్యత ఇవ్వాలని అయన అన్నారు.

వివిధ పరిస్థితులకు సరిపడే పంటల వృద్ధిని పరిశోధించి ఉపయోగ అవకాశాలు పెంచ నంసిన అవసరం వున్నదని అన్నాడు.

వ్యవసాయ పెట్టుబడులు,ఋణ సౌకర్యం మౌలికంగా సౌకర్యాలు,ప్రాధాన్యత అధికంగా వున్నప్పటికీ దీని గురించి అధికంగా చెప్పవలసిన అవసరం లేదని అయన అన్నారు.

గ్రామీణ అభివృద్ధి విధానం పామరస్యం సాంఘిక న్యాయానికి ప్రధానమైనదని అయన అన్నారు.

మన అర్థిక వ్యవస్థకు వ్యవసాయం పునాది వంటిదని ఎంత కాలం అయినప్పటికీ ఈ పునాదిపటిష్టంచేసుకోవాలని అయన అన్నారు.

గ్రామాలలోనే భారతదేశం దీటిస్తున్నదని గ్రామాలే దేశానికిగుండె, చెప్పుకుంటుంటారని అయన అన్నారు.

భారత్‌కృషిక్ సమాజ్ 25వ వార్షికోత్సవ సభకు 40 దాటియనుండి సమావేశాలు వివిధ సమస్యలకు అర్థం చేసుకోవలసిన అయన అన్నారు.

రాష్ట్రపతి సందేశం

రైతులు రాయి వంటిచే పంటలకు అధునిక సాంకేతిక పద్ధతులను ఉపయోగించి మరింత అధికంగా ఉత్పత్తికి దోహదపడాలని భారత్ రాష్ట్రపతి శ్రీ ఆర్.వెంకటరామన్ భారత్‌కృషిక్ సమాజ్ 25వ వార్షిక సమావేశానికి పంపిన ఒక సందేశంలో పేర్కొన్నారు.

గతంలో పోలిస్తే మన రైతులు అధిక దిగుబడులు సాధించినప్పటికీ ప్రకృతి వైపరీత్యాలు,వెంకటరామన్ భారత్‌కృషిక్ సమాజ్ 25వ వార్షిక సమావేశానికి పంపిన ఒక సందేశంలో పేర్కొన్నారు.

గతంలో పోలిస్తే మన రైతులు ఆహారధాన్యాలు, పప్పుదినుసులు ఇతర పంటలు అధికంగా పండిస్తున్నారని అయన అన్నారు.

రైతులు సాంకేతిక పద్ధతులను అవసరం ఎంతైనా వుందని రాష్ట్రపతి ఈ సందేశంలో పేర్కొన్నారు.

వర్షాభావ పరిస్థితుల వల్ల రైతులు ఎన్నోఇబ్బందులను ఎదుర్కొంటూ నిలదొక్కుకొంటున్నారని వారిలోఆత్మవిశ్వాసం పెంపొందించిన అల్ప పరిమాణం నెలకొని వుండటం వల్లనే ఇది సాధ్యమవుతుందని అయన అన్నారు.

ఇటీవల రాష్ట్రంలో దేశంలో నెలకొన్న తీవ్ర అనావృష్టి పరిస్థితులవల్ల రైతులు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారికి దేశం ఎంతో ఋణపడివుందని అయన అన్నారు.

రైతాంగానికి సాంకేతిక, అర్థిక ప్రాధమిక సౌకర్యాలను కల్పించి అన్ని విధాల ఆదుకోవాలని అయన ఈసందేశంలో పేర్కొన్నారు.

ఈసమావేశానికి లోక్‌సభ స్పీకరు భారత్ కృషిక్‌సమాజ్ అధ్యక్షుడు బలరామ్‌జాఖర్ అధ్యక్షత వహించారు.

దేశవ్యాప్తంగా అన్నిరాష్ట్రాలనుండి సుమారు 25వేలమంది రైతుప్రతినిధులు ఈసదస్సుకు హాజరైనారు.

అఫ్ఘన్ పరిష్కారానికి భారత్ దోహదం

న్యూయార్క్, ఫిబ్రవరి 15: అఫ్ఘన్ స్థాన్ నుండి వైదొలగడానికి సిద్ధంగా ఉన్నానని సోవియట్ యూనియన్ ప్రకటించిన దరిమిలా భారతదేశం చురుగ్గా దౌత్యకార్యకలాపం ఆరంభించి అఫ్ఘన్ సమస్యకు రాజకీయ పరిష్కార సాధనలో మధ్యవర్తిగా దోహదం చేస్తున్నదని న్యూయార్క్ టైమ్స్ పత్రిక అదివారం ప్రాసింది.

గత వారం ప్రధాని శ్రీ రాజీవ్‌గాంధీ సోవియట్ విదేశాంగశాఖ ఉపమంత్రి శ్రీ యులిచోర్నోవ్‌సోవ్‌తో చర్చలు జరపడాన్ని భారత విదేశాంగశాఖ సహాయ మంత్రి శ్రీ నట్వర్‌సింగ్‌రోడ్డులో దేశాంతరమైన అఫ్ఘన్‌రాజ్ శ్రీ జహీర్‌షాతో సమావేశం కావడాన్ని ఆ పత్రిక ఉదహరిస్తూ, ఇదంతా అంస్యంగానైనా రాజకీయ పరిష్కార సాధనలో భారత్ దోహదం చేయడంగా అభివర్ణించింది.

సోవియట్ దళాలు వైదొలగడాన్ని పర్యవేక్షించేందుకు ఆఫ్గన్ స్థాన్‌లో మధ్యంతర ప్రభుత్వం ఏర్పాటుకు వస్తుందం కుదరాలని పాకిస్తాన్ పక్కాజిందాన్ని బట్టి, పాకిస్తాన్‌కు అఫ్ఘన్‌యుద్ధం ముగియాలనే ఆసక్తి లేదనే భావాలకు అస్పష్టమిచ్చింది అని ఆ పత్రిక ప్రాసింది.

టైమ్స్‌కు ఇచ్చిన ఒక ఇంటర్వ్యూలో అధ్యక్షుడు జియా అఫ్ఘన్ సమస్యకు రాజకీయపరిష్కారంఅవసరం.అక్కడిమధ్యంతర ప్రభుత్వంలో అఫ్ఘన్ తిరుగుబాటుదార్లు,సోవియట్ అనుకూల ప్రభుత్వాలకు ప్రాతినిధ్యం ఉండాలని అన్నట్లు ఆ పత్రిక పేర్కొన్నది. మరి ఆ ప్రభుత్వము ఎలా ఏర్పడాలనే విషయంలో నా వద్ద జవాబు సిద్ధంగాలేదు అని జియా అన్నారని ఆ పత్రిక ప్రాసింది.

పెక్కు సంవత్సరాలుగా రష్యనులు వైదొలగడానికి ఒక టైంటేబుల్ ఉండాలంటూ వచ్చిన పాకిస్తాన్, సోవియట్లు10 నెలల వ్యవధిలోవైదొలగడానికి సంసిద్ధత వ్యక్తం చేసినతర్వాత, మధ్యంతర ప్రభుత్వంఏర్పాటుకు వస్తుందం జరగనందుపాకిస్తాన్ వైఖరిలో మార్పును సూచిస్తుందని ఆ పత్రిక ప్రాసింది.

అయితే పాకిస్తాన్ అలాంటి వస్తుందాన్ని ఎందుకు కోరుకున్నది అని ఆ పత్రిక ప్రశ్నిస్తూ- అఫ్ఘన్ యుద్ధంపేరిట పాకిస్తాన్‌కు అమెరికా నుండి కోట్లాదిడాలర్ల సహాయం లభిస్తున్నందువల్ల, అయుద్ధం ఆగిపోవడం జరుగుతుందని జియా విమర్శకులు భావిస్తున్నారని ప్రాసింది.

అయితే యుద్ధం విషయంలోపాకిస్తాన్ దృక్పథం అమెరికాదృక్పథానికిభిన్నం అని ఆపత్రిక ప్రాస్తూ అమెరికా కోరుకుంటున్నది రష్యా వైదొలగడం వరకేనని, అతర్వాతఏర్పడే ప్రభుత్వంపాత్రపట్ల అమెరికా కోరుకోలేదని అయన అన్నారు.

ఆఫ్గన్ నిర్వాసులు నేరాలు చేస్తున్నారని, పత్తుపండులు వ్యాపింపజేస్తున్నారని, వారికి వృత్తిఉద్యోగాలు లేవని జియా సీనియర్ సంహాదారు ఒకరన్నట్లు పేర్కొనబడింది. ఆ నిర్వాసులను స్వస్థానానికి పంపేందుకు ఉపయోగించని ఏ పరిష్కారమయినా, పాకిస్థాన్ రాజకీయతత్వ్యాగానే పరిగణింపబడుతుందని కూడా ఆయన అన్నట్లు పేర్కొనబడింది.

ఉన్నత విద్య అందరికీ అందుబాటులో ఉండాలి

భీమవరం, ఫిబ్రవరి 15 :: స్థానిక రంగబలారి నారాయణరాజు కళాశాల యాజమాన్యంవాడు,విద్యార్థులు ఆంధ్ర ప్రదేశ్ ఉన్నత విద్యాశాఖ ప్రత్యేక సంహారాదు అయిన శ్రీ కోనేరు రామకృష్ణారావుకి విన్నపాయంగారం జరిపిన అభినందన సభలో రామకృష్ణారావు మాట్లాడుతూ, ఉన్నతవిద్య అందరికీ అందుబాటులో ఉండాలని అందువలన ఉన్నతవిద్యపైన అందరికి తేరిన భావం ఏర్పడగలదని అన్నారు.

ఉన్నతవిద్యకై ఫీజులుపెంచి దానిని విద్యార్థులనుండి వసూలు చేయాలని ఈ ఫీజులు తరిందలేని పేద విద్యార్థులకు ప్రభుత్వం ఋణములుగాఇచ్చిఉద్యోగం వచ్చినపిదప విద్యార్థులనుండి వసూలు చేయాలని, కేవలం స్కాలర్‌షిప్ కోసం హాస్టలలో ఉండుటకోసం విద్యార్థులు కాలేజీలో చేరరాదని ప్రభుత్వం ఇచ్చిన సడుపాయములను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని అయన అన్నారు. ప్రైవేటు మేనేజ్‌మెంట్ వారిచే దిగ్విజయంగా నడుపబడుతున్న స్థానిక డి. ఎస్.ఆర్. కళాశాల పాలక వర్గాన్ని శ్రీ రామకృష్ణారావు అభినందించారు. ప్రభుత్వంవారు ప్రైవేటు మేనేజ్‌మెంటులను ప్రోత్సహించాలని అయన కోరారు.

సభకు కళాశాల పాలకవర్గ అధ్యక్షులు శ్రీ రంగరాజు అధ్యక్షత వహిస్తూ త్వరలో కళాశాలలో ఎం.బి.ఎ. బి.ఎల్. కోర్సులను ప్రారంభించనున్నట్లు చెప్పారు.

పాలకవర్గ కార్యదర్శి శ్రీ ఎం. రామరాజు, రామకృష్ణారావుకు సన్మాన పత్రం మెమెంటోను బహూకరించారు.

మహిళాపోలీసుల అవశ్యకత

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 15: మహిళా నేరస్థులను, బాల నేరస్థులను పట్టుకోవటంలో సరే కపాత్ర వున్న దృష్ట్యా పోలీసుదళంలో ఎక్కువమంది మహిళలను చేర్చుకోవాలని మహిళ నేరస్థులపై ఏర్పాటైన తాత్కాలిక నిపుణుల సంఘం సిఫారసు చేసింది.

అనేక పరిస్థితులలో వారు సమాజంలో పని చేయడం అవసరం దృష్ట్యా మహిళ పోలీసుల అవసరం వుందని ఆ సంఘం తెలియచేసింది.

ప్రస్తుతం దాద్రానగర హవేలీ లక్షద్వీప్, మిజోరాంలో మినహా అన్ని రాష్ట్రాలలోను, కేంద్రపాలిత ప్రాంతాలలోను వున్న పోలీసుదళంలో కొద్దిభాగం మాత్రమే మహిళా పోలీసులు వున్నారు.

1972లో మొదటిసారిగా భారత పోలీసు సర్వీసు (ఐ.పి.ఎస్.)లోకి ఒక మహిళను రిక్రూట్ చేశారు. కాని ఇప్పుడు ఐ.పి.ఎస్.లో 12 మంది మహిళలు వున్నారు. అంతేకాకుండా వివిధ రాష్ట్రాల్లో బయట పోలీసు డిప్యూటీ సూపరింటెండెంట్లుగాను, 15 మంది ఇన్‌స్పెక్టర్లుగాను పనిచేస్తున్నారు.

భారతదేశం మొత్తంలో వున్నపోలీసు దళంలో 3వేల మంది మాత్రమే మహిళా పోలీసులు వున్నారు. అంటే మొత్తం పోలీసు దళంలో మహిళా పోలీసుల సంఖ్య 0.4 శాతం మాత్రమే.

ఇతర దేశాల్తో పోలిస్తే మనదేశంలో మహిళా పోలీసుల సంఖ్య తక్కువనే చెప్పారు.

అమెరికాలో మొత్తం పోలీసుదళంలో మహిళా పోలీసుల సంఖ్య 5 శాతంకాగా, ఇంగ్లండ్‌లో 7 శాతం, సింగపూర్‌లో 12 శాతం వున్నట్లు అంతర్జాతీయ క్రిమినల్ పోలీసు సంస్థ తెలియజేసింది. వివిధ ప్రాంతాలలో యింకా మహిళా పోలీసులను పూర్తిగా వినియోగించుకోవటం జరగటం లేదని నిపుణుల కమిటీ పేర్కొన్నది.

పోలీసువ్యవస్థలో మహిళా పోలీసులు ఒకభాగంగా వుండాలని, దర్యాప్తుకు సంబంధించిన కార్యక్రమంలో వారికి శిక్షణ ఇవ్వాలని ఆకమిటీ సిఫారసు చేసింది.

మహిళా పోలీసులను రిక్రూట్ చేసుకొనే సందర్భంలో వారి అభిరుచులను పరిశీలించవలసి వుంటుందని నిపుణుల కమిటీ సూచించింది.

మగ పోలీసులకు యిచ్చే విధంగానే మహిళా పోలీసులకుకూడాశిక్షణనివ్వాలని, మిగిలిన వారితోపాటే వారికి కూడా ప్రాథమిక శిక్షణా కోర్సులో శిక్షణ నివ్వాలనిఆ కమిటీ పేర్కొన్నది.

మహిళలను లనిస్టెంట్ సబ్‌ఇన్‌స్పెక్టర్ లేదా సబ్‌ఇన్‌స్పెక్టర్ల స్థాయిలో రిక్రూట్‌చేసుకోవాలని, విడిదినిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన పోలీసుల భార్యలకు కానిస్టేబుల్ ఉద్యోగాలు యిచ్చేవిధంగా నిబంధన వుండాలని ఆ కమిటీ సూచించింది.

మహిళా పోలీసుల్లో ఆత్మవిశ్వాసం కలిగించే విధంగా శిక్షణ కార్యక్రమం వుండాలని జ్యూరీ. కరాటేల్లో కూడా వారికి శిక్షణ విచ్చేందుకు ఏర్పాట్లుచేయాలని ఆ నిపుణుల కమిటీ తెలియజేసింది.

భార్యను చంపిన భర్త

కరీంనగర్, ఫిబ్రవరి 15 : భార్యను చంపి, తనను గాయపరచుకొని తనపై ఎవరో దాడిచేశారని నిరూపించుకునేందుకు యత్నించిన ఒకనర్త ఉదంతం తెలిసింది. అసలు విషయం తెలుసుకున్న పోలీసులు హత్య, అత్మ [illegible] అరెస్టు చేసి చికిత్స కోసం ఆస్పత్రిలో చేర్చించగా నిందితుడు హతారయ్యాడు.

వెల్గంటి మండలం దాసారం గ్రామమునకు చెందిన ఎస్.దాలయ్య నాలుగు ఏళ్ళ క్రితం దూరమైన సంక్రాంతి సందర్భంగా తిరిగి వచ్చాడు. కాగా తాను తిరిగి సమయంలో తన భార్య ఎస్.కనకమ్మ వేరొకరితో అక్రమ సంబంధం పెట్టుకున్నదని అనుమానించిన దాలయ్య గత ఆదివారం రాత్రి ఆమెను కర్రతో బాదిచి చంపి, తనను తాను గాయపరచుకున్నాడు. తనపై కొందరు అగంతకులు దాడి చేశారన్న దాలయ్య విధ్యాదు మేరకు మల్కాపూర్ పోలీసులు ఈ కేసును దర్యాప్తు చేయగా అసలు విషయం బయటపడింది. ఆస్పత్రి నుంచి పారిపోయిన దాలయ్య కోసం పోలీసులు తీవ్రంగా గాలిస్తున్నారు.

మావోస్మృతులకు చైనా సమాధి

బీజింగ్, ఫిబ్రవరి 15 : చైనా నగర ప్రధాన కూడలిలోని పురాతనమైన మావో శిలావిగ్రహాలు క్రమంగా కనుమరుగవుతూ, చైనా వ్యాపార పత్రికలపై విగ్రహాలు ప్రస్తుతం ఎక్కడబడితే అక్కడ దర్శనమిస్తున్నాయి. బెకింగ్‌లో టవర్‌కోట్ ఫ్యాక్టరీ అనేదేగా సుప్రసిద్ధమైన ఓ వ్యాపారి దురలింపడంలో ఆయన స్మృతి చిహ్నంగా ఒక కంచు శిలా విగ్రహం ఇటీవల వెలిసింది. చైనాలో వ్యాపారపత్రిక శిలా విగ్రహాలు ప్రతిష్టాపన చేయడంకూడా ఇదే ప్రథమం. చైనా కమ్యూనిస్టు పార్టీ నాయకుడు మావోజెడాంగ్ స్థానాన ఆ విగ్రహాన్ని అవిష్కరించారు. అంతేకాదు, ఆ విగ్రహ పీఠంలో చెక్కిన సంకేతాలలో "సాధారణ వ్యక్తి అయిన మహా సంస్కర్త" అని మావోజెడాంగ్ వ్యాపార రంగానికి అయన చేసిన సేవను ప్రస్తుతించారు. బెకింగ్ టీచింగ్ యూనివర్సిటీ సమీపాన ప్రధాన కూడలిలో ఎంతో కాలంగా మహోన్నతంగా నిలిచివున్న మావో శిలా విగ్రహం ఒకటి పైబ్రిక్ చెన్నే దాకి లభ్యంవస్తున్నట్లు వారించి గత డిసెంబర్‌లో దానిని ఎత్తివేసిన విషయంఇక్కడ ప్రస్తావించవచ్చు!

రాపూరులో సినిమా పాటల పోటీలు

నెల్లూరు, ఫిబ్రవరి 15 : నెల్లూరు జిల్లా రాపూరులో స్థానిక సాంస్కృతిక కళాసమితి అధ్యక్షులు ఈ నెల20వ తేదీన జిల్లా స్థాయి తెలుగు సినిమాపాటల పోటీలు నిర్వహించారు.

పోటీలలో పాల్గొనదలచిన వారు అయిదు రూపాయల ప్రవేశ రుసుంతో 19వ తేదీలోపల కార్యదర్శి శ్రీ వి. ఆర్.కే రావుగారి చిరునామాకు పేరుపట్లు పంపగలరు. పిల్లలు కూడా తెలియజేస్తున్నారు. (నవా)

పాల్వంచ, ఫిబ్రవరి 15 : తెలుగు దేశం పాలనలో రాష్ట్రప్రభుత్వ ఖజానా ఖాళీ అయిందని, ఉద్యోగులకు జీతాలు చెల్లించలేని దీనస్థితిలో ఉందని ఖమ్మం జిల్లా కాంగ్రెస్‌పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ జలగం ప్రసాదరావు తీవ్రంగా విమర్శించారు.

దేశం పాలనలో ఖజానా ఖాళీ

కాంగ్రెస్ ఆధ్వర్యంలో జరిగిన బహిరంగసభలో అయన పైవిధంగా విమర్శించారు. సభకు జిల్లా కాంగ్రెస్ ఆర్గనైజింగ్ కార్యదర్శి శ్రీ వనమా వెంకటేశ్వరరావు అధ్యక్షత వహించారు.

కాంగ్రెస్‌పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్ర పాలన గతంలో అర్థికంగా దేశంలో మూడవస్థానంలో ఉండి ప్రస్తుతం 13వ స్థానంలో ఉండి దనీనం కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు చేయించుకున్న వారికిచ్చే సహాయం ఇవ్వలేకుండా ఉందని. లంచగొండితనం విపరీతంగా పెరిగిపోయిందని నిలువుదోపిడి ప్రజలలో శ్రీ ఎన్. టి. ఆర్. పాలనపై విమర్శల వర్షం కురించారు.

రాజీనామా అనేది పాలనపరం అని విమర్శించే సి. ఎం., రామారావు అనీతికి పాల్పడినట్లు కోర్టు చెప్పిన వ్యాఖ్యానించక పోవడం స్వీకారంగా ఉందని, అసెంబ్లీ సీట్లకోసం సి. ఎం. పదవినిపట్లు ఏమరోలేదని కూడా పలువురు విమర్శించారు.

సభలో జిల్లాకాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ జక్కం నీలారావయ్య, పాల్వంచ పురపాలక స

కేంద్ర మంత్రుల జాబితా

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 15 : కేంద్ర మంత్రివర్గంలో మార్పులు జరిగిన మార్పుల అనంతరం అయా మంత్రుల శాఖలు :

కేబినెట్ మంత్రులు :

1. శ్రీ రాజీవ్ గాంధీ : ప్రధాన మంత్రి, శాస్త్రసాంకేతిక విజ్ఞానం, అణు ఇంధన, రోబో, విదేశాంగశాఖ.
1. వి. వి. నరసింహారావు : మానవ వనరుల అభివృద్ధి.
3. ఎన్.డి. తివారీ : ఆర్థిక, వాణిజ్యం.
4. బూటాసింగ్ : హోంశాఖ.
5. ఎం. ఎల్. ఫోతేదార్ : ఉక్కు, గనులు
6. కె.సి. పంత్ : రక్షణశాఖ
7. వి. కృష్ణమూర్తి : ప్రణాళిక, కార్మిక శాఖ అమలు.
8. శ్రీమతి మొహిసినాకిద్వాయి : పట్టణాభివృద్ధి, టూరిజం (అదనం)
9. జి. వెంకటరావు : పరిశ్రమలు
10. కమల్‌నాథ్ : వ్యవసాయం
11. హెచ్.కె.ఎల్. భగత్ : పార్లమెంటు వ్యవహారాలు, అదనంగా సమాచార, ప్రసారశాఖ.
12. పటంపాటే : ఇంధనం, అదనంగా కమ్యూనికేషన్స్.
13. విశ్వనాథ్‌సింగ్ : జలవనరులు.
14. సింధేశ్వరీప్రసాద్ : న్యాయశాఖ.
15. రామనివాస్‌మిర్దా : పౌరశాఖ
16. మోతీలాల్ వోరా : ఆరోగ్యం, కుటుంబసంక్షేమం, అదనంగా పౌర విమానయానం.

సహాయమంత్రులు(వ్యక్తిగతహోదా)

1. రాజేంద్రప్రసాదిని దాసోజీ : సంక్షేమశాఖ.
2. మాధవరావు సింధియా : పెట్రోలియం.
3. జగదీష్ టైట్లర్ : కార్మికశాఖ
4. రాజేష్ పైలట్ : ఉపరితలరవాణా శాఖ.
5. బ్రహ్మానంద్ : పెట్రోలియం.
6. జి.ఆర్.అన్సారి : వాతావరణం అడవులు.
7. మదన్‌రాం : ఆహార, పౌరసరఫరా శాఖ.

సహాయమంత్రులు :

1. పి. చిదంబరం : హోం, సిబ్బంది వ్యవహారాలు, పెన్షన్లు.
2. కె.ఆర్. నారాయణన్ : శాస్త్ర సాంకేతిక విజ్ఞానం.
3. కె.నట్వర్‌సింగ్ : విదేశాంగశాఖ
4. శివరాజ్‌పాటిల్ : రక్షణ ఉత్పత్తి
5. చింతామణిపాణిగ్రాహి : హోం.
6. పి.ఆర్. దాస్‌మున్షీ : వాణిజ్యం
7. ఆర్. వ్రతం : ఎరువులు.
8. ఎం.ఎం. జాకబ్ : పార్లమెంటరీ వ్యవహారాలు.
9. సంతోష్ మోహన్‌దేవ్ : రక్షణ
10. బి.కె. గధ్వీ : వ్యవసాయం.
11. దర్బారీసింగ్ : పట్టణాభివృద్ధి.
12. ఎడ్వర్డ్ పెరిరా : బ్యాంకింగ్, ఆర్థిక వ్యవహారాలు.
13. హెచ్.ఆర్.భరద్వాజ్ : న్యాయశాఖ.
14. జనార్దన పూజారి : గ్రామీణాభివృద్ధి.
15. శ్రీమతి కృష్ణసాహి : జలవనరులు
16. శ్రీమతి మార్గరేట్ ఆల్వా : యువజన, క్రీడలు, దాంబలిచ్చివ్రతి.
17. ఎం. అరుణాచలం : పరిశ్రమల అభివృద్ధి.
18. రామానంద్ యాదవ్ : గనులు
19. అజిత్ కె. జైన్ : రసాయనాలు, పెట్రోలియం.
20. కుమారి సరోజ్ ఖాపర్డే : ఆరోగ్యం.
21. శ్రీమతి గీతా ముఖర్జీ : పార్లమెంటు వ్యవహారాలు.
22. సుమారిసు లాలోహాట్ : విద్యుత్
23. రాజేంద్ర మన్హాన్ : ఉక్కు
24. బిరేన్‌సింగ్ : ప్రణాళిక, కార్మిక శాఖ అమలు.
25. గిరధర్ గోమాంగో : టూరిజం.
26. అతిక్ అహమద్ : పంచాయతీ రాజ్యం.
27. ఎల్. పి. సాహా : విద్యా, సాంస్కృతికశాఖ.
28. హరికృష్ణశాస్త్రి : వ్యవసాయం, పశుసంరక్షణ, పశువైద్య.
29. సి.కె. జాఫర్ షరీఫ్ : పౌర విమానయానం.
30. శ్యామలాల్ యాదవ్ : వ్యవసాయం.

సహాయ మంత్రులు :

1. ఎస్.కృష్ణకుమార్ : సహకార, ప్రచారశాఖ
2. డి.ఎన్.జైతా : అటవీ, పౌర సరఫరాలు.
3. మహావీర్ ప్రసాద్ : రైల్వేలు.
4. రఫీక్ ఆలమ్ : పెట్రోలియం, సహజవాయువు.
5. పి.నంగ్యాల్ : ఉపరితలరవాణా
6. రాజాకృష్ణమూర్తి : కార్మిక.
7. శ్రీమతి సుమతిబర్మన్ : సంక్షేమం

కొత్త ముఖాలు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 15 : కేంద్ర మంత్రిమండలిలో జరిగిన మార్పులో ఈ దిగువ వారు కొత్తగావచ్చి చేరిన వారు:

శ్రీయుతులు వినోదసింగ్, బిందేశ్వరీదూబె, మోతీలాల్ వోరా (సీనియర్ కేబినెట్), హరికృష్ణశాస్త్రి, సి. కె. జాఫర్‌షరీఫ్, ఎల్. పి. సాహా, శ్యామ్‌లాల్‌యాదవ్ (సీనియర్ సహాయ మంత్రులు), శ్రీయుతులు రాధాకృష్ణ మూర్తి, రఫీఖ్ ఆలం, పి. నంగ్యాల్, సుమిత్రో టకాన్, డి.ఎన్. భరియా (సీనియర్ డిప్యూటీ మంత్రులు)

నిడదవోలు డిపోలో బోగస్ రేషన్ కార్డులు

నిడదవోలు, ఫిబ్రవరి 15 : స్థానిక 17 వ వార్డులోని చెల్లా బ్రహ్మణ్యం పాకడిపోతై యం. ఆర్.బి. శ్రీ పి. ఎ. సి. హనుమంతరావు దాడిచేసి, 20 బోగస్ రేషన్ కార్డులను పట్టుకున్నారు. నిత్యావసర వస్తువులను పంచడానికి, బియ్యం, నూనెలు నిల్వలో రేషన్ కార్డులు గుర్తించి, వెంటనే తీసివేయించి, కేసు పెట్టారు.

ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసి వాడ్డు ప్రజలకు బియ్యాలు లేకుండా చేశారు.

స్థానిక పురపాలకసంఘం శ్రీ లేళ్ల దానేశ్వరరావు నివాసం అంటగోతు,(వి)

ఢిల్లీలో ఈ 14వ తేదీన కేంద్రమంత్రుల ప్రమాణస్వీకారం : 18మంది కొత్తవారికి స్థానం

చెరకు పరిశ్రమ వారికి తీపి వార్త

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 15 : రాష్ట్రంలోని చెరకు పరిశ్రమకు, చెరకు పండించే అభివృద్ధి కోసం చెక్కెర అభివృద్ధినిధి నుండి రు.50 కోట్ల రూపాయల రుణాన్ని ఇవ్వడానికి కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది.

రాష్ట్ర ప్రభుత్వ ప్రతినిధి ఒకరు "ఆంధ్రపత్రిక" ప్రతినిధితో మాట్లాడుతూ పైవిషయాన్ని తెలిపారు. అయితే ఈ రుణం ఏ పరిశ్రమకు అభివృద్ధికో ఇతమిద్ధంగా తెలియదని, బహుశా నిజాం షుగర్స్‌కు చెందిన జహీరాబాద్, బోధన్ మెదక్‌పల్లి, నిర్మల్‌నగర్ పరిశ్రమలో సాలు అనకాపల్లి సహకార చెక్కెర కర్మాగారానికి ఈ రుణ సౌకర్యం అందవచ్చని ఆ అధికారి పేర్కొన్నారు.

కాగా నిజాం షుగర్స్‌కు చెందిన నీరా సిగసం కర్మాగారానికి కేంద్రం సుమారు రు. 25.52 లక్షల ప్రత్యేక రుణం మంజూరు చేసింది అదేవిధంగా ఇదే విధంగా చిత్తూరు సహకార పరిశ్రమ స్థాయిని 2250 టన్నులకు పెంచడానికి కేంద్రం అనుమతి ఇచ్చింది.

రు. 50 కోట్లు రుణానికి కేంద్రం అనుమతి

పెంచడానికి కేంద్రం అనుమతించిందని ఆయన తెలిపారు. కేంద్రం అనుమతించిన కారణంగా చిత్తూరు పరిశ్రమ యాజమాన్యం వివిధ ఆర్థిక సంస్థల ద్వారా రుణసహాయాన్ని పొందే ప్రయత్నాలు కొనసాగిస్తోంది. కాబట్టి, ఎటి కొప్పాక, చోడవరం మొదలైన పంచదార పరిశ్రమకు స్థాయిని పెంచుతామని ఆయన తెలిపారు.

క్రషింగ్ ఆశాజనకం

నిడదవు రాష్ట్రంలో చక్కెర పరిశ్రమలు నెలకొన్నప్పటికీ పంచదార పరిశ్రమలో క్రషింగ్ సంతృప్తికరంగానే ఇప్పటి వరకు జరుగుతోందని ఆ అధికారి పేర్కొన్నారు.

ఈ సీజన్‌లో రాష్ట్రంలోని 31 కర్మాగారాలలో ఇప్పటి వరకు సుమారు 18 లక్షల టన్నుల చెరకు క్రషింగ్ జరిగిందని, నిదుపు 18లక్షల, 75వేల టన్నుల చెరకు క్రషింగ్ జరిగిందని ఆయన చెప్పారు.



దార్ల రామకోటయ్య. దార్ల వెంకయ్య.

చేయని నేరాలకు చిత్రహింసలా?

చిలకలూరిపేట, ఫిబ్రవరి 15 : చేయని నేరాలను అంగీకరించమని అమాయకులపై పోలీసులు సరకూపరాధనులుగా వ్యవహరిస్తున్నారని, వారిని హింసిస్తున్నారని స్థానిక శాసనసభ్యులు శ్రీ కోడెల్ల పాపయ్య ఇక్కడ విలేకరులకు చెప్పారు.

పట్టణంలోని సంపరిపురంలో నందు అను మిక్కుంటాడిపిస్తున్న ఉపద్రవం కలిగిన దార్ల వెంకయ్య, దార్ల రామకోటయ్య అనేవారిని అర్ధరాత్రి సమయములోకొందరుపోలీసులు వారి ఇళ్ళపై దాడిచేసి పట్టుకుపెళ్ళి నరసరావుపేట పోలీస్‌స్టేషన్ లాకప్‌లో వుంచి చిత్రహింసలు పెట్టారని ఆయన వివరించారు.

చేయని నేరాలను అంగీకరించమని, లేకపోతే లాకప్‌లో పోలీసులు దారుణంగా చిత్రహింసలు పెట్టారని రామకోటయ్య, వెంకయ్య చెప్పారు.

జరిగిన విషయాలు ఇరువురు చెప్పిన తరువాత పోలీసులు చెప్పిందానికి భిన్నంగా ఉన్నాయి. వివరాలు, వీరిద్దరి అక్రమ నిర్బంధంగురించి జిల్లా ఎస్.పి.,పత్రికా రేపరంలో వారిని విడుదలచేసినట్లు శ్రీ సాంబయ్య చెప్పారు.

రివాండులో చంద్రస్వామి

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 15 : ఒక వ్యక్తి ఫారిన్ బ్యాంకు ఖాతాలో పేరంపై అరెస్టు చేయబడిన చంద్రస్వామిని అదేరోజు పాటు నేను జుడీషియల్ కస్టడీకి రిమాండు చేశారు.

కాని ఈనెల 17వ తేదీవరకు ఒక వ్యక్తిగత ఆసుపత్రిలో ఉంచేందుకు కోర్టు అనుమతించింది.

ఇర్విన్ జైలు వైద్య కేంద్రంలోని లాండ్రీ కోర్టు నిర్వహించిన అనుపు పరీక్షలు మెడిసిన్ మేజిస్ట్రేట్ శ్రీ దరర్ మోహన్ సి.బి.ఐ. స్వామి వైద్య పరీక్షలు చేసినవిషయాన్ని అనుమతించాడు. ఒక డాక్టర్‌ను నియమించవలసిందిగా అనుపత్రి సూపరింటెండెంట్‌ను ఆదేశించాడు.

లాండ్రీ నిదుపోడానికి రిమాండోపవాదనలు విన్న తరువాత చంద్రస్వామి డాక్టర్‌లో ప్రభుత్వ డాక్టర్ కంటే పరిశీలించడానికి అనుమతించాడు. ఈ నెల 17 నాడికి వైద్య పరీక్ష నివేదిక అందించాలన్నాడు. ఆరోజు ఆయన బెయిల్‌పై విచారణ జరుపుతాడు. పోలీసు కస్టడీకి న్యాయమూర్తి అంగీకరించలేదు.

చంద్రస్వామి ఆరోగ్యం రీత్యా కదలలేరని డా. జె.వి. జైన్ చెప్పినందున ఆసుపత్రిలో జైలు గార్డులను నియమించాలని న్యాయమూర్తి ఆదేశించాడు.

స్వామికి ఆరోగ్యం ఆనేది బాగుకనుక అందువల్ల ప్రభుత్వ డాక్టర్ ద్వారా స్వతంత్ర అభిప్రాయం పొందాలని సి. బి. ఐ. న్యాయవాది వాదించాడు.

జక్కార్‌కు ఎన్టీఆర్ విందు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 15 : ముఖ్యమంత్రి శ్రీ ఎన్.టి.రామారావు ఆదివారం తన నివాసంలో, లోక్‌సభ సభాపతి శ్రీ బలరామ్ జక్కర్‌కు నేటిమధ్యాహ్నం విందు చేశాడు.

తె.దే. పార్లమెంటరీ పార్టీ నాయకుడు శ్రీ పి.ఉపేంద్ర కూడా ఈ విందుకు హాజరయ్యాడు.

Oil & Natural Gas Commission

కృష్ణా-గోదావరి ప్రాజెక్టు, రాజమండ్రి

No. CE/25/Advt/87-88/Dt. 10-2-88.

టెండరు ప్రకటన

ఈ దిగువ తెలిపిన పనులు నిర్వహించుటకు రిజిస్టర్డ్/అనుభవంగల కంట్రాక్టర్ల నుండి వి. డబ్ల్యు. డి, "8" ఫారములో సీల్డు టెండరు తెరవ టెండర్లు కోరబడుచున్నవి.

వ. నెం.	పని పేరు	కాం	టెండరు దారీ చేయు తేది	టెండరు స్వీకరించు ఆఖరు తేది	టెండరు తెరచు తేది
	ఎ) అందవలి విలువ పరిమితి బి) దరావతుసొమ్ము సి) సెక్యూరిటీడిపాజిట్ డి) టెండరు ఫీజు			సా. 4గం. వరకు	సా.3గం. వరకు సా.3-30 గం.కు
1	2	3	4	5	6
1)	తూర్పుగోదావరిజిల్లాలో పసర్లపూడి-H డ్రిల్ మేజాలు వైటు కొరకు మట్టితోలి నింపుట. ఎ) రూ.138000/- బి) రూ. 3450/- సి) రూ. 12850/- డి) రూ. 50/-	1½	16-2-88 నుండి 23-2-88	26.2.88	26-2-88
2)	పశ్చిమ గోదావరి జిల్లాలో నర్సాపురం-D మేజాలు డ్రిల్ సైటువద్ద లోపట్టు వృక్షపనులు. ఎ) 364000/- బి) 9100/- సి) 25700/- డి) 50/-	2½	16.2.88 నుండి 29-2.88	2-3.88	2-3-88
3)	పసర్లపూడి-I DSA వద్ద సైడింగ్ అవి మేజాలు వ్యర్థికి అవసరమైన సివిల్ పనులు ఎ) 330000/- బి) 8250/- సి) 24000/- డి) 50/-	2	16.2-88 నుండి 29-2.88	2-3-88	2-3-88
4)	పైకపాడు-B DSA వద్ద మట్టితోలడం మేజాలు మరియు లోపట్టు వృక్ష పని ఎ) 303000/- బి) 7557/- సి) 22650/- డి) 50/-	2	18-2-88 నుండి 8.3-88	10-3-88	10.3-88

టెండరు డాక్యుమెంట్లు, కంట్రాక్టు నిబంధనలను మేనేజింగ్ ఇంజనీరు (సివిల్) ఓ. ఎన్. జి. సి., రాజమండ్రి-533103 వారి ఆఫీసు నుండి పై తెలిపిన టెండరు ఫీజును సైనాన్స్ అండ్ అకౌంట్స్ ఆఫీసర్, ఓ. ఎన్. జి. సి. రాజమండ్రి వారిపేర్న ప్రతిదానికి క్రాస్‌చేసిన ఇండియన్ పోస్టలు ఆర్డరు, జారీయిచ్చి పైన క్రాస్‌చేసిన డిమాండు డ్రాఫ్టు ద్వారా జమచేసి పొందవచ్చును.

ఏ కారణము చూపకుండా ఏ టెండరు నైనమా లేదా అన్ని టెండర్లను నిరాకరించే హక్కు రిజర్వు చేసుకోబడినది. అర్హతగల కంట్రాక్టర్లు తమ రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్, ఇన్‌కంటాక్సు క్లియరెన్సు సర్టిఫికేట్, జారీదు చ్చిన సంస్థ నుండి పాల్సర్సీ సర్టిఫికేటులను మరియు అనుభవం సర్టిఫికేట్లను టెండరు పేపర్ల కొరకు పంపే దరఖాస్తులో జతపర్చాలి. పోస్టులో టెండరు పేపర్లు పంపబడవు.

OTS/506/3.2.88

వాణిజ్య సరఫరాకు కృష్ణా గోదావరి తీర వాయువు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 15 : కృష్ణా గోదావరి తీరప్రాంతాలలో లభ్యమయ్యే సహజ వాయువును వాణిజ్య ప్రాతిపదికగా సరఫరా చేస్తున్నట్లు ఇసుకు, సహజ వాయువు సంస్థ ఒక ప్రకటనలో తెలిపింది.

పశ్చిమ గోదావరి జిల్లా ఏలూరులోనం పేపరు మిల్లుకు 2 వేల 800 క్యూబిక్ మీటర్ల గ్యాస్ సరఫరాను ప్రారంభించినట్లు ఓ.ఎన్.జి.సి. ఆ ప్రకటనలో తెలిపింది.

నర్సాపురం, రాజోలు దావుల నుంచి ఈ గ్యాసును పైప్ లైన్ ద్వారా సరఫరా చేయడం జరుగుతుందని పెర్కొంది. వినియోగదారులకు గ్యాస్ సరఫరాను నర్సాపురంలో గ్యాస్ నిలువచేసే సౌకర్యం కల్పిస్తున్నట్లు ఈ ప్రకటన పేర్కొన్నది. ఈ సౌకర్యంలో సుమారు ఎనిమిది రసాయనిక వ్యవసాయి పరిశ్రమలు ఒకలక్ష 39వేల క్యూబిక్ మీటర్ల గ్యాస్‌ను పొందుతాయని తెలిపింది.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యుత్ సంస్థకు ఐదులక్షల క్యూబిక్ మీటర్ల గ్యాస్‌ను 1988-89 సంవత్సరం విద్యుత్ ఉత్పాదనకు సరఫరాచేస్తున్నట్లు పెర్కొంటోంది. అమోనియా, యూరియా, మెథనాల్, స్పాంజ్ ఐరన్ ఉత్పత్తికి గాను ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక అభివృద్ధి సంస్థ ఈ గ్యాస్‌ను వినియోగించుకోవాలని యోచిస్తున్నట్లు పేర్కొన్నది.

వచ్చే రెండేళ్లలో ఈ ప్రాంతంలో వినియోగదారులకు కృష్ణా గోదావరి తీరంనుంచి మూడు మిలియన్ క్యూబిక్ మీటర్ల గ్యాస్ సరఫరాను చర్యలు తీసుకుంటున్నట్లు ఈ తీరప్రాంతంలో గ్యాస్ లభ్యత సామర్థ్యాన్ని పెంచడానికి ఇటీవల మరికొన్ని పరిశోధనలు చేసినట్లు ఓ.ఎన్.జి.సి. వివరించింది. కాకినాడ, పాసర్లపూడి, భీమనపల్లి, అమలాపురం, కాకి ప్రాంతాలలో అపారమైన గ్యాస్ లభ్యమైనట్లు తెలిపింది.

ఈ సంవత్సరం జనవరి 1వ తేదీ నాటికి మొత్తం 63 దావులు త్రవ్వడం జరిగిందని దీనిలో 27 దావులు భూమిలోను, 34 తీర ప్రాంతంలోను త్రవ్వినట్లు వివరించింది. ఆ ప్రాంతాలలో రిగ్గుల సంఖ్యను పెంచడానికి ప్రణాళికలు రూపొందించామని, కృష్ణాగోదావరి తీర ప్రాంతాలలో 3రిగ్గులు,భూమి ఉపరితలంపైన 5 రిగ్గులు పని చేస్తున్నాయని ఏడవ ప్రణాళిక కాలంలో మరో 78గ్గులను దావుల త్రవ్వడానికి వినియోగిస్తామని ఆ ప్రకటన వివరించింది.

ఇది కేంద్రంలో అస్థిరతే : జ్యోతిబాసు

జల్పాయిగురి, ఫిబ్రవరి 15 : : కేంద్ర మంత్రిమండలంలో ఆదివారం నాడు పెద్ద ఎత్తున జరిగిన మార్పులు కేంద్రప్రభుత్వంలో అస్థిరతకు ప్రతిబింబమని పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి శ్రీజ్యోతిబసు ఇక్కడ వ్యాఖ్యానించాడు. ఈ మార్పుల వ్యవస్థీకరణ ఏదోసాధించడోదని ఆయనఅన్నాడు.

ఇక్కడొక బహిరంగ సభానంతరం ఒక విలేకరి ప్రశ్నకు సమాధానంగా శ్రీ బసు పైవిధంగా అన్నాడు.

ఉత్తరప్రదేశ్‌లో పైరుపం ఉద్యమం మరియు ప్రజలవ్యతిరేక మళ్ళింపు దానికే పేరుమార్పులు మాత్రమే గా ముఖ్య మంత్రులను కేంద్రం లోని కాంగ్రెస్ (ఐ) ప్రభుత్వం మారుస్తున్నదని హర్యానా ముఖ్యమంత్రి శ్రీ దేవీలాల్ అన్నాడు.

మహేంద్రసింగ్ తికాయత్ నాయకత్వంలో సాగుతున్న వ్యవసాయదారుల ఉద్యమాన్ని కుటాంతరంగా జరుగుతున్నట్లు కాంగ్రెసు (ఐ) ప్రవేశ పెట్టాలని అయన ఇక్కడ ఒక ప్రకటనలో ఆరోపించాడు.

కొండలికోటలో కుష్టువ్యాధి నివారణ పథకం అమలు

చోడవరం, ఫిబ్రవరి 15 : ఈమండలంలోని కొండలికోటలో కుష్టు వ్యాధి నివారణ పథకానికి బస్సుల్ శ్రీ పూసం కింగన్న నాయ ప్రారంభోత్సవం చేశారు.

ఈ ప్రాంతంలో కుష్టువ్యాధి అధికం అవుతోందని, అందుకు సంబంధించి వంద పంచాయితీలు ఇప్పటికే 7వందలకు పెరిగిందని, ప్రజలు కుష్టు వ్యాధి నుండి బాధపడే 2 సంవత్సరాలలో వ్యాధి నిర్మూలించడమని డా. ఎ. సత్యనారాయణ చెప్పారు. (వి)

రద్దుచేసిన ఆకుపచ్చకార్డుల పునరుద్ధరణకై విజయవాడలో కాంగ్రెస్(ఐ) ప్రదర్శన

రద్దయిన 15వేల ఆకుపచ్చ కార్డులు పునరుద్ధరించాలి

విజయవాడ, ఫిబ్రవరి 15 : విజయవాడలో రద్దుచేసిన 15వేల ఆకుపచ్చ కార్డులను పునరుద్ధరించాలని కాంగ్రెసు-ఐ శాసనసభ్యుడు శ్రీ రంగనేని మోహన్ రంగారావు నేడు కలెక్టరును విజ్ఞప్తి చేశారు.

విజయవాడలో ఆకుపచ్చ కార్డులమీద తక్కువ ఆదాయంగల పేద ప్రజానీకానికి చౌకధరపథకం ద్వారా 1 కిలో 2 రూ॥ బియ్యం చొప్పున పప్పుధాన్యాలు, పప్పులు,పంచదార వగైరా వస్తువులు పంపిణీ చేయబడుతున్నాయి. ఇటీవల ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఈ సబ్సిడీ మీదయిస్తున్న సరుకులను తగ్గించుకోవడం కోసం ఆకుపచ్చకార్డులనే పెద్దమొత్తంలో తగ్గించి వేయడం పేద ప్రజలకు చాలా బాధాకరమైనదని విజ్ఞప్తిచేయదలచాము. రూపాయి కూడా లేకుండా ఒక్క విజయవాడ సిటీలోనే తక్కువ ఆదాయంగల 15,000 పేద కుటుంబాలకు ఆకుపచ్చ కార్డులు రద్దు చేశారు. ఇందు మూలంగా పూర్తి నష్టం చేసుకునే రెక్షా కార్మికులు, సుకా కార్మికులు, నేత పనివారు, తాపీ, వడ్రంగి, కమ్మరి వగైరా వివిధ వృత్తులపై జీవించేవారు ప్రధానంగా చెప్పబడ్డవారని విన్నాము, పూర్తిగా బియ్యం, నూనెలు, పప్పులు, పంచదార వగైరా జీవితావసర వస్తువులు కరువైనవి. ఆకుపచ్చ కార్డుపై వస్తువులు పొందడానికి వస్తున్నవి. ఆకుపచ్చ కార్డుపై వస్తువులు పొందడానికి ఆదేశించిన ఆదేశాలలో అనేక పేద కుటుంబాలు వస్తువులు పొందలేని పరిస్థితి వస్తున్నది.

ఆకుపచ్చ కార్డుపై వస్తువులు పొందడానికి అర్హులైన పేద ప్రజలు పాత కార్డులు కొరకు దరఖాస్తులు పెట్టుకోవడం జరుగుతున్నదని, ఇటీవల ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఈ సబ్సిడీ మీదయిస్తున్న సరుకులను తగ్గించి వేయడం జరిగిందని, ఇటీవల ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఈ సబ్సిడీ మీదయిస్తున్న సరుకులను తగ్గించుకోవడం కోసం ఆకుపచ్చకార్డులనే పెద్దమొత్తంలో తగ్గించి వేయడం పేద ప్రజలకు చాలా బాధాకరమైనదని విజ్ఞప్తిచేయదలచాము. రూపాయి కూడా లేకుండా ఒక్క విజయవాడ సిటీలోనే తక్కువ ఆదాయంగల 15,000 పేద కుటుంబాలకు ఆకుపచ్చ కార్డులు రద్దు చేయడం జరిగిందని, ఇందు మూలంగా పూర్తి నష్టం చేసుకునే రెక్షా కార్మికులు, సుకా కార్మికులు, నేత పనివారు, తాపీ, వడ్రంగి, కమ్మరి వగైరా వివిధ వృత్తులపై జీవించేవారు ప్రధానంగా చెప్పబడ్డవారని విన్నాము, పూర్తిగా బియ్యం, నూనెలు, పప్పులు, పంచదార వగైరా జీవితావసర వస్తువులు కరువైనవి. ఆకుపచ్చ కార్డుపై వస్తువులు పొందడానికి ఆదేశించిన ఆదేశాలలో అనేక పేద కుటుంబాలు వస్తువులు పొందలేని పరిస్థితి వస్తున్నది.

ఆకుపచ్చ కార్డుపై వస్తువులు పొందడానికి అర్హులైన పేద ప్రజలు పాత కార్డులు కొరకు దరఖాస్తులు పెట్టుకోవడం జరుగుతున్నదని, ఇటీవల ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఈ సబ్సిడీ మీదయిస్తున్న సరుకులను తగ్గించి వేయడం జరిగిందని, ఇటీవల ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఈ సబ్సిడీ మీదయిస్తున్న సరుకులను తగ్గించుకోవడం కోసం ఆకుపచ్చకార్డులనే పెద్దమొత్తంలో తగ్గించి వేయడం పేద ప్రజలకు చాలా బాధాకరమైనదని విజ్ఞప్తిచేయదలచాము. రూపాయి కూడా లేకుండా ఒక్క విజయవాడ సిటీలోనే తక్కువ ఆదాయంగల 15,000 పేద కుటుంబాలకు ఆకుపచ్చ కార్డులు రద్దు చేశారు.

నిత్య భారతం

ఎదురులేదనుకున్న నృపేన్‌గారు
ఎంతగా దెబ్బతిన్నారు
ఏనాడూ అనుకోలేదు
ఏమాత్రం ఊహించలేదు!

ప్రజాభిమానం ఉంటేనే
ప్రభుత్వాలు పనిచేస్తేనే
ప్రగతి ఉంటుంది
ప్రభంజనంలా సాగుతుంది!

వర్గ వాదాలు
వసపిట్ట నినాదాలు
ఎవరినీ ఆకట్టుకోవు
ఎవరినైనా ముంచగలవు!

-శ్రీరమేశ

మహాశివరాత్రి వ్రతమహిమ

శివునికి ప్రీతికరమైన రాత్రి శివరాత్రి శివుడు మంగళమూర్తి- శుభంకరుడు. ప్రతిమాసంలోను అమావాస్య ముందు వచ్చే చతుర్దశి మాసశివరాత్రి. మాఘ మాసంలోవచ్చే శివరాత్రిమహాశివరాత్రి- అమోఘమైన పర్వదినం. మహా శివ రాత్రి వ్రతం అనాదిగా వస్తున్న ఆచరణ. దీనికిసంబంధించి మనపురాణాదులలో అనేకమైన కథలు చెప్పబడి ఉన్నాయి. ఈ క్రిందికథ ప్రశస్తమై ఉన్నది.

పుణ్యక్షేత్రమైన కాశీ వానియైన ఒక వేటగాడు ఒకనాడు మామూలుగా వేటకు వెళ్ళాడు. రోజంతా గ్రామించి తిరిగి, అంసిలో ఒక చెట్టునీడను చేరాడు. నిద్రముసుకు కొచ్చింది. కనులు తెరిచి చూసేసరికి కటికచీకటి. రాత్రి అడవిలో దారి తెన్నూ కానరావడం లేదు. భయంకరంగా క్రూరమృగాల గర్జనలు అడుపులూ నలువైపులా వినిపిస్తున్నాయి! ఆ పరిస్థితిలో ఇంటికి వెళ్ళడం అసాధ్యం. అలాగని ఆ చెట్టుక్రింద నేంపై ఉండడం అత్యంత ప్రమాదకరం. చెట్టు పైకిఎక్కి అక్కడే తలదాచుకోనిశ్చయించుకున్నాడు. దాని కొమ్మలు విరిగిపోయేలావున్నా. దానిపై ఏదో పక్షిలా ఉండవలసిన అనాకార్యముగా వున్నా. క్రిందుండి జంతువులు దారివదే కన్నా అదే క్షేమకరమని భావించి చెట్టు మీదకు చేరిపోయాడు. అదృష్టవశాత్తూ అది అతనిపాలిట వరం అయింది!

ఆ రోజు మహాశివరాత్రి. అదిమారేడు (బిల్వ) చెట్టు. ఆ చెట్టు క్రింద ఒక పురాతనమైన శివలింగం ఉంది ఉపవాసం నుంచీ అతనిలోనే ఉండిపోయిన ఇప్పటి వరకూ ఇంటికి చేరనందున రోజంతా ఉపవాసమే. ఇబ్బందిగా కూర్చుని ఆ చెట్టుమీదలటూయిటూ సర్దుకోవడంలో- ఆ బిల్వ పత్రాలు ఒకోటి నేలపాటుతూ దిగువనున్న శివలింగంపై పడుతున్నాయి. అలా ఆ వేటగాడు, అనుకోకుండా రోజంతా ఉపవాసం, రాత్రి జాగరణ, బిల్వార్చన చేసినవాడై మహాశివరాత్రివ్రతం ఆచరించిన వాడైనాడు శివుడను గ్రహించివానికి మోక్షం ప్రసాదించాడు. ఇదీ,ఆ దివ్యగాథ సందేశం శివరాత్రి వ్రతాచరణకు సంబంధించిన విధులు ఇందులో ఇమిడిఉన్నాయి.

ఈ"శివరాత్రివ్రతం" అన్న పద సముదాయాన్ని "శివ-రాత్రి-వ్రతం"గా పద విచ్ఛేదంగావించి, ఒకో పదానికి భాష్యంచెబుతూ, దీని ప్రాశస్త్యాన్నీ, అందలి ఆధ్యాత్మికమర్మాన్నీ వింగదీసారు మన ఆచార్యులు.

ఇందులో ఉపవాసం అంటే, ఊరికే అన్నపానాదులు లేకుండా ఉండటం కాదు. ఇంద్రియాలనూమనస్సునూబుద్ధినుపశృత్తినుండి మరల్చి పరమాత్మపై నిలిపిఉంచడం అలాగే. జాగరణ అంటే రాత్రి మేల్కొనిఉండి ఎన్నినిమాలోనో, ఏ పేకాటలోనో గడపటంకాదు. పలుదాదురు పరుగులుతీసేమనస్సునూ, పలు అనుభవాలవేపు ఆకర్షించబడే ఇంద్రియాలనూ కట్టిపడేసి నిరంతర జాగృతిలో వాటికి కావలికాస్తూ పరమాత్మ సంస్మరణలో ఉండడం.

పై కథలు అవాద్యులు ప్రవచించిన ఆధ్యాత్మిక విషయాలు తెలుసుకుందాం. కథలోని వేటగాడు జీవుడు, ఇంద్రియ సుఖాన్వేషణలో తిరిగి తిరిగి విసిగి ఆ విచ్ఛృంఖలత్వాన్ని గుర్తెరిగి విముఖుడై వాటినుండి వియుక్తుడవడి (నిద్రలో మునిగి) తనచుట్టూ అలుముకుని ఉన్న అంధకారాన్ని (అజ్ఞానాన్ని) అవగాహన చేసుకుంటాడు. ఆ అజ్ఞానం నుండి తన్ను తాను రక్షించుకోవడం కోసం జ్ఞాన సాధనం అనే వృక్షాన్ని ఆశ్రయించి (ఇంద్రియ వాంఛా విహారాకర్షణల నుడిగుండంలో పడిపోకుండాజాగ్రతలో తన్నుతానుకాపాడుకుంటూనిరంతర శ్రద్ధలో అంతర్యామియైన పరమాత్మను పూజించి తన్నైక్యం చెందుతాడు.

ఈ శివరాత్రి వ్రతంలోని ఉపవాసం, జాగరణ, శివపూజ అంతర్నిహితంగా శ్రద్ధాభక్తులతోచేసి తరించాలని సారాంశం.

-మేడా సుధాకరరావు

ఉత్తరకాండ

యామినీల పద్మనాభస్వామి

సరవతి ప్రరిక్షాయ
దేవానాం రఘునందనః
అతు రోహ విమానం తం
పుష్పకం హేమభూషితమ్ 19

చెల్లాం మాటలు విని రఘురాముడు అలాగే కానీయండి అని కనక భూషితమైన పుష్పక విమానమును అధిరోహించాడు.

తత్రారోహేహ ప్రయాతాస్తే
విధూతైర్బహు విస్తరైః
రామోప్యనుజ గాదూన
మంధ యోన్తే ప్రోవచమ్ 20

తదనంతర దేవతలు సవిశాలమునందున్న తమ విమానాలో ఎక్కివేశారు. రాముడు కూడా అగస్త్యాశ్రమానికి వారిననుసరించాడు.

దృష్ట్వా ఋషేవాన్ సంప్రాప్తాన్
అగస్త్యస్తి పసాం నిధిః
అర్ఘ్యపాద్యాన్ పరార్థ్యాన్
సర్వాన్ దాన పవేదకః 21

అనుచోరుంగా అలా వచ్చిన దేవతలను చూసి అగస్త్య మహాముని తపోరాశిగా నిల్చిన ఉత్కృష్ట సదేపంగా పూజించాడు.

ప్రరి గృహ్యార్థకః పూజాం
సంపూజ్య చ మహామునిం
జగ్ముస్తే త్రిదశా హృష్టాః
నారదపుర్వం సహామరైః 22

అగస్త్యుని వద్ద సత్కారం పొందిన దేవుడు అతనిని సంధావించి అనుచరులతో మహా ఆనందంగా అమరావతికి వెళ్ళిపోయాడు.

గతేషు తేషు రాజేంద్రః
పుష్పకా దవతీర్యచ
తతోఽభివాదయా మాస
అగస్త్యం మునిసత్తమమ్ 23

చెల్లాం చెప్పిన తదనంతర రాముడు పుష్పకము నుంచి దిగి అల్లనల్లన వెళ్ళి మునివరేణ్యుడు అగస్త్యునకు ప్రణమిల్లాడు.

సోఽభివాద్య మహాత్మానం
జ్వలంత మివ తేజసా
అతిథ్యం పరమం ప్రాప్య
నిషసాదన రాఘవః 24

రామన తేజో దివ్యాజ్ఞానమూర్తియైన ఆ మునివరేణ్యునకు నమస్కరించి రఘునందనుడు ఆతిథ్యంస్వీకరించిఉన్నాడు.

(సశేషం)



ఒరులేయవి యొనరించిన నరవర యప్రియము తన మనంబునగు దా
నొరులకు నవి సేయకునికి పరాయణము పరమ ధర్మపథముల కెల్లన్

ఆంధ్రపత్రిక

శివలెంకశంభుప్రసాద్
సంపాదకుడు: 1938-1972

బాధ్యత అందరిమీదా ఉంది

—*—

శ్రీలంకలోని భారత శాంతి రక్షణ దళం బత్తికలోవా జిల్లాలో పెద్ద ఎత్తున సోదా చెయ్యటం మొదలుపెట్టింది. అన్ని ఇళ్లలోని మగవారినీ (ప్రధాన గృహస్థుడిని తప్ప) నగరంలోని పెద్ద క్రీడా ప్రదర్శన ప్రాంగణం లేదా స్పోర్ట్స్ స్టేడియమ్‌కి రమ్మని భా. శాం. ర. ద. ఆదేశించింది. ఇటీవలే ఈ దళం వారు కొందరు దొంగతనాలు చేశారనీ, ఆడవారి మీద అత్యాచారాలు జరిపారనీ కొందరు ఫిర్యాదులు చేశారు. ఇటువంటి ఆరోపణల వెనుక ఎంత నిజం ఉన్నదో తెలుసుకోవటానికి కూడా దళం అధికారులు ప్రయత్నించ గలరుట. సేనాధిపతి జనరల్ కల్‌కాట్ బత్తికలోవా నగరంలోని కొందరు ప్రముఖులని కలుసుకుని చర్చలు జరిపారుట. కొత్త ఢిల్లీలో మాట్లాడుతూ ఒక విదేశాంగ వ్యవహారాల శాఖ ప్రతినిధి "లంక తమిళ పులుల ఈలమ్ పోట్లాడటం ఆపి భారత్-శ్రీలంక ఒప్పందాన్ని బలపరచగలదని" తాము ఆశిస్తున్నట్లు ప్రకటించారు. శ్రీలంక ప్రభుత్వం నడిపే "సిలోన్ డెయిలీ న్యూస్" పత్రికలో "లంక తమిళ పులుల ఈలమ్ నాయకుడు వేలుపిళ్లైని భా. శాం. ర. ద. చుట్టుముట్టింది" అన్న వార్త పడిందిట. ఇటువంటి వార్తలలో ఎంత నిజంఉన్నదో చెప్పటం కష్టం.

ద్రా.ము.క. నాయకుడు శ్రీ కరుణానిధి కొన్నిరోజుల కింద "హిందుస్తాన్ టయిమ్స్" పత్రిక విలేఖరికి ఇచ్చిన ఇంటర్‌వ్యూలో భారత శాంతి రక్షణ దళం 9-10-1987 నాడు ఉన్న స్థావరాలకి తిరిగి వెళ్ళిపోయి శ్రీ ప్రభాకరన్‌తో మంతనాలు జరపాలని సూచించారు. ఆయన తన ఇంటర్‌వ్యూలో చెప్పినదానినంతటినీ బట్టి తమిళనాడులో శ్రీలంక సంక్షోభం యొక్క పరిణామాల ఫలితంగా అసంతృప్తి బాగా ఏర్పడి ఉంది కాని దీనిని తగ్గించటానికి అవకాశాలు ఉన్నాయని ఆయన నమ్ముతున్నాడని అనుకోవచ్చు. అంటే శ్రీలంక సమస్యని తమ ప్రయోజనాల కోసం వాడుకోవటానికి ఒక పరిమితి అంటూ ఉంటుందని ద్రా. ము. క. నాయకుడు భావిస్తున్నట్లు ఊహించవచ్చు. తమిళనాడులోని ద్రావిడ తీవ్రవాదులు శ్రీ ప్రభాకరన్‌కి నచ్చచెప్పగలరా? తక్కిన శ్రీలంక తమిళ వర్గాల మాట ఏమిటి? శ్రీలంక ప్రభుత్వం వైఖరి ఎలాగ ఉంటోంది? అన్ని రకాల వైఖరులనీ దృష్టిలో ఉంచుకుని, అన్ని వర్గాల వారితోనూ సంకోచాలు వదులుకుని మాట్లాడి శ్రీలంకలో భారతీయ సైన్యం ఏదీ లేకుండా చూసుకునే బాధ్యత భారతదేశంలో అందరి మీదా ఉన్నది.

ప్రత్తి రైతులకు రాయితీలు

—*—

ఇటీవలి వరకు మన రాష్ట్రంలో ప్రత్తి రైతు అంటే సంపన్నుడి కిందే లెక్క. పొగాకు పండించే చాలా మంది రైతులు లాభసాటిగావుంటుందని ప్రత్తిసాగు మొదలుపెట్టారు. బాగా సంపాదించుకున్నారు కూడా. రాష్ట్రంలో దాదాపు అన్ని జిల్లాలలోను ప్రత్తి పండుతుంది (హైదరాబాద్, విశాఖపట్నం మినహాయిస్తే) 5 లక్షల హెక్టార్ల విస్తీర్ణంలో ప్రత్తి పండించే మనరాష్ట్రం దేశంలోకన్నా ప్రథమ స్థానంలో వుంటూ వచ్చింది. ఇందులో మూడింట రెండు వంతులు గుంటూరు, ప్రకాశం జిల్లాలలోనే పండుతుంది. అయితే వరుసగా దుర్భిక్షం, తెగుళ్ళ బెడద, నాసిరకం పంట, మధ్య దళారుల బెడద ప్రస్తుతం ప్రత్తి రైతులను క్రుంగదీస్తూ వచ్చాయి. సామాన్య రైతులు చితికిపోయారు. పరిస్థితి ఎంతగా విషమించిందంటే కొంత మంది అప్పుల బాధ భరించలేక ఆత్మహత్యలకు కూడ పాల్పడ్డారు. అంకెలతో ఎభేదించినప్పటికీ ఈ ఆత్మహత్యలను గురించి పత్రికలలో పడిన వార్తలను ప్రభుత్వం కూడా అంగీకరించింది. ప్రత్తిరైతులు ఇంతటి దుర్భరజీవనంలో వుంటే ప్రభుత్వం ఉదాశీనంగా ఉంటూ వచ్చింది. పరిస్థితి ఆత్మహత్యల దాకా వెళ్లి పెద్ద ఎత్తున గొడవ జరిగే వరకు మేల్కొనలేదు. చివరకు మొన్న ముఖ్యమంత్రి అధికారులతోను, ప్రజా ప్రతినిధులతోను చర్చలు జరిపి గుంటూరు, ప్రకాశం జిల్లాల ప్రత్తి రైతులకు కొన్ని రాయితీలు కల్పించ నున్నట్టు ప్రకటించారు. ఈ రెండు జిల్లాలలోను ప్రత్తి రైతులు తీసుకున్న స్వల్పకాలిక ఋణాలను మధ్యకాలిక రుణాలుగా మారుస్తున్నారు. అలాగే ఈఏడు వారు తీసుకున్న రుణాలపైవడ్డీ మాఫీచేయాలని,పంట రుణాల కోసం బ్యాంకుల వద్ద రైతులు లాక్కట్టుపెట్టిన బంగారం ఆభరణాలను, వారు అప్పు చెల్లించలేదన్న కారణంతో వేలంవేయరాదని, అప్పుల వసూలు విషయంలో ఒత్తిడి చేయరాదని బ్యాంకులను ఆదేశించాలని తీసుకున్న నిర్ణయాలు రైతులకు కొంతవరకు ఉపశమనం కలిగించగలవని భావించాలి. పోతే ప్రత్తి పండించే రైతులు పంట మార్చకుండ ప్రతిసారీ ప్రత్తినే వేయడం వల్ల భూసారం తగ్గి నాణ్యత దెబ్బతింటోందని, అదే విధంగా ఎరువులు, క్రిమి సంహారక మందులు మొదలయిన వాటిని విచక్షణారహితంగా వాడడం వల్ల తెగుళ్ళు వ్యాపిస్తున్నాయని, పంటదిగుబడితగ్గుతోందని నిపుణులు చెబుతున్నారు. ఇది ఆలోచించదగిన విషయమే. అయితే గిట్టుబాటు ధర వచ్చే మరో పంట ఏమిటని రైతుల ప్రశ్న. పంటల భీమా పథకాన్ని వర్తింప చేయడంవల్ల రైతులు అవాంతర పరిస్థితులను తట్టుకోడానికి నీలుకలుగుతుంది. ప్రభుత్వం ప్రకటించిన రాయితీలు తాత్కాలికంగా మాత్రమే రైతులకు ప్రయోజనం చేకూర్చగలవు.

"ప్రపంచ సైన్సు యూనివర్శిటీ"గా అమెరికా!

వాషింగ్టన్ ఆధునిక విజ్ఞానశాస్త్రాల రంగంలో అమెరికా ఇటీవల కాలంలో "ప్రపంచ యూనివర్శిటీ"గా రూపాంతరం చెందినట్టు కన్పిస్తుంది!

ప్రపంచంలోని ప్రముఖ ప్రాంతాలకు చెందిన ప్రతిభావంతులైన విద్యార్థులు ఉన్నత విద్యాభ్యాసానికై అమెరికన్ విశ్వవిద్యాలయాలలో పెద్ద సంఖ్యలో చేరుతున్నారు. 1986నాటికి 3లక్షల మందికి పైగా విదేశీవిద్యార్థులు అమెరికన్ యూనివర్శిటీలో చేరినట్టు, అందులో 60శాతం మంది సాంకేతిక రంగాలను ఎంచుకున్నట్టు అంచనా. కాగా ప్రస్తుతం అమెరికాలో చదువుతున్న భారతీయ విద్యార్థులసంఖ్య 16 వేలకు పైగా వున్నది.

అమెరికన్ విశ్వ విద్యాలయాలలో పారిశ్రామిక ఇంజనీరింగ్ విభాగంలో విదేశీ సంతతికి చెందిన "డాక్టోరల్" విద్యార్థులశాతం 1963-1983మధ్య కాలంలో 7శాతం నుంచి 68శాతానికి పెరిగినట్టు, మెకానికల్, ఎలెక్ట్రికల్, కెమికల్, సివిల్ ఇంజనీరింగ్ కాలంలో ఇదేకాలంలో ఈ విద్యార్థుల సంఖ్య రెట్టింపైనట్టుకూడా వెల్లడైంది.

అమెరికాలో విదేశీ విద్యార్థులను అమితంగా ఆకర్షిస్తున్న మరొక రంగం "కంప్యూటర్‌సైన్సు" "ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్" "సాఫ్ట్‌వేర్ ఇంజనీరింగ్"లాంటి రంగాలలోనిపి.హెచ్.డి. స్థాలు విద్యార్థులలో 40 శాతం మంది విదేశీవిద్యార్థులే వున్నారు.

నేడు అమెరికాకు వలస వెడుతున్న వారు గతంలో మాదిరిగానే "అమెరికన్ మేధను" పెంపొందిస్తున్నారు. "ఇతర దేశాల నుండి వచ్చిన వారు ఎంతో ప్రయోజనం కలిగిస్తున్నారు. అల్బర్ట్ ఐన్‌స్టయిన్" ఎత్రికోణమితి అలావచ్చిన వాళ్ళే" అని "కాస్మరెన్స్‌దార్డార్" నిర్వాహకుడు పీటర్‌రెంట్ అన్నారు.

అమెరికన్లలో చాలా తక్కువమంది గ్రాడ్యుయేట్‌కార్యక్రమాలకు దరఖాస్తు చేస్తారు. కనుక అమెరికా పరిశోధన, అభివృద్ధి లక్ష్యాల పరిపూర్తిలో విదేశీ విద్యార్థులు ప్రముఖపాత్ర నిర్వహించేందుకు వీలుంది. అమెరికన్లలో ఎక్కువమంది బాచిలర్స్ డిగ్రీతోనే ఉద్యోగంలో చేరడంలేదా వాణిజ్య, న్యాయ విద్యా కళాశాలలో చేరడం జరుగుతుంటుంది. పరిశోధనకంటె అధిక ఆర్థికఆదాయాన్ని తెచ్చే వృత్తుల పట్లనే అమెరికన్లు ఎక్కువ మక్కువ చూపుతుంటారు.

అయితే విదేశీవిద్యార్థులు మాత్రం అమెరికన్ పరిశోధనాశాలలలో మూడు నుంచి ఏడేళ్ళ కాలం-పోస్టు గ్రాడ్యుయేట్ అధ్యయనం సందర్భంగా పని చేస్తుంటారు. వీరిలో ఎక్కువమంది ఆ తర్వాత ఉద్యోగాలు చేయడంకంటె కూడా క్లిష్టమైన,పోటీ అధికంగా వున్న పరిశోధనం రంగంలోనో అధ్యాపక వృత్తిలోనోపుండిపోవడానికిసిద్ధపడుతుంటారు.

(యు. ఎస్. ఐ. ఎస్.)



ఏమిటో మరి...

కేంద్ర సమాచార ప్రసారశాఖ మంత్రి శ్రీ అజిత్ పంజా కార్యకలాపాలగురించి పత్రికలవాళ్ళు ఎప్పుడూ గమనిస్తూనే ఉంటారట. ముఖ్యంగా దూరదర్శన్‌కి సంబంధించి ఆయన తీసుకునే నిర్ణయాలపట్ల ఎక్కువ ఆసక్తిని కనబరుస్తారట.

ఇందుకు కారణం లేకపోలేదు. ఆయన తీసుకునే ప్రతి నిర్ణయం తప్పనిసరిగా కొంతయినా వివాదాన్ని కలిగిస్తుందట. ముఖ్యంగా వార్తలు చదివేవాళ్ళకి ఈయన చర్యలు బాగా ఇబ్బందికరంగా ఉంటున్నాయట. నిమిషనిమిషానికి ఈయన జోక్యంచేసుకోవటంవల్ల దూరదర్శన్ అధికారులు కొందరు అసంతృప్తిగా ఉన్నారట కూడా!

దేశంలోని పలు ప్రాంతాలలో జరిగే వార్తలను సేకరించడానికి వార్తావాహకులకు హెలికాప్టర్‌లు ఉంటే బాగుంటుందని ఈయన ఇటీవల సెలవిచ్చారట. ఈ విషయాన్ని కొంతమంది పెద్దలతో కదిలించారట కూడా!

వార్తలను సేకరించడంకోసం హెలికాప్టర్‌లను వాడే స్థాయిలో మనదేశం ఉందా అని! మరి ఆ మాత్రం శ్రీ పంజాగారికి తెలియదని అనుకోవాలా?

-వంశీకృష్ణ

[గరసంచికతరువాయి]

26 అదేం గమనించనట్టు పెద్ద కళాపిపాసిలా అరగంటసేపు అలాగే నిల్చుని ఆ తర్వాత ఇవతలగా వచ్చాడు. అయితే ఒక్క బెంచీ కూడా ఖాళీగా లేదు. అయినా అలాగే రెయిలింగ్ పట్టుకుని నీళ్ళలోకి చూస్తూ నిల్చున్నాడు.

కాళ్ళు లాగుతున్నాయి. ఒసారి వెనక్కిచూసి అక్కడున్న వ్యక్తికో. కాస్త జరుగుతారా!" అన్నాడు మర్యాదగా.

అతను తల తిప్పుకున్నాడు.

అతన్ని అదోలా చూసి మళ్ళీ నీళ్ళలోకి దృష్టిసారించాడు. ఇదంతా చూస్తున్న ఆ నలుగురమ్మాయిలూ అతనికేసి నడిచాడు.

"ఎక్స్‌క్యూజ్‌మీ!" అందో అమ్మాయి.

వాళ్ళెవ్వరని తెలిసినా తెలియనట్టు తుళ్ళిపడి తిరిగి చూశాడు బుజ్జిబాబు. అతని కళ్ళు చెదిరాయి.

నలుగురమ్మాయిలూ అప్సరసల్లా వున్నారు. అంతేకాదు. ఫేషన్ పెరిఖిడ్ కొచ్చినట్టు తలోరకంగా అలంకరించుకున్నారు. అందరికీ పద్దెనిమిదీ, ఇరవైకి మధ్య వుంటుంది వయసు.

"ఏవిటి అంత దీక్షగా చూస్తున్నావు! అందో అమ్మాయి. ఆ పిల్ల వంకాయ్ డ్రస్ వేసుకుంది. మరో అమ్మాయి పట్టు లంగా, జడీ వేసుకుంది. మరొకామె బెల్‌బాటమ్, టీ షర్ట్ ధరించింది. ఇంకో అమ్మాయి మేక్సీ వేసుకుంది. అందరూ కుతూహలంగా అతనికేసి చూస్తున్నారు.

అతను జవాబు చెప్పకపోవడంతో మళ్ళీ అడిగింది అమ్మాయి. ఏం చూస్తున్నావు" అని.

"ప్రకృతిని!" గంభీరంగా అన్నాడతను.

"నీళ్ళలో ప్రకృతి కనిపిస్తోందా?"

"నీళ్ళలోనే కాదు. రాళ్ళల్లోనూ, గాలిలోనూ కూడా ప్రకృతి దాగుంటుంది. అది చూసేవాళ్ళమీద ఆధారపడి వుంటుంది.

"ఓ! మీరు చిత్రకారులు కదూ?" బెల్‌బాటమ్ సుందరి అడిగింది.

"అవ్‌కోర్స్! కానీ... నేనిప్పుడు ఆ దృష్టితోచూడ్డంలేదు".

"మరి?"

"నీనీ దృష్టితో!"

"నీనీ దృష్టిలోనా? మేక్సీ సుందరి కళ్ళు రెపరెపలాడిస్తూ అంది.

"ఎస్! నేనో కళాత్మకమైన ఎక్చర్ తియ్యాలనుకుంటున్నాను!" సాధ్యమైనంత గంభీరంగా అన్నాడు బుజ్జిబాబు.

ఆపిల్లల మొహాలు వెలిగిపోయాయి.

"అయితే మీరు ప్రొడ్యూసరా?..."

"కాదు... డైరెక్టర్ కదూ?..."

"ప్రొడ్యూసర్ కదు డైరెక్టర్! యామై కరెక్ట్?"

"హీరోకూడానేమో!"

[ఇంకావుంది]

లేఖలు

క్రీడలపట్ల శ్రద్ధ

అయ్యా, మనదేశం క్రీడారంగంలో చాలా వెనుకబడి పోతుంటే అది చూడలేక కొందరు క్రికెట్టుని విచ్చిగాను చిత్రీకరించడం వివాదం, దేంలో చాలా రసంవుంది క్రీడాకారులు నిలిని వీరలకి ఇవ్వక్కపరిలేదు, క్రీడలపట్ల శ్రద్ధ పాడుకి పుంచాలని మన నాయకులం ప్రయత్నం. అర్థం చేసుకోండి. ఆకలి చావులు, దరిద్ర నారాయణ గారలు, తీరాలంటే త్రిపపడి కృషివలో సాగాలి, అంతేగాని క్రీడలని అనిచేయ నక్కరలేదు.

కె. శివరామప్రసాద్, 3.4.85
లింగంపల్లి, హైదరాబాద్-27

రాముడు కాదు రావణుడు

అయ్యా, ఇన్నాళ్ళు మేము గౌరవనీయులు ముఖ్యమంత్రి ఎన్.టి. రామారావు పరిపాలన శ్రీరామచంద్రుడి పరిపాలనే అనుకున్నాము. ముఖ్యమంత్రిని కోర్టులు మందలించినా ఎంతోమంది తిడుతున్నా "ఇటువంటి మహాత్మునికా ఇన్ని అవమానాలు అని మేము ఎంతగానో బాధపడ్డాం" ముఖ్యమంత్రిని ప్రజాసేవకు అంకితంచేసే మమ్ములను తిట్టినట్లు భావించే వాళ్ళం. కాని ముఖ్యమంత్రి మీద వచ్చిన ఆరోపణలు నిజమైనవని హైకోర్టు తీర్పు ఇచ్చిన తర్వాత ముఖ్యమంత్రి అవినీతిపరుడని, దంపుడ్రపంకలవాడని తెలిసి మేము ఎంతో బ్రంగి పోయాము బాబా! ఇంత మోసకారి రామారావు రాముడి వేషం వేసుకున్న రావణుడా అని తెలిసిన పర్యవసానంలో బాధ తప్ప హృదయంలో ఆలుల దించుకుంటున్నాము.

ముఖ్యమంత్రి రామారావుగారికి ప్రజాస్వామ్యం అంటే ఏమిటో, ప్రజాస్వామ్యానికి అర్థంతెలిస్తే కోర్టుతీర్పుకి శిరసావహించి రాజీనామా చేస్తే ముఖ్యమంత్రి పదవికి గౌరవం కలిగజేసిన వారవుతారు.

చొప్పరపు రామచంద్రరావు, ఇరవల్లు, కృష్ణాపురం, (కృష్ణా).

గ్రామీణ గ్రంథాలయం కావాలి

అయ్యా, ఆంజనేయులుమండలంగంగనుడ్రపు గ్రామంలో సుమారు 12సం॥ల నుండి బుక్ డిపోఉన్నా ఇంకా నడుచుచున్నది. దీనిని గ్రామీణ గ్రంథాలయముగా మార్చి పత్రికలు, పుస్తకములు ఎక్కువగా ఇస్తిం పంపినదిగా తిల్లా గ్రంథాలయాధికారులను కోరుచున్నాము.

గోవిందవరుపుల సత్యనారాయణ మూర్తి,(పురోహితులు), లంగంపల్లి, ఆంధ్రప్రదేశ్ మండలం - 533221.

గంటల పంచాంగం

శ్రీ ప్రభవనామ సం. మాఘ మాసం బ. చతుర్థశి మంగళవారం.

1988వ సం. ఫిబ్రవరి 16 : మంగళవారం. బ. చతుర్థశి రా : 1-12 ఉత్తరాషాఢ ఉ : 6-47 శ్రవణ. రా : 3-49 వర్జ్యం వ : 10-17 మొదలు 11-41 వరకు.

1988 వ సం. ఫిబ్రవరి 17 : బుధవారం బ. అమావాస్య. రా : 9-24 ధనిష్ఠ : రా. 12-48 వర్జ్యం : ఉ. 7-18 మొదలు 8-42 వరకు.

16-2-1988 మంగళవారం శక సం. 1909 మాఘం -27

దినఫలం

మేషం: సులభ సుందరంగా వ్యవహారం జరుగుతుంది. అనవసరంగా వ్యాపారాన ఇబ్బంది రావచ్చు. నూతన వ్యక్తుల సమాగమం. పత్రికాధిపతులకు మేలైన దినం.

వృషభం: అనుకూలవేరో. ప్రతికూలవేరో తెలియక ఇబ్బందులలో చిక్కుకొంటారు. అదీదినఫలం. ఉత్తరాల మూలంగా అనుకోనని విషయాలు అంద వచ్చు.

మిధునం: మిత్ర సమాగమం, రాజకీయాలందు అనుకూలం, సభ గౌరవం, కళారంగానుభవం. వృత్తి రీత్యా వికాసం చెప్పదగిన సమయం.

కర్కాటకం: పరిసరాలలో ప్రసిద్ధి ఉంటుంది. వ్యాపారాన చక్కని అవకాశాలు లభిస్తాయి. "తనకు మాలిన ధర్మం చేసి" ఇబ్బందులకు గురిఅయినారని గ్రహించండి.

సింహం: ఉపకార కాలం వ్యయింపకండి. అలాంటి సంఘటనఉంటుంది. మాటకు గౌరవం, సభా గౌరవం, పత్రికానుకూలతకు ఆస్కారమున్నది. గ్రహించాలి.

కన్య: దూరభారాలకు వెళ్ళాలనే యత్నం సాగివస్తుంది. గనులందు, కార్ఖానాలందు పని చేయువారికి అనుకూలం. కొందరకు వృత్తియందుబహుళ ఆదరణ.

తుల: శుభ సూచనలున్నాయి. అన్ని విధాలా అనుకూలం. ఉద్యోగ రీత్యా చెప్పగిన మార్పులు. మీకు అనుకూలమైన లభ్యం కావచ్చు. వృద్ధుల ఆరోగ్యాన్ని గూర్చిజాగ్రత్త.

వృశ్చికం: నూతన వ్యక్తులుపాలు లభ్యం లభ్యమయ్యే దినం. ఒక పేళ వారి సహకారం ధన విషయంగా కావచ్చు. వృత్తిరీత్యా అనుకూలత చేకూరవచ్చు.

ధనుస్సు: ఆదాయ మున్నది. ఉద్యోగానుకూలత గల దినం. శుభ కార్యాలోచనలుంటాయి. వృత్తి వికాసం చెప్పదగిన సమయం. కృషిలో లోపం చేయకండి.

మకరం: అదాయం గల దినం. ప్రసిద్ధుల స్నేహం లభ్యమవుతుంది. వ్యాపారం విశాలంకంగా సాగుతుంది. మంచి వారిని దూరం చేసికోకండి. వ్యయస్థితి శని.

కుంభం: వృత్తి యందు అనుకూలం. దినాంతాన మాట పట్టింపులు రాకుండా చూసుకోండి. ఆదాయంలో ఎలాంటి లోపం లేదు గాని, అధిక వ్యయం తప్పదు.

మీనం: ఉత్తముల వలనమేలున్నది. మాటకు ఆదరణ లభ్యమవుతుంది. ప్రచారంగాన ప్రసిద్ధియున్నది. రాజకీయంపట ఏ విధంగా మేలుగాదు.

— విద్వాన్ కోట సత్యరంగయ్యశాస్త్రి

'బజార్ రౌడి' లో మహేష్‌బాబు, రమేష్‌బాబు

'బజారు రౌడి' క్లైమాక్స్!

సెన్సేషనల్ స్టార్ రమేష్‌బాబు హీరోగా సూపర్ డైరెక్టర్ ఎ. కోదండ రామిరెడ్డి దర్శకత్వంలో పద్మావతి పిలింస్ పతాకంపై సూపర్‌స్టార్ కృష్ణ సమర్పణలో ప్రముఖ నిర్మాత యు. సూర్యనారాయణబాబు నిర్మిస్తున్న భారీ చిత్రం "బజారు రౌడి" క్లైమాక్స్ సన్నివేశాలను ఫిబ్రవరి 2 నుండి 7 వరకు మద్రాస్ అన్నానగర్ టవర్స్ త్రిశూలం హిల్స్ మొదలైన లొకేషన్స్‌లో భారీ ఎత్తున చిత్రీకరించారు. చిత్రంలోని నటీనటులందరితో పాటు 70 కార్లు, 50 అంబాసిడెలు, 100 రిక్షాలు, ఒక ఫైర్ ఇంజన్, రెండు అంబులెన్స్ వేన్స్, 800 మంది జూనియర్ ఆర్టిస్టులు పాల్గొనడం ఓ విశేషం. ఈ క్లైమాక్స్ చిత్రీకరణకు అడ్డు లక్షలకు పైగా ఖర్చయిందనిపించుకు వెనకాడకుండా ఎవివియంలో నూకాంప్రసైజ్ అవకుండా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నామనినిర్మాత సూర్యనారాయణబాబు తెలిపారు. ఆలిండియా కృష్ణ ఫాన్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్‌గా మాస్టర్ మహేష్‌బాబుపోషిస్తున్నపాత్ర ఈచిత్రానికి ప్రత్యేకఆకర్షణఅవుతుందని, అలాగే రమేష్‌బాబు, నదియాంపై అపూర్వంగా చిత్రీకరించబోయే బ్రేక్ దాన్స్ సాంగ్ ఈ చిత్రంకి ఓ హైలేట్ అవుతుందని ఆయన అన్నారు. ఈ చిత్రంలోని అన్ని సైట్స్‌లోనూ రమేష్‌బాబు అద్భుతంగా ఫైట్ చేసారని, ఈ చిత్రములో రమేష్‌బాబు మాస్ ఆడియన్స్‌ను విపరీతంగా ఆకట్టు కుంటారని స్టంట్ మాస్టర్ విజయన్ తెలియ జేసారు.

రమేష్‌బాబు, మహేష్‌బాబు, నదియా, గౌతమి, సత్యనారాయణ, ప్రభాకరరెడ్డి, కోటశ్రీనివాసరావు. వై. విజయ, అల్లు రామలింగయ్య, శుభలేఖ సుధాకర్, గోపి, నిర్మల వీరితోపాటు మరో కథానాయిక నటించే ఈ చిత్రానికి సత్యమూర్తి, వేటూరి, రాజ్‌కోటి, ఎన్. సుధాకరరెడ్డి, బి. చలం, శారద, విజయన్, డి. వెంకటవర్మం, జ్యోతి ప్రసాద్, ఎన్. గోపీకృష్ణ, నీహెచ్. రాధారెడ్డి, మధు, కె. పూర్ణచంద్రరావు సాంకేతికశాఖల నిర్వహిస్తున్న ఈ చిత్రానికి దర్శకత్వం: ఎ. కోదండ రామిరెడ్డి, నిర్మాత: యు. సూర్యనారాయణబాబు.

— బి. ఎ. రాజు

ముగ్గురు మహార్థులు ఎవరు

అమ్మకూరు, ఫిబ్రవరి 15: కర్నూలు జిల్లాలోని ముగ్గురు రాష్ట్ర మంత్రులను జెడ్.పి.పి చైర్మన్ శ్రీ మసాం రంగన్న ముగ్గురుమూర్ఖులు అని అభివర్ణిస్తుండగా, ఆత్మకూరు నియోజకవర్గపు పరిధిలోని కొత్తపల్లి మండల ప్రజాపరిషత్ అధ్యక్షులు శ్రీ పెద్దపక్కిరయ్య మసాల రంగన్నను, చాగంమర్రి మండలాధ్యక్షులు శ్రీ మహబూబ్ వలీని, పగిడ్యాల మండలాధ్యక్షులు శ్రీ పి.వి.వెంకన్నను ముగ్గురు మూర్ఖులుగా పేర్కొంటూ పత్రికా ప్రకటన చేశారు.

జెడ్. పి. పి. చైర్మన్ శ్రీ మసాల రంగన్న అవ్వాకోడు అసి,6-1.88వ తేదీన తన మండల అభివృద్ధి కార్యక్రమాలు చర్చించడానికి జెడ్. పి. పి. కార్యాలయంలో ఆయనను కలిసేందుకు వెళ్ళగా పప్పదొక్కా చేసుకొన్నందున మాట్లాడటానికి వీలుపడదు "గెటవుట్" అనిఅన్నాడని, మళ్ళీ జెడ్. పి. పి. సమావేశంలో తాను అలా అనలేదని బుకాయిస్తున్నాడని, ఆయన విమర్శిస్తూ, అయన చెప్పినదే తనకు అబద్ధం చెప్పాలిన అవసరం ఏమొచ్చిందని శ్రీ పెద్ద పక్కిరయ్య తన విచారాన్ని వెలిబుచ్చారు.

శ్రీ రంగన్నపడరోటు శ్రీ మహబూబ్ వలీ, శ్రీ పి.వి.వెంకన్న కూడా నిజానిజాలు తెలుసు కోకుండా ముగ్గురు మూర్ఖులుగా తనను, తెలుగుదేశం పార్టీని, నిమర్శించడం దురదృష్టకరమని శ్రీ పక్కిరయ్య తన ప్రకటనలో పేర్కొన్నారు. వాస్తవానికి తాను 6-1.88వ తేదీన కర్నూలులో జరిగిన టి.డి.పి పార్టీ మహాసభానికి పప్పదొక్కారోహణైన అనంతరం తెల్లగిపెళుతూ జెడ్. పి. పి. చేర్మన్‌లో అభివృద్ధి కార్యక్రమాలు చర్చించడానికి వెళ్ళానని, అంతేగాని కావాలని ఆయనవద్దకు పప్పదొక్కా చేసుకొని పోలేదని శ్రీ పెద్ద పక్కిరయ్య వివరించారు. వాస్తవ పరిస్థితులను అర్థం చేసుకోకుండా కేవలం పప్పదొక్కా చేసుకున్నంత మాత్రాన తనను గెటవుట్ అనడం మూర్ఖత్వం కాక మరేమిటని ఆయనను సమర్థిస్తున్న శ్రీ మహబూబ్ అలీ, శ్రీ చిన్నన్నల వైఖరి ఎవరి ఎన్నికలు చేయాలని, తమ పిల్లలకు సౌకర్యం కల్గించాలని విద్యార్థుల తల్లి దండ్రులు కోరుతున్నారు. (కం)

శింగనమలలో పరీక్షా కేంద్రం ప్రారంభించాలి

శింగనమల, ఫిబ్రవరి 15 : అనంతపురం జిల్లాలోని మండల కేంద్రమైన శింగనమల ప్రభుత్వ జూనియర్ కళాశాలయందు పరీక్షాకేంద్రం వెంటనే ప్రారంభించాలని విద్యార్థినీయకులు శ్రీయుతులు వెంకటేశు, తదితరులు అధికారులను కోరారు.

యీ కళాశాలయందు సుమారు 160 మంది దాకా విద్యార్థులున్నారనీ, వీరు పరీక్షలు వ్రాయాలంటే సుమారు 25 కి.మీ. దూరానగల అనంతపురం వెళ్ళాల్సి వస్తున్నదని, వీటికి తోడు శింగనమల నుండి సరైన బస్సు సౌకర్యాలు లేవనీ విద్యార్థులు వాపోయన్నారు.

అందుచల్ల, ప్రభుత్వం మరియు విద్యాశాఖాధికారులు యీ విషయమై పరిశీలించి, విద్యార్థుల సౌకర్యార్థం "శింగనమల" లోనే పరీక్షాకేంద్రం వెంటనే ఏర్పాటు చేయాలని, తమ పిల్లలకు సౌకర్యం కల్గించాలని విద్యార్థుల తల్లి దండ్రులు కోరుతున్నారు. (కం)

రాష్ట్రంలో 5వందల ఆరోగ్య కేంద్రాలు

కరీంనగర్, ఫిబ్రవరి 15: రాష్ట్రములో 5 వందల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను మండలానికొక్కటిచొప్పున ఏర్పాటుచేయనున్నట్లు వైద్య ఆరోగ్య శాఖ మంత్రి శ్రీ దగ్గుబాటి వెంకటేశ్వరరావు తెలిపారు. కరీంనగర్ జిల్లా భీమదేవరపల్లి మండలం వంగర గ్రామంలో 22 లక్షల వ్యయంతో నిర్మించిన 30 పడకల ఆస్పత్రికి ప్రారంభోత్సవం చేసిన అనంతరం ఏర్పాటైన బహిరంగ సభలో ఆయన ప్రసంగించారు.

కరీంనగర్ జిల్లాలో 24 ఆరోగ్య కేంద్రాలు వచ్చే ఏడాదిలోగా ప్రారంభించడము జరుగుతుందని ఆయన తెలిపారు. కాంగ్రెసు ప్రభుత్వం 40 ఏళ్ళ కాలంలో చేయలేని అనేక కార్యక్రమాలను తెలుగుదేశం ప్రభుత్వం గత అయిదేళ్ళ కాలంలో చేసిందని చెబుతూ, ప్రభుత్వం చేపట్టిన వివిధ అభివృద్ధి పథకాల గురించి వివరించారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 300 డాక్టర్ల పోస్టులను వెంటనే భర్తీ చేస్తామని కొత్తగా వియమించే వారిని ఈ ఆస్పత్రికి పంపుతామని ఆయన తెలిపారు.

ప్రభుత్వం ఏటా పంటేమ పథకాల కోసం రు.489 కోట్లను బడ్జెట్ చేస్తున్నదని కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన రాష్ట్ర గృహ నిర్మాణ శాఖామంత్రి శ్రీ జి. రాజేశం గౌడ్ అన్నారు. రాష్ట్రప్రభుత్వ పత్రికలు శాఖ మంత్రి శ్రీ యం. దామోదరరెడ్డి, రాష్ట్ర శాసన సభ్యులు శ్రీ డి. శ్రీనివాసరావు, పెద్దపల్లి పార్లమెంటుసభ్యులు శ్రీ గొట్టిముక్కల భూపతి, స్థానిక శాసనసభ్యులు శ్రీ డి. వెంకటరావు, మేయర్ శాసన సభ్యులు శ్రీ మాలం మల్లేశం. ఇడి.పి.పి ఉపకార్యదర్శి శ్రీ ఎమ్. మధుసూదన్‌రెడ్డి పాల్గొన్న ఈ సభకు కరీంనగర్ జిల్లా ప్రజాపరిషత్ అధ్యక్షులు శ్రీ నుద్దాల దేవయ్య అధ్యక్షత వహించారు. (కం)

అప్రెంటిస్‌లను అడుకోండి

కరీంనగర్, ఫిబ్రవరి 15 : వృత్తి విద్యాకోర్సులు పూర్తి చేసి అప్రెంటిస్‌షిప్ చేస్తున్న విద్యార్థులు జిల్లాలో వేల సంఖ్యలో ఉన్నప్పటికీ వారికి ఉద్యోగాలు లభించక నిరాశా, నిస్పృహలకు గురవుతున్నారని ఎ. పి. యస్. ఆర్. టి. సి. అప్రెంటిస్ యూనియన్ కరీంనగర్ జిల్లా శాఖ ప్రధాన కార్యదర్శి శ్రీ ముదారి రామరాజు ఒక ప్రకటనలో తెలిపారు.

వృత్తివిద్య కోర్సులకు ప్రాధాన్యం ఇవ్వడం జరుగుతుందని నాయకులు వాగ్దానాలేతప్ప వాటిని అవరణలో చూపడం లేదని ఆయన విమర్శించారు. అప్రెంటిస్‌షిప్ పూర్తిచేసిన అభ్యర్థులను కనీసం క్యాజువల్ వర్కర్లుగానైనా నియమించుకోక పోవడం ఒక పేళ క్యాజువల్‌గా నియమించిన అయిదు సంవత్సరముల అనుభవం తర్వాత కూడా వారు ప్రత్యేక బస్సులు నడుపనున్నా రెగ్యులైజ్ చేయకపోవడం పట్లఆయన ఆశ్చర్యం వ్యక్తంచేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం అప్రెంటిస్‌లపట్ల శ్రద్ధ వహించి వారికి ఉద్యోగాలు కల్పించాలని శ్రీ రామరాజు ఈ ప్రకటనలో కోరారు. (కం)

లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలు

యాదగిరిగుట్ట, ఫిబ్రవరి 15: నల్లగొండ జిల్లా యాదగిరి గుట్ట దేవస్థానంలోని శ్రీ యాదగిరి లక్ష్మీ నరసింహస్వామిబ్రహ్మోత్సవాలు ఈనెల 19 నుండి29వరకు వైభవంగాజరుగుతాయి. బ్రహ్మోత్సవాలలో శ్రీ స్వామివారి కళ్యాణం 26న, రథోత్సవం 27న జరుగుతాయని అయన కార్యనిర్వహణాధికారి శ్రీ టి. వి. సుబ్బారావు ఒక ప్రకటనలో తెలిపారు.

పదకొండు రోజులపాటు జరిగే ఈ ఉత్సవాలలో 24 నుండి 28 వరకు, ప్రముఖ పండిత విద్వాంసులచే ధార్మిక, సాహిత్య, సంగీత సభలు నిర్వహించనున్నట్లు శ్రీ సుబ్బారావు తెలిపారు.

రాష్ట్రంలోని నల్లగొండ, మెదక్ హైదరాబాద్, కరీంనగర్, ఖమ్మం, వరంగల్ జిల్లాలనుండి ప్రజలు అత్యధికంగా బ్రహ్మోత్సవాలలో పాల్గొంటారని, బ్రహ్మోత్సవాల సందర్భంగా ఆర్టిసి అధికారులు ప్రత్యేక బస్సులు నడుపనున్నారని ఆయన ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

గుత్తిలో మండల ప్రజాపరిషత్ ఆధ్వర్యంలో జరిగిన అమరవీరుల సంస్మరణ సభలో మండలాధ్యక్షుడు శ్రీ ఎ. వెంకట రాముడు ప్రసంగిస్తున్న దృశ్యం.

మణిరత్నం దర్శకత్వంలో "అగ్నినక్షత్రం"

ప్రముఖ దర్శకుడు మణిరత్నంకు "మౌనరాగం" చిత్రం జాతీయస్థాయిలో పేరుప్రఖ్యాతులు తెచ్చిపెట్టింది. కమల్ హాసన్ నటించి, ఆయన దర్శకత్వంలో ఇటీవల విడుదలయిన "నాయకుడు"

సినిమా వార్తలు

చిత్రం మణిరత్నం ప్రతిభాసంపత్తిని అంతర్జాతీయ స్థాయికి పెంచింది.

దర్శక మణిరత్నం అందిస్తున్న చిత్రం "అగ్నినక్షత్రం". మద్రాసులోని కొన్ని ముఖ్యమైన థియేటర్స్‌లో ఈ చిత్రానికి సందర్శించిన పోటోకార్డులు వెట్టాడు. సినిమా విడుదలకాకముందే ప్రేక్షకుల దృష్టి రాయే "అగ్నినక్షత్రం" పోటోకార్డులపై పుండడం గమనార్హం.

కార్తీక్, అమల, ప్రియ, నిరోషా ముఖ్యపాత్రల్ని పోషిస్తున్న "అగ్నినక్షత్రం" చిత్రాన్ని తెలుగులోకి అనువదించే ప్రయత్నం "హేమ్రిక" నిర్మాత సి.యల్. నరసారెడ్డి, "రక్తి వరికి చేదు" నిర్మాత పి.సి. ప్రసాద్ చేశారు. రాజశ్రీ మాటలు - పాటలు వ్రాస్తున్న ఈ చిత్రంలో మొత్తం 6 పాటలున్నాయి. ఇళయరాజా సంగీత దర్శకత్వంలో ఆ పాటలన్నీ తమిళ దేశమంతటా బాగా పాపులర్ అయ్యాయి.

మార్చి 6న ఈ చిత్రానికి రికార్డింగ్ ముహూర్తం జరిపి త్వరలో తెలుగు పాటల్నికూడా విడుదల చేస్తున్నట్టు నిర్మాతలు సి.యల్. నరసారెడ్డి, పి.సి. ప్రసాద్ తెలిపారు.

— కె. ఉమామహేశ్వరరావు

కర్నూలు పట్టణ నీటిసరఫరాకు 123 లక్షలు

కర్నూలు, ఫిబ్రవరి 15 : కర్నూలు పట్టణంలో మంచినీటి ఎద్దడి నివారణకు ఒక బృహత్ పథకం తయారుచేస్తున్నామని, ఇందుకోసం రు. 123 లక్షలు ఖర్చుచేస్తున్నామని కర్నూలు పురపాలక సంఘం అధ్యక్షులు శ్రీ యం. సుధాకరబాబు ఇక్కడ విలేకర్ల సమావేశంలో తెలియజేశారు.

రు. 50 లక్షల ఖర్చుతో పట్టణంలోని శ్రీ వెంకటరమణ కాలనీలో నిర్మిస్తున్న సిల్టర్‌బెడ్ల నిర్మాణం పూర్తి కావచ్చిందని ఇందువలన అదనంగా పట్టణంలో ప్రస్తుతం ఉన్న 30 లక్షల గ్యాలన్లతో కలిపి మొత్తం 65 లక్షల గ్యాలన్లనీరు సరఫరా కాగలదని ఆయన తెలిపారు. కర్నూలు పట్టణ జనాభాలెండు స్వర లక్షలు. పగటున ప్రతిదినంఒక్కొక్కరికి 25 గ్యాలన్ల నీటిచొప్పున ఇవ్వవచ్చని శ్రీ సుధాకర బాబు పేర్కొన్నారు. రు. 50 లక్షలతో, మునిసిపాలిటీ రు.40 లక్షలు ఇచ్చిందని తత్ఫలితమ్గా రు10 లక్షలు మాస్టర్ ప్లాన్ నిధులనుండి బడ్జు చేస్తున్నామని తెలిపారు. ఫిల్టర్ బెడ్స్ డిసెంబర్ 87కల్లా పని చేస్తాయని అధికారులు తెలియజేశారని అయితే ఫిబ్రవరి మాసం వచ్చినా ఇంకా పూర్తి కాలేదని, ప్రస్తుతం అధికారులు ఏప్రిల్ చివరి వారం లోపు ప్రారంభోత్సవం చేస్తారని శ్రీ సుధాకరబాబు పేర్కొన్నారు.

పై పథకం కాక మరో రు. 50 లక్షలు మాస్టర్‌ప్లాన్ తయారుచేశామని, ఈ పథకం ద్వారా పట్టణంలోని నరసింగరావుపేట, కొత్తపేట రైల్వేస్టేషన్ ప్రక్కన అనంగా మరో రిజర్వాయరు నిర్మాణం, జోహరాపురం వద్ద రు. 13లక్షలు బడ్జు చేసి మరో పథకం రచించి మాస్టర్ ప్లాన్ తయారు చేశామని జోహరాపురం వద్ద నిర్మాణంలో ఉందని తత్ఫలితమ్గా పథకాలు త్వరలో చేపట్టుతామని చైర్మన్ వ్యక్తంచేశారు.

ఓవర్‌హెడ్ ట్యాంక్‌లు ఎ. క్యాంపు, వెంకట్రమణ కాలనీ, పాత బస్టాండ్ వద్ద నిర్మాణం పూర్తి చేశామని వీటి నిర్మాణానికి రు.21లక్షలు బడ్జు చేశామని శ్రీ సుధాకరబాబు పేర్కొన్నారు. పై పథకాలు పూర్తిఅయితే కర్నూలు పట్టణంలో నీటికొరత ఉండదని, వేసవి కాలంలో కూడా నీరు పుష్కలంగా లభించగలదని ఆయన అన్నారు.

ఫిల్టర్‌బెడ్స్ నిర్మాణం పూర్తిగా తమ మునిసిపాలిటీ నిధులతో నిర్మిస్తున్నారని, పైకార్యక్రమాలను ప్రజారోగ్య శాఖ వారుచేపట్టారని అయితే వీటినిర్మాణంలో చాలా ఆలస్యం చేస్తున్నారని వారు వ్యక్తంచేశారు. ప్రభుత్వం ఈ విషయంలోపొరపాటుచేస్తున్నదని, తమమునిసిపాలిటీనుండి పూర్తినిధులుకేటాయించినా, పెండర్లు పిలవడం, పనులు చేపట్టడం మాత్రం పబ్లిక్ హెల్త్ ఇంజనీరింగ్ విభాగం చేపట్టుచున్నదని, తమ మునిసిపాలిటీలోనే నిపుణులైన ఇంజనీరింగు అధికారులుండగా ప్రజారోగ్య శాఖ ఎందుకుపై కార్యక్రమాలు చేపట్టుచున్నదో అర్థం కావడంలేదని, ఈ విషయమై అనేక పర్యాయాలు తాను పురపాలక శాఖ కార్యదర్శి, డైరెక్టరుగార్లకు నివేదించానని, తమ మునిసిపాలిటీ నిధులు వెచ్చిస్తే తామే నీటిపనులు పూర్తి చేసే అధికారం ఇవ్వాలని కోరామని అయితే తమ సలహా ఇంతవరకు కార్యరూపం దాల్చలేదని శ్రీ సుధాకరబాబు ఆవేదన వెలిబుచ్చారు.

సుంకేసుల అనకట్ట వద్ద నుండి కర్నూలు పట్టణానికి గొట్టాల ద్వారా మంచినీటి సరఫరా విషయంలో ఇంత వరకు సర్వే కార్యక్రమం పూర్తిఅయిందని ప్లాన్లు తయారు చేస్తున్నామని చైర్మన్ పేర్కొన్నాడు. ఈ పథకం సంబాడు చేయాలని కామముఖ్యమంత్రి శ్రీ యన్టీ రామారావు ఫిబ్రవరి 18న కర్నూలు పర్యటన సందర్భాన మెమొరాండం అందజేస్తామని శ్రీ బాబు అన్నారు. చైర్మన్ వెంట మునిసిపల్ వీస్ ఇంజనీర్ శ్రీ సి. శేషారెడ్డి, శ్రీ జి. మహేశ్వరరావు, ప్రజారోగ్యశాఖ ఇ. ఇ. శ్రీ కృష్ణమూర్తి ఉన్నారు. (వి)



గాంధీ వర్ధంతి సందర్భంగా స్వాతంత్ర్య సమరయోధుడు శ్రీ యల్. నాగేంద్రరావు మహాత్ముని పటానికి పూలమాల వేసి జ్యోతిని వెలిగిస్తున్న దృశ్యం. గుత్తి శాసన సభ్యుడు శ్రీ యన్. గాది లింగప్ప, మండలాధ్యక్షుడు శ్రీ ఎ. వెంకటరాముడు, మండల విద్యా శాఖాధికారి శ్రీ షేక్ దరియా హుసేన్, కాంగ్రెసు కార్యకర్త శ్రీ బండి బాదప్ప, అనంత సాహితీ సంస్థ కార్యదర్శి శ్రీ బత్తుల వెంకట రామిరెడ్డి చిత్రంలో వున్నారు.

విశ్వనాథ విజయము: సంపత్

(శంభ వరం రాఘవాచార్యులు) క్రౌన్ 16+224 పుటలు. వెల రూ.25/- ప్రత్యులకు నవోదయా పబ్లిషర్స్. ఏలూరురోడ్, విజయవాడ.

ఆధునిక సాహితీ లోకానికి ఒక కండగల పద్యం ప్రసాదించిన కవిగా సుపరిచయులే "సంపత్" గారు. వారి కీర్తి పతాకకు చిహ్నమైన ఈ పద్యకావ్యం అచ్చులో చూడకానే భాగ్యం వారికి కలంగకపోయినా, వారి మిత్రులు శ్రీ ఆర్.యస్. సుదర్శనం గారి ప్రోత్సాహంతో ఇప్పటికైనా ప్రకటింపబడడం ముదావహం.

ఈ కావ్యేతి వృత్తం 16వ శతాబ్దానాటిది. చోళనాథుని పైకి శ్రీ కృష్ణదేవరాయలు నాగమనాయుణ్ణి పంపించడం, విజయాన్ని పొందిన నాగమనాయుడు స్వార్థ బుద్ధితో తాను రాజైనట్లు ప్రకటించడం, అతడి కొడుకు విశ్వనాథనాయుడుకు తండ్రిని బందీగా రాయలు తెప్పించడం: ప్రతిఫలంగా పాండ్యదేశాధీశునిగా గౌరవింపబడడం అనే ఈ ప్రసిద్ధగాథను ప్రస్థాన, నిగ్రహ, విక్రమ, అనుగ్రహ, అభిషేక ఖండాలుగా "సంపత్"గారు తీర్చిదిద్దారు. నాలుగు శతాబ్దాల క్రిందటి కథలో పాటు అనాటి తెలుగు పలుకుబడి, పద్యరచనా ధోరణి, పద ప్రయోగవైశిష్ట్యం, అలంకార ప్రాచుర్యం, వర్ణన నైపుణ్యం, శైలీ విన్యాసం-ఇత్యాది విశిష్ట లక్షణాలన్నీ పుణికి పుచ్చుకున్నాడు వీరు. కాబట్టి ప్రాచీనతను సంపూర్ణంగా సంతరించుకున్న ఒక ఆధునిక కావ్యం ఇది.

ఈ కావ్యం చదువుతున్నంతసేపూ అనాటి "భువన విజయం", దానిమధ్య ఆసీనుడైన సాహితీ సమరాంగణ చక్రవర్తి సాక్షాత్కరిస్తాడు. ఒక చక్కని చిక్కని విరసానుభూతి అనుభవైక వేద్యమవుతుంది. ఏ పుటతెరిచినా, ఏ ఘట్టంలో ఏ పద్యం ఎత్తుకున్నా "సంపత్" గారి శిల్పదృష్టి, శయ్యా సౌభాగ్యం ప్రస్ఫుటంగా ద్యోతకమవుతాయి. ఉదా:- "ఇచ్చింపేము సీవరుగునెల్ల బంబ్రులు నింకనీవు పోవచ్చును.. (పు7)ఇత్యాది పలుకుబడి తిక్కనను గుర్తుచేస్తుంది. "పరితం బాపుక కేశపాశములో ప్రాప్తాక్షి మాంధ్యమ్ములో, వలిత త్వప్రస్ఫ విలింగి గల్లమ్ష లంతో... (పు133)ఇత్యాది ఎత్తుగడలు పోతనను తలపిస్తాయి. "ఎదురింప నెటువోలు యెటువచ్చునోయంచు వృద్ధిక్షయ స్థానవృత్తులెఱిగి..."(పు47)లాంటి సీసపద్యాల పోకడ శ్రీనాథుని జ్ఞప్తికి తెస్తుంది. "స్వారాజ్య ప్రమదాపురంధర ధనుర్వర్ధాత్మలోన్మీలిత వైర్గీతయశః ప్రబంధ..."(పు155)" నిరాఘటగాటీవి నిర్వర్తన్ నాటోపరేఖ వరాటీ భవదైన్య కోటి" (పు156) "పురుష్క ముష్కర ప్రవీర దుష్కర ప్రమాపణా" (పు156) ఇత్యాదులు ప్రబంధకవులను ప్రత్యక్ష మొనరుస్తాయి.

అంతేకాదు "అదృష్టము వందు" గోరలోవుదాని గొడ్డట పేయుట దిగిన గాని లోన తెలియ దెవ్వరిత్తైన, నక్కవుట్టి నాల్గు నాళ్ళయి నదో లేదో" ఇత్యాది సామెతల, అమెతలు, జాతీయ పదసంపద ఈ కావ్యానికి సహజంగా ఉన్న అలంకారాలు.

ఈ వీరరస ప్రధాన కావ్యేతి వృత్తం "అభిషేకఖండం"లో శృంగారాన్ని అంగంగా చేయడం ఒక విశేషమైతే విరూపాక్ష స్వామికి చేయించిన క్షీరాభిషేకంతో సమాప్తికావడం మరో విశేషం.

ఈ కావ్యానికి విమర్శకా గ్రేసరులు శ్రీ మల్లంపల్లిశరభయ్యగారి "ప్రవేశం" ఒక "హైలైట్." ఈ "విశ్వనాథ విజయం"తో "సంపత్క"వి జయ పతాక సాహితీలోకంలో అజరామరం అనడం అతిశయోక్తికాదు. త్వరలో వారి అముద్రిత ఖండికలుకూడా వెలుగుచూడాలని ఆశిద్దాం.

—డా॥ శివలెంక ప్రకాశరావు

శ్రీమద్రామాయణము - సమాలోచనము

(శ్రీమద్రామాయణ పదన్యసనందరి ప్రముఖుల ఉపన్యాసములు) ప్రముఖులు శ్రీ వి. సుబ్బారావు-ప్రిన్సిపాల్ టి.జె.వి, ఎస్. కాలేజి గుంటూరు - అని వ్రాయాలి: అనుకుంటాను.

వెల తెలువ లేదు.

శ్రీ తెల్లకుల జాలయ్య, పోరిశెట్టి సోమసుందరం కళాశాలలో ఆచార్య శ్రీ బొడ్డు పల్లి పురుషోత్తమగారు సభాధ్యక్షులుగా జరిపిన "సదస్సు" లో డా॥ మల్లాది గోపాలకృష్ణశర్మ, డా॥ చిలుకూరి సుబ్రహ్మణ్యశాస్త్రి, ఆచార్య దివాకర్ల వేంకటావధాని, డా॥ పుల్లెల శ్రీరామచంద్రుడు, శ్రీమతి కె.వి. రంగనాయకి, డా॥ కొత్తపల్లి ఘనశ్యామం ప్రసాదరావు, శ్రీ ఏలూరు పాటి అనంతరామయ్య - రామాయణ వైశిష్ట్యమును వివిధ రంగములలో సప్రమాణంగా వివరించి దాషించిన విషయ రత్నమాలిక ఇది. "రామాయణములో శ్రీరాముకు గల స్థానము"ను గూర్చి శ్రీమతి రంగనాయకి పలికిన ది నిష్పాక్షికమూ నిర్వివాదమూ.

అనంత రామయ్యగారి వ్యాస విషయం నేటి పాఠకులు పాలకులూ నిధానముగా చదివి అర్థం చేసుకుని ఆచరించదగిన రీతికి ప్రవచనాదర్శం. "అన్న దమ్ముల సంబంధం" గురించి లక్ష్మణునిపై రామునకు గల అంతర్యం వివరించి దాషించిన విషయ రత్నమాలిక ఇది. "రామాయణములో శ్రీరాముకు గల స్థానము"ను గూర్చి శ్రీమతి రంగనాయకి పలికిన ది నిష్పాక్షికమూ నిర్వివాదమూ.

అనంత రామయ్యగారి వ్యాస విషయం నేటి పాఠకులు పాలకులూ నిధానముగా చదివి అర్థం చేసుకుని ఆచరించదగిన రీతికి ప్రవచనాదర్శం. "అన్న దమ్ముల సంబంధం" గురించి లక్ష్మణునిపై రామునకు గల అంతర్యం

జ్యోతిష స్వయంబోధిని

రచన : శ్రీ వోలేటి రామనాథశాస్త్రి.

చంద్రకళా జ్యోతిషాలయం, పురిటిపెంట గజపతి నగరం తాలూకా, విజయనగరం జిల్లా.

వెల : రూ. 10/-

శాస్త్ర పరిచయ ప్రకరణము, గ్రహ విజ్ఞాన ప్రకరణము, జాతక విషయ ప్రకరణము, సంఖ్యాశాస్త్ర విజ్ఞానము, వాస్తు విషయ దర్పణము- అని అయిదు అధ్యాయాలలో జ్యోతిశాస్త్రానికి సంబంధించిన విషయాలు దీనిలో ఉన్నాయి. లగ్నాలు, గ్రహాలు, గ్రహ దశలు, అంతర్దశలు, జాతకం వేసే పద్ధతి, గోచార ఫలితం తెలుసుకునే తీరు- అలాగే ముహూర్తాలు, అంతెల ఫలితాలూ కాస్త విదానంగా కూర్చుని చదివి తెలుసుకోవచ్చు.

గ్రహబలం చాలనపుడు అయా గ్రహాలకు సంబంధించిన స్తోత్రాలూ, జపించవలసే మంత్రాలున్నాయి. ఇల్లు కట్టదలచిన వారికి తెలుసుకోవలసే విషయం ఉంది.

గురువు సహాయం అక్కర లేక ఎవరంతట వారు స్వయంగా జ్యోతిష విద్యను నేర్చుకొనుటకు అనువుగా ఉండేట్లు వ్రాసిన గ్రంథం.

యామిజాల పద్మనాభస్వామి

ఆదాయం పన్ను - భారత ప్రభుత్వ చట్టం

రచయిత: శ్రీ జయంతి కృష్ణమూర్తి, ఎమ్మే.బి.యల్, రిటైర్డు ఇన్‌కంటాక్స్ కమిషనర్, హైదరాబాద్, ప్రచురణ: తెలుగు అకాడమీ, హైదరాబాద్, వెల: రూ. 3లు, పేజీలు : 101

ఈ ప

3 నెలలుగా జీతాలు లేని ఉపాధ్యాయులు

పెద్దాపురం, ఫిబ్రవరి 15 : స్థానిక పురపాలకసంఘ పరిధిలోని పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు గత మూడు నెలల నుండి జీతాలు ఇవ్వనందున అనేక ఇబ్బందులకు లోనవుతున్నారు.

ఈ విధంగా పనిచేస్తున్న 64 మంది ఉపాధ్యాయులకు వెంటనే జీతాలు ఇవ్వాలని, గ్రాంటురానిఎడల ఇతర నిధులనుండి చెల్లించాలని ఉపాధ్యాయ సంఘ అధ్యక్షి, కార్యదర్శులు శ్రీ ఎం. సత్యనారాయణ, శ్రీ బసవరాజు కోరారు.

పురపాలకసంఘ పనివారి సమ్మె

సాత్వికాత్మకంగా జరుగుతున్న పురపాలక పందాయితీ పనివారం నిరవధిక సమ్మెలోభాగంగా పెద్దాపురం పురపాలక సంఘంలోని 80 మంది కార్మికులు పనులకు హాజరుకాకుండా నిరసనప్రదర్శన జరిపారు.

117 జి.వో ప్రకారం ప్రమోషన్ గ్రేడ్ స్కేలు వర్తింపచేయాలని, 488 జి.వో ప్రకారం పెన్షన్‌మంజూరుచేయాలని, తమ కోర్కెలసాధనకోసం ప్రజాసంఘాలు, నాయకులు మద్దతునివ్వాలని, వారు కోరుతున్నారు.

అంజనేయస్వామికి లక్ష తులసిదళ పూజ

స్థానిక ఆంజనేయస్వామిఆలయంలో లక్ష తులసిదళ పూజ జరిగింది. శ్రీ వచ్చి పులను భాస్కరరావు నాయకత్వంలో ఆంజనేయ భక్త బృందంవారు వేద పండితులచే ఈ కార్యక్రమం జరిపించారు.

ఉపాధ్యాయుల సమావేశం

పెద్దాపురం మండల ఉపాధ్యాయుల సంఘ సమావేశం శ్రీ టి. వి. సుబ్బారెడ్డి అధ్యక్షతన జరిగింది.

370,466 జి.వో. లను వెంటనే ఉపసంహరించాలని, తమ న్యాయమైన కోర్కెలను పరిష్కరించాలని సమావేశం ఏకగ్రీవంగా కోరింది. మండలానికి ప్యాప్టో కన్వీనరుగా శ్రీ సిక్కిన భద్రరావు ఏకగ్రీవంగా ఎన్నికైనారు. (నవా)

మార్కాపురంలో విద్యార్థుల తరగతుల బహిష్కరణ

మార్కాపురం, ఫిబ్రవరి 15 : మార్కాపురం పట్టణంలోని శ్రీవాసవీ కన్యకాపరమేశ్వరీ డిగ్రీ కళాశాల, జిల్లా ప్రజాపరిషత్ వారి జూనియర్ కళాశాల, ఉన్నత పాఠశాల మరియు ఎ. వి యం. పాఠశాల విద్యార్థులు బుధవారంనాడు తరగతులను బహిష్కరించారు. ప్రకాశం జిల్లాను కడప ప్రాంతంగా ప్రకటించి ఫీజులను ప్రభుత్వం రద్దు చేసిన కళాశాలవారు ఫీజులు చెల్లించ మంటూ విద్యార్థులను ఒత్తిడి చేస్తున్నారని, ఫీజుల రద్దు జి.వో. వెంటనే అన్ని విద్యాసంస్థలకు పంపాలని, మార్కాపురంలో ఎంప్లాయ్‌మెంటు ఎక్స్ఛేంజ్ ఉపకేంద్రాన్ని వెంటనే నెలకొల్పాలని, హాస్టలు విద్యార్థుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని కోరుతూ, పట్టణ పౌరులు నినాదాలు చేస్తూ ఆర్.డి.వో.కు ఒక వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఏ ఐ యస్.యస్. అధ్యక్షులు శ్రీ సాహెబ్, ఉపాధ్యక్షులు శ్రీ యలమందారెడ్డి, శ్రీ వెంకటేశ్వర్లు నాయకత్వం వహించారు.

సైకిల్ ర్యాలీ

మార్కాపురంలో ఎంప్లాయిమెంటు ఎక్స్ఛేంజ్ ఉప కేంద్రాన్ని స్థాపించాలని కోరుతూ వివిధ ప్రాంతాల ఏ. ఐ. ఎస్. ఎస్. కార్యకర్తలు సైకిల్ ర్యాలీ నిర్వహించారు.

మార్కాపురంలో 100 పడకల ఆసుపత్రికి విజ్ఞప్తి

మార్కాపురం, ఫిబ్రవరి 15 : మార్కాపురం పట్టణంలోని మువ్వలు పడకల వైద్యశాలను నూరు పడకల వైద్యశాలగా అభివృద్ధిచేస్తూ వైద్యశాలకు వలసిన మందులు, పరికరాలు సమకూర్చవలసిందిగా పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు శ్రీ చల్లంచెర్ల చెంచయ్య రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖా మంత్రి డా॥ దగ్గుబాటి వెంకటేశ్వరరావును కోరినట్లు తెలిపారు.

మార్కాపురం పట్టణంలో 50 వేల జనాభా నివసిస్తున్నారని మార్కాపురం రెండవశ్రేణి మున్సిపాలిటీగాను, టెలివిజ్యా డివిజన్ కేంద్రం గాను వున్నందున వలస గ్రామాలను చెందిన సుమారు అయిదువేలమంది ప్రజలు రాకపోకలు జరుపుతున్నారని ప్రజలతరఫున బాబులో వైద్యశాల వున్నా తగినమందులు లేక పోవడంలో రోగులు పలు యిబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ముప్పై పడకల వైద్యశాల నూరు పడకల వైద్యశాలగా అభివృద్ధి పట్టణానికి నూతనశోభను కలుగజేయగలదని ఆయన అన్నారు

నూరు పడకల వైద్యశాల నిర్మాణానికి వైద్య అధికారులు స్థలం కొరకు సర్వే చేయడం జరిగిందని, నూరు పడకల వైద్యశాలను మంజూరు చేస్తూ భవన నిర్మాణానికి తగు నిధులు మంజూరు చెయ్యవలసిందిగా మంత్రిని తాను కోరినట్లు పరిశీలించగలమని ఆయన హామీ యిచ్చారని శ్రీ చెంచయ్య చెప్పారు.

పట్టణంలోని పంకం ప్యాక్టరీలో పనిచేసే సుమారు పదివేలమంది కార్మికులు కొరకు టి.వి. కానిటోరియం నెలకొల్పాలని తాను కోరినట్లు ఆయన చెప్పారు. (నవా)

పొల్లకొలాని గ్రామంపై గిరిజనుల దాడి

కొత్తూరు, ఫిబ్రవరి 15 : సీతంపేట మండలం టిటుకపాలు గ్రామం గిరిజనుడు ఆరికి కుక్కు (30) అనేవ్యక్తి పొల్లకొలాని సమీపంలో సైకిలు ప్రమాదంలో మరణించాడు.

కాని ఆరికికుక్కు ప్రమాదంలో మరణించలేదని, ఎవరో హత్యచేశారనే అనుమానంతో ముడించిన వ్యక్తికి సంబంధించిన గిరిజనులు పొల్లకొలానిపై దాడిచేసి గ్రామస్తుల అపురు, మేకలను తోలుకొనిపోయారు. (నవా)

శ్రీ దామోదరం సంజీవయ్య జయంతి సందర్భంగా ఆదివారంనాడు హైదరాబాద్‌లో జరిగిన ఒక సమావేశంలో వక్తలు ప్రముఖులు నివాళులర్పించారు.

వచ్చే ఏడాది రాజమండ్రిలో రాష్ట్ర సమాచార కేంద్రం

రాజమండ్రి, ఫిబ్రవరి 15 : రాజమండ్రిలో వచ్చే ఆర్థిక సంవత్సరంలో రాష్ట్రసమాచార కేంద్రాన్ని ప్రారంభిస్తామని, సమాచారశాఖ మంత్రి శ్రీ డి. వీరభద్రరావు తెలియజేశారు. ఫోను, టెలివిజన్, టెలిప్రింటర్, వ్యాన్లువంటివన్ని సౌకర్యాలు కల్పిస్తామని, ఆయన హామీ ఇచ్చారు

పౌరసంబంధాల విభాగాన్ని అభివృద్ధి చేయడానికి, వివిధవర్గాల ప్రజల అభిప్రాయాలను సేకరించేందుకు, జిల్లా స్థాయిలో సదస్సులను నిర్వహిస్తామని ఆయన చెప్పారు

మొదటి సదస్సును విశాఖపట్నంలో ఈ నెలలోనే నిర్వహిస్తారని అన్నారు

విలేఖరులు, పత్రికావార్తినిధుల సంక్షేమానికి, సమాచారశాఖ, వర్కింగ్ జర్నలిస్టుల యూనియన్ సంయుక్తంగా గోదావరి పట్నంలో ఈనెల 27,28 తేదీలలో శిక్షణాతరగతులను నిర్వహిస్తాయనిఆయన తెలిపారు. ఈ కార్యక్రమాలలో పాల్గొనడానికి ప్రముఖ విలేఖరులు, సంపాదకులను ఆహ్వానించామని ఆయన తెలిపారు.

వచ్చే ఏప్రిల్ నుండి మనరాష్ట్ర సంస్కృతి అభివృద్ధి కార్యక్రమాలను వివరిస్తూ, ముఖ్యపట్టణాల్లో జిల్లాకేంద్రాలలోనూ కార్యక్రమాలను నిర్వహిస్తామని ఆయనతెలిపారు "ఇది పోరనభాగవతం" అనే కొత్త తెలుగు నాటకం తాను వ్రాసినట్లు ఆయన తెలిపారు.

ప్రముఖ నటులు, ఈ నాటకాన్ని అన్ని ముఖ్య పట్టణాల్లోను ప్రదర్శిస్తారని చెప్పారు. (వి)

ఆసియాలోనే 'ఎయిడ్స్' తక్కువ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 15 : ఆసియా ఖండంలో ఎయిడ్స్ వ్యాధి తక్కువగా వుందని ప్రపంచ ఆరోగ్య సంస్థకు అందిన సమాచారాన్నిబట్టి తెలుస్తోంది.

ఆసియాలోని 19 దేశాలు 224 ఎయిడ్స్‌వ్యాధికేసులను ప్రపంచఆరోగ్య సంస్థకు తెలియచేశాయి.

ఆస్ట్రేలియా, న్యూజిలాండ్ వగైరా ప్రాంత దేశాలలో 742 ఎయిడ్స్ కేసులను గుర్తించారు.

"ఎయిడ్స్"లో అగ్రస్థానం అమెరికాదే. 1984లో తొలిసారిగా ఎయిడ్స్‌ను అమెరికాలోనే గుర్తించారు. అమెరికాలో ప్రస్తుతం 48139మంది ఎయిడ్స్ రోగులున్నారు మిగిలిన అమెరికా ఖండంలోని 41 దేశాలలో 7215 ఎయిడ్స్ కేసులను గుర్తించారు

హడ్డు బంగిలో ఉచిత వైద్య కేంద్రం

కొత్తూరు, ఫిబ్రవరి 15 : సీతంపేట మండలం హడ్డుబంగిలో జనచేతన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉచిత వైద్య కేంద్రాన్ని ఎ. పి. ఓ. శ్రీ వెంకటేశ్వరరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సభకు శ్రీ నిమ్మక తెల్లన్న అధ్యక్షత వహించారు.

ఈ కేంద్రంలో వారానికి ఒకరోజు డాక్టరు పి.ఎస్. ప్రభాకరరావు వైద్య చికిత్స చేస్తారు. (నవా)

ఆకాశవాణి విజయవాడ

ఫిబ్రవరి 16వతేదీకార్యక్రమాలు

ఉదయం :
6.10 భక్తిరంజని
7.00 సూక్తిసుధ
7.30 సరస విహారిణి
8.30 శ్రీ పెడపాటి వేక్ అప్ అప్డేట్, శ్రీ దిన్న అప్డేట్ : నాదస్వరం

మధ్యాహ్నం :
12.05 శ్రీ దుణాల్లా : గాత్రకచేరి
12.40 కార్మికుల కార్యక్రమం
1.30 పదిశాలాలి

సాయంత్రం :
5.30 యువవాణి
6.26 పల్లెసీమలు
7.15 పంటసీమలు
7.45 శ్రీ ఏ కుమారి కెట్టి : అరిత సంగీతం
8.00 "ఓశ్రీ దేవరా" నాటిక
9.15 హిందీపాఠ
10.00 శ్రీ కె. సుబ్బలక్ష్మి సత్యానంద్ : వీణ

టెలివిజన్ కార్యక్రమాలు

నేడు టి.వి.లో

అమర్ ఎలక్ట్రానిక్స్ గుడివాడ

హైదరాబాద్
16-2-1988

ఉదయం :
7.30 ఉదయం ప్రభాతం
9.00 కెరియర్స్
12.45 యు జి. సి. కార్యక్రమాలు

సాయంత్రం :
4.00 యు జి.సి. కార్యక్రమాలు
5.00 శివరాత్రిపై ప్రత్యేక కార్యక్రమం
5.50 ప్రధాని రాజీవ్‌గాంధీ ఆంధ్రదేశ్ పర్యటనపై నివేదిక
6.40 పి. వి. చంద్రమౌళి చే భక్తి సంగీతం
6.50 వయోజన విద్యా కార్యక్రమం
7.00 నాటిక
7.30 తెలుగులో వార్తలు
7.40 నాటిక తదుపరి భాగం
8.10 "మీరు ఆలోచించండి" (సీరియల్) 9వ భాగం
8.40 హిందీలో వార్తలు
9.00 ఇన్‌సాహాసే
9.30 ఆంగ్లంలో వార్తలు
9.50 ఎన్‌ప్రైమ్ మినిస్టర్
10.20 జాతీయ సంగీత కార్యక్రమం
10.50 టువర్డ్స్ ప్రోగ్రెస్ : స్టేట్ ఆఫ్‌ఆర్ట్ ఆఫ్ ఇండియాపై కార్యక్రమం
11.15 ముఖ్య వార్తలు

నిరుద్యోగ యువతీ యువకులకు ఇదిగో మంచి అవకాశం!

ఆంధ్రపత్రిక ప్రచురణలకు విరివిగా చందాదార్లను విజయవాడ పరిసర ప్రాంతములలో చేర్చుటకు, కావలసినంత ఎదుగుదలకు ఒప్పించగల చాకచక్యముగల చురుకైన యువతీ యువకుల నుండి దరఖాస్తులు కోరబడుచున్నవి.

కనీస విద్యార్హత : ఇంటర్మీడియట్. నమిని బట్టి రూ. 750 రూపాయల వరకు సంపాదించవచ్చును. పని అర్హతలు: వివరాలకు, వెంటనే యీ దిగువ చిరునామాకు దరఖాస్తులు పంపండి.

ఎవరు న్యూస్ పేపర్ మార్కెటింగ్ ప్రైవేట్ లిమిటెడ్,
నెం. 14-9-16, తిరుమలరావు వీధి,
పటమటపోట్టు, విజయవాడ-520003

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

అప్రూవుడ్ ఇన్ గవర్నమెంటు మెమో నెం. 139-ఇ8.
2/1/87-1, తి. 6-2-87, కలెక్టర్స్ ఆర్.సి, కె6-161/87.

పావ నిమూనా

ఈ క్రింది షెడ్యూలులో నిర్దిష్టపరచిన సుమారు 7-71 ఎకరాల విస్తీర్ణంగల భూమి ప్రజాహిత కార్యాలయ అంటే టౌన్ నిర్మాణము నిమిత్తమని, భూసేకరణ చట్టంలోని 3, 7 విభాగాలక్రింద కలెక్టరు కర్తవ్యాలను నిర్వర్తించేందుకు విడుదలిస్తూ ఆ భూమిని సేకరించే నిమిత్తం ఉద్దేశపూర్వక జారీచేయవలసిందిగా ఆదేశించబడుచున్నది. ఆంధ్రప్రదేశ్ గవర్నరుగారు ఆచట్టంలోని 6వ విభాగం క్రింద ఇందుమూలముగా ప్రకటిస్తూ ఆ చట్టంలోని 17వ విభాగపు (1)/(2)వ ఉపవిభాగం క్రింద ఆంధ్రప్రదేశ్ గవర్నరుగారు ఆ చట్టంలోని 9వ విభాగపు (1)వ ఉపవిభాగంలో తెలియజేసిన నోటీసును ప్రచురించిన తేదీ నుండి 15 రోజులా మునికిమీదట/తక్షణమే ఆ భూమిని స్వాధీనం చేసుకోవలసిందనికూడా ఆదేశిస్తున్నారు ఆ భూమి ప్లానులు స్పెషల్ తహశీల్దారు (యల్. ఎ) ఇరిగేషన్ రెడ్డిగూడెం కార్యాలయంలో ఉంచబడియున్నవి. దానిని కార్యాలయ పనివేళలో ఏ సమయంలోనైన తనిఖీ చేసుకోవచ్చును.

షెడ్యూలు

జిల్లా : ప. గో.

భూమి తరగతి కి. స. నెం.	భూ యజమానిపేరు భూ స్వాధీనము	విస్తీర్ణము ఎ. నెం.
జి. తి. 111/2	శ్రీమతి కొరసా మరియమ్మ భర్త చిన్నయ్య శ్రీమతి కరం చెల్లమ్మ భర్త అప్పారావు శ్రీమతి నున్నం పైరమ్మ భర్త దుర్గయ్య	3-21
" 108/2'ఎ	తెల్లం పెదకన్నయ్య, గంగరాజు తండ్రి రాముడు	1.60
" 108/15	తెల్లం చినకన్నయ్య తండ్రి బుచ్చయ్య	0.08
" 108/16 బి	తెల్లం చినకన్నయ్య -డిటో-	0-14
" 108/17 బి	తెల్లం పెదకన్నయ్య తండ్రి రాముడు	0.15
" 108/18 బి	తెల్లం చినకన్నయ్య తండ్రి బుచ్చయ్య	0-64
" 108/19 బి	కవ్వాసు గంగరాజు తండ్రి పోతయ్య	0.64
" 108/21 సి	తెల్లం పెదకన్నయ్య తండ్రి రాముడు	0-12
" 108/21 సి	-డిటో-	0-32
" 108/21 జి	తెల్లం పెదకన్నయ్య తండ్రి రాముడు	0-20
" 108/బి	తెల్లం గంగరాజు తండ్రి రాముడు	0-64
	మొత్తం :	7-71

(సం.) జి. సి. మెలాంక్తన్,
డి. పె. టు. గవర్నమెంటు.

తెలుగు వమాచారం :
R. O. No. 5-156/WG/Advt. I/C1/87 dt. 11-2-88
Lr. Roc. No, K8/161/87 / dt. 4-2-88 of
Dist, Collector, W. G, Eluru

రు2లక్షలగంజాయిపట్టివేత

ఖమ్మం, ఫిబ్రవరి 15 : ఖమ్మం రూరల్ సి.ఐ. వసుంధరరావు, ఆర్ఎస్ ఎస్.ఐ. ఎల్. సత్యనారాయణ, కానిస్టేబుల్ ఎస్.ఐ. సదానంద్ సింగ్ సాయుధ పోలీసుల సహకారంతో ఖమ్మంజిల్లా అర్వన్ మండల పరిధిలోని కోటపాడు గ్రామంపై ఆకస్మికంగా దాడి చేసి 41 బస్తాల గంజాయి, 200 గంజాయి మొక్కలను స్వాధీనం చేసుకున్నట్లు. వీటివిలువ రెండు లక్షల రూపాయల వరకు ఉంటుందని పోలీసు వర్గాలు తెలిపాయి.

కోటపాడు గ్రామానికి చెందినవెంకటనారాయణ, బండి తిరపతయ్య, కాంగా వెంకటేశ్వర్లు, ఎస్. కె. మహబూద్, కె. ప్రకాశరావు నివాస గృహంపై ఖమ్మం, డి.ఎస్ పి. రాజారత్నంనాయుడు ఆధ్వర్యంలో దాడి చేసి వారిని అరెస్టు చేసి ఈ గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. (నవా)

గుంటకల్‌లో రాష్ట్రస్థాయి నాటికపోటీలు

గుంటకల్, ఫిబ్రవరి 15 : స్థానిక రైల్వేఇనిస్టిట్యూట్‌లో కళాసమితి 27వ వార్షికోత్సవం సందర్భంగా ఈ నెల 25నుండి 29వరకు రాష్ట్రస్థాయినాటిక పోటీలు నిర్వహించబడతాయని కళా సమితి కార్యదర్శి శ్రీ ఎస్. ఎమ్. అన్వర్ చెప్పారు. వివరాలకు అన్వర్, కళాసమితి కార్యదర్శి, రైల్వేఇనిస్టిట్యూట్, గుంటకల్-515801 అనే చిరునామాకు సంప్రదించవచ్చు.

ప. గో. జిల్లా రైతులకు రు.40 కోట్లు బుణాలు

గణపవరం, ఫిబ్రవరి 15 . పశ్చిమ గోదావరిజిల్లాలో ఈసంవత్సరం రెండు వంతలకు వ్యవసాయ బుణాలుగా రు40 కోట్లు ఇచ్చినట్లు జిల్లా సహకార సంఘ అధ్యక్షుడు శ్రీ మన్నే సత్యనారాయణ బాబు అన్నారు.

శ్రీ బాబు స్థానిక సొసైటీలో క్యాష్ కౌంటర్‌కు ప్రారంభోత్సవం చేసిన సందర్భంలో జరిగిన సభలో పై విధంగా అన్నారు. సభకు మండం ప్రజాపరిషత్ అధ్యక్షుడు శ్రీ ఇందుకూరి సుబ్బరాజు అధ్యక్షత వహించారు!

గణపవరం సంఘ అధ్యక్షుడు శ్రీ దిద్దరాజులక్ష్మీపతిరాజు మాట్లాడుతూ, తమ సంఘం ద్వారా రు. 40 లక్షల వ్యవసాయ బుణాలు, కోళ్ళపారం, ట్రాక్టర్ల కొనుగోలుకు రు 3.40లక్షల బుణాలుగా ఇచ్చామని చెప్పారు.

కాసనసభ్యుడు శ్రీ వి కె.డి వి సత్యనారాయణరాజు, బ్యాంకు జి ఎం. శ్రీ జి. గంగారావు, ఆర్. ఎం శ్రీ ఎం. సుబ్బారావు, ఎం. డి. ఓ. లక్ష్మయ్య కార్యక్రమంలో పాల్గొన్నారు

అంతకుముందు మెయ్యేరు సొసైటీలో క్యాష్‌కౌంటర్‌ను, కాశీపాడు గ్రామంలో సూతవంగా నిర్మించిన సహకార సంఘ భవనాన్ని శ్రీ మన్నే ప్రారంభించారు. ఉద్యోగుల గృహాన్ని శ్రీ కనకరాజు, గోదాన్లను జిల్లాప్రజాపరిషత్ అధ్యక్షుడు శ్రీ యర్రా నారాయణస్వామి ప్రారంభోత్సవం చేశారు శ్రీ సుబ్బరాజు బుణాలు పంపిణీ చేశారు (నవా)

వయోజన విద్య రెండవ కోర్సు శిక్షణా తరగతులు

మార్కాపురం, ఫిబ్రవరి 15:వయోజన విద్యా రెండవ కోర్సు శిక్షణా తరగతులు ఈనెల 21వ తేదీ నుండి 27వ తేదీ వరకు మార్కాపురం వయోజన విద్యా ప్రాజెక్టువారి ఆధ్వర్యంలో జరుగునని ప్రాజెక్టు అధికారి శ్రీ కె. ఈశ్వరయ్య పత్రికలవారికి తెలిపారు.

మార్కాపురం వయోజన విద్యా ప్రాజెక్టులోని తొమ్మిది మండలాలలోని మూడు వందల కేంద్రాలలో మొదటి కోర్సు పూర్తిచేసినందున రెండవకోర్సు ప్రారంభించుటకు కార్యకర్తలకు తగు శిక్షణ ఇవ్వబడుతుందని ఆయన చెప్పారు. మార్కాపురంలో 150మంది కార్యకర్తలు ఈనెల 22వ తేదీనుండి 26వ తేదీవరకు, యర్రగొండపాలెంలో 90మంది కార్యకర్తలు ఈనెల 21వ తేదీనుండి 25వ తేదీవరకు కుర్చేడులో 60మంది కార్యకర్తలకు ఈనెల 23వ తేదీనుండి 27వ తేదీవరకు శిక్షణ ఇవ్వబడుతుందని శ్రీ ఈశ్వరయ్య అన్నారు. (నవా)

పోలీసు అధికారికి ప్రమోషను

వెంకటగిరి, ఫిబ్రవరి 15 : వెంకటగిరి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శ్రీ యం. అబెద్దను పోలీసు డిప్యూటీ సూపరింటెండెంట్‌గా ప్రమోట్ చేసినట్లు తెలియస్తున్నది. (నవా)

మద్రాసు మార్కెట్ : వేరుశనగ సప్లయి పెరుగుదల

మద్రాసు, ఫిబ్రవరి 15 . గతవారం ప్రారంభంలో వేడశనగపప్పు దక్షిణ, ఉత్తర అర్కాట్ మార్కెట్లలో అధికంగా వచ్చింది. పప్పు దాదాపు 200టన్నులు పైగా సరఫరా అయింది. మంగళవారం సరఫరా 400 టన్నులకు పెరిగింది. ఆరోజు, [illegible] వ్యత్యాసంలో [illegible],000 బస్తాలకు పైగా విత్తులు సరఫరా అయ్యాయి. ఇదే రకమైన సరఫరా శుక్రవారం వరకూ కొనసాగింది.

సోమవారం పప్పరర 80 కేజీల బస్తా రు 750-780 వరకూ నాణ్యతను బట్టి పలికింది మంగళవారం ధర రు 800 వరకూ పలికి వుండొచ్చని భావించారు వారం మధ్యలో ధర రు 750-700 వరకూ వుంది. గురువారం ధర రు 700కి పడిపోగా, శుక్రవారం అదేధరగానే కొనసాగింది.

వేడుశనగనూనె ధర సోమవారం క్వింటాల్‌కు రు 2175 (పన్నుతోసహా) వరకూ పలికింది. ఆరోజు వ్యాపారం మందకొడిగా సాగింది. మంగళవారం కూడా వ్యాపారం అక్కడక్కడే జరిగింది. ప్రస్తుతనెలలో ప్రభుత్వంనిగుమతి చేయబడ్డ ఆహార నైలాం కోటాను, వనస్పతితో పోలిస్తే 70 నుండి 50శాతానికి తగ్గించి దానికి సబ్సిడీ ధరలను నిర్ణయించినట్లు తెలిసింది. బుధవారం నూనె ధర క్వింటాల్‌కు రు 2125-2150 వరకూ వంకగా మార్కెట్లో విక్రయదారుల వున్నప్పటికీ, కొనేవాళ్ళు లేకపోయారు. విక్రయించటంలో వచ్చిన నిర్లక్ష్యవల్ల ధర గురువారానికి రు.2100కి పడిపోయింది. శుక్రవారం ధర రు.2125కి పెరిగి, శనివారం రు. 2125గానే కొనసాగింది.

అమ్మడపు నూనె ధర సోమవారం క్వింటాల్ రు 1850 (శుద్ధ మినహాయింపు)తో మొదలైంది గురువారం ధర రు. 1870కి పెరిగింది. శుక్రవారం క్వింటాల్‌కు రు 1900 పెరిగింది. శనివారం ధర తగ్గి రు 1870 పలికింది.

సోమవారం కొబ్బరినూనె ధర రు 603తో మొదలై. బుధవారంనాటికి రు 619కి పెరిగి, శుక్రవారం వరకూ ఆ విధంగానే కొనసాగి, శనివారం రు 611కి పడిపోయింది.

వేడుశనగ విత్తి ధర సోమవారం రు 235తో మొదలై. బుధవారం రు 240కి పెరిగి, శుక్రవారం70 కేజీల బస్తా రు 245కి పలికింది. శనివారం ధర ఆ విధంగానే కొనసాగింది,

మద్రాసు మార్కెట్

మద్రాసు, ఫిబ్రవరి15 గతవారం మార్కెట్ ధరలు యీ విధంగా ఉన్నాయి :—

బియ్యం, నెల్లూరు (క్వింటాల్)	రూ. 510-520
ఆంధ్రమసూరి(పాతవి)	రు. 520
వర్జ (పాతవి)	450
కొత్తవి	400
తెల్ల మసూరి	రూ 550
బి. ఆర్.20	రూ. 460-470
రిల్లీ బి. ఆర్. 8	రూ. 340-350
నూకలు	రూ. 200-230
బిల్లర(కె. జి)	రూ. 5-50-6-00
ఉప్పుడు బియ్యం (క్వింటాల్)	
వర్జ	రూ. 410
హంస	రూ. 405-410
నూకలు	260-280
బిల్లర కె.జి. రు.	4.75-6.00
ముతక ధాన్యాలు	
వర్జ క్వింటా	రూ. 210
జొన్న క్వింటా	రూ. 200
రాగి క్వింటా	రూ. 231
శనగలు	రూ. 500-510
శనగపప్పు	రూ. 595
బిల్లరధర కిలో	రూ. 6 30-7 00
బఠాని	రూ. 560-580
కందులు క్వింటా.	రూ 800-810
కందిపప్పు	రూ. 1060-1300
బిల్లరధర కె.జి.రూ	11 50-13 50
మినుము	రూ. 530-540
మినపప్పు	రూ. 700-780
బిల్లరధర కిలో	రూ.8.00-8.25
పెసలు	రూ. 630-640
పెసరపప్పు క్విం	రూ 720-800
బిల్లర కేజి	రూ. 8 50-9 00
మిరప (రాంనాడ్) క్విం	900
1986 వి	రు 900
1987 వి	రూ. 1100-1300
1988	రు 1450-1500
గుంటూరు (పాతవి)	1,100-1.200
(కొత్తవి)	రూ. 1475-1550
నాగపూర్ (కొత్తవి)	రూ. 1500
బిల్లరధర(కె జి)రూ.	14 00-16 00
ధనియాలు :	
గుంటకల్లు(కొత్తవి)	రూ. 1100
రాజస్థాన్ గ్రీన్(కొత్తవి)	రూ. 1200
రాజస్థాన్ దాదామి	రూ. 1000
డిలక్స్	రూ. 1000
బిల్లరధర కె జి	రు. 14 00-15 00
వెల్లుల్లి క్విం (మరిపెద్దవి)	రు 1000
మధ్యరకం	రూ 800
(కొత్తవి)	రూ. 600-700
బిల్లరధర కిలో	రూ.11 00-15 00
చింతపండు క్విం.	
1985మొదటిరకం	రూ. 550-575
రెండవ రకం	475-500
1987 స్పెషల్	900-950
మొదటి రకం	850-875
రెండవ రకం	రూ. 800-825
1988 మొదటి	
రకం	రూ. 1200-1300
రెండవ రకం	రూ. 1000-1100
బిల్లరధర కె. జి.	రూ. 8 00-12 00
బెల్లం క్విం.	
(ప్రత్యేక శ్రేష్టం)	రూ. 425-450
మొదటి రకం	రూ. 375-400
రెండవ రకం	రూ. 325-350
బిల్లరధర కె జి.	రూ. 5.00-6.00
గోధుమ రంగు పంచదార	
క్విం. (పాతది)	రూ. 420-440
(కొత్తది)	రూ 440-450
తుంకుళ్లు క్విం	రూ. 820-850
కొత్తవి	రు. 1000-1050
బిల్లరధర కిలో	రూ. 11 00
పసుపు	
నేలం	రూ. 1250
ఈరోడ్	రూ. 1150
బిల్లరధర కె.జి.	రూ. 16.00-18.00

దక్షిణ మధ్య రైల్వే

విజయవాడ డివిజన్, వర్క్స్ బ్రాంచి

Open Tender Notice No. DEN/RW/BZA/1/88/5.2-88

ఈ దిగువ వివరించిన పనులను చేస్తేటట్లు సీల్డు టెండర్లను 24-3-1988 న 2-30 గంటల వరకు ఈ దిగువ సంతకపుదారునిచే కోరబడుచున్నవి.

వ. నెం.	టెండరు నెం.	పని వివరం	సుమారు విలువ	ధరావతు
1.	RW/7/88	పేంద్ర వద్ద నిర్మించ తలపెట్టిన నివాసగృహాలు టైపు-I 2 యూనిట్లు, టైపు-II 1 యూనిట్.	రు. 844000/-	రు. 16880
		2. భీమవరం టౌన్ వద్ద : టైపు-I 3 యూనిట్లు.		
		3. ఉండి వద్ద : టైపు-I 6 యూనిట్లు, టైపు-II 5 యూనిట్లు (మొత్తం 17 యూనిట్లు) (ఒక బిడ్డింగ్ మాత్రం)		

నిర్ణీత టెండరుపారములను స్వయంగా తీసుకొనుటకు రు 31-85లను పోస్టుద్వారా పంపించుటకు రు 41-85లను చెల్లించిన రసీదు దాఖలు చేసుకొని డివిజనల్ రైల్వే మేనేజరు, వర్క్స్ బ్రాంచి, దక్షిణమధ్య రైల్వే, విజయవాడ వారి ఆఫీసు నుండి పొందవచ్చును.

టెండరు ఫారం ఎలీడును డివిజనల్ క్యాషియర్ (పే) ద. మ. రైల్వే, విజయవాడ వారికి లేదా దక్షిణ మధ్య రైల్వేలో ఏ స్టేషను మాస్టరు దైననూ చెల్లించి సదరు రసీదును అర్థన్నతలోపాటు టెండరుఫారం సరఫరా కోసం దాఖలు చేసుకొనవలెను రిజర్వు బ్రాష్టులు, మనిఆర్డర్లు, పోస్టల్ ఆర్డర్లు మొదలైనవి టెండరు ఫారం ఎలీడుకుగాను అంగీకరించబడవు. టెండరు ఫారములు ఒకరివి మరియొకరికి మార్చుకొనరాదు విటి ఎలీడు తిరిగి యివ్వబడదు. ఈ ఆఫీసులో సరాసరి ఎట్టి చెల్లింపులు అంగీకరించబడవు.

టెండరు నెంబరు, పని వివరమును సీల్డు కవరుపైన స్పష్టంగా వ్రాసి డివిజనల్ రైల్వే మేనేజర్ (వర్క్స్ బ్రాంచి) దక్షిణ మధ్య రైల్వే, విజయవాడ వారికి దాఖలు చేసుకొనవలెను.

పోస్టుద్వారా టెండరు ఫారాల జారీకి ఆఖరు తేది :	10-3-88
ఒద్దున టెండరు ఫారాల జారీకి ఆఖరు తేది .	21-3-88
తరావతు చెల్లించుటకు ఆఖరు తేది :	23-3-88
టెండర్లు దాఖలుచేయుటకు ఆఖరుతేది,సమయం 24-3-88 న 2-30గం.	
టెండర్లు తెరచు తేది, సమయం :	24-3-88 సా 3.00 గం.

24-3-88న ఏ కారణంచేతనైనా సెలవుదినముగా ప్రకటించినపుడు ఆ మరుసటి పనిదినమున సా. 3 గంటలకు టెండర్లు తెరవబడును.

డివిజనల్ రైల్వే మేనేజర్,
విజయవాడ.

Pub. 682/87-88

వెల్లూరు,ప్రకాశం వార్తా వాహిని

ఈనెల12వ తేదీన చీరాలలో 30పడకల దూపాయల వ్యయంతో నిర్మించనున్న వందాయతిరాజ్‌శాఖ భవనమునకు రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి డాక్టరు దగ్గుబాటి వెంకటేశ్వరరావు శంఖుస్థాపన చేస్తున్న దృశ్యం. చిత్రములో శాసనసభ్యుడు శ్రీ చిమటా సాంబు, రాష్ట్ర రోడ్డు రవాణాశాఖ అధ్యక్షులు శ్రీ ఆరేటి కోటయ్యను చూడవచ్చు.

తూనికరాళ్ళతో వ్యాపారస్తుని పరారీ

పర్చూరు, ఫిబ్రవరి 15 : ఇక్కడికి సమీపంలో తిమ్మరాజుపాలెం గ్రామంలోని వ్యాపారస్థుని అయిన కాకమాను నాగేశ్వరరావు తండ్రి రామస్వామి తూనికలు తూచే రాళ్ళను పరిశీలించటానికి వచ్చిన కొలతలు,తూనికలు అధికారి శ్రీధర్. నాగేశ్వరరావును నెట్టివేసి రాళ్ళను తీసుకొని పారిపోయినట్లు తెలిసింది.

అత్యాచార యత్నం

పర్చూరు, ఫిబ్రవరి 15 : సమీపంలోని పేరిన్నపాలెం గ్రామంలో తూరికి వెడుతున్న ఇద్దరు హరిజన యువతులపై అదే గ్రామానికిచెందిన రవి, పాపారావు అనే యిద్దరు యువకులు దౌష్ట్యం చేసినట్లు పర్చూరు పోలీసులు తెలియచేశారు.

పోలీసుల కథనం ప్రకారం అంతకు క్రితం వారిద్దరిపై ఆ యిద్దరు యువకులు అత్యాచారం జరపడానికి ప్రయత్నించగా ప్రతిఘటించిన యువతులపై కత్తిగట్టి దౌర్జన్యం జరిపినట్లు తెలిసింది.

డ్రయినేజి సెస్సు రద్దు చేయాలి

వెంకటగిరి, ఫిబ్రవరి 15 : నెల్లూరు జిల్లా రైతులపై విధించిన డ్రయినేజి సెస్సును రద్దు చేయాలని ఇందుకూడు పేట సమితి మాజీ ఉపాధ్యక్షురాలు శ్రీమతి రాధా కృష్ణ రెడ్డి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు

ప్రభుత్వం ముడుగు నీటి పారుదల పనులకు కర్చించకుండా డ్రయినేజి సెస్సు విధించడం పట్ల మండిపడ్డారు. (నవ)

బొబ్బిలి విజ్ఞాన వివర్ధిని వార్షికోత్సవం

బొబ్బిలి, ఫిబ్రవరి 15 : స్థానిక వివర్ధిని వార్షికోత్సవం సందర్భంగా విద్యార్థి పునర్మిలనం ప్రధానం అధ్యాపక ప్రముఖులు ఎన్నాగం, వివర్ధిని వ్యవస్థాపకులు శ్రీ పసుపేటి రామగోపాలరావు గారి పట్టిచాయ్యుబినందన రామాయణ లహరి కృతి ప్రకాశోత్సవం కార్యక్రమాలు జరిగాయి

శ్రీమతి కె. కుమారమ్మ, లక్ష్మీలు ప్రార్థన చేయగా, శ్రీ యస్. వి. ఆర్. సత్యనారాయణ మూర్తి, శ్రీ పి. అప్పస్వామి, శ్రీ కె. అప్పలాచార్యులను సత్కరించారు శ్రీ డి. సుబ్రహ్మణ్యశాస్త్రి, శ్రీ టి. సీతాపతి సన్మానించారు

రామాయణం హరికృతి ప్రకాశోత్సవానికి శ్రీ డి. సుబ్రహ్మణ్యశాస్త్రి (అనకాపల్లి సదస్యుడు) అధ్యక్షత వహించారు శ్రీ ఎస్. టి. పి. కూర్మాచార్యులు ఆవిష్కరించారు గ్రంథ ప్రసక్తిని శ్రీ ఆరువెల్లి లక్ష్మీనారాయణాచార్యులు, శ్రీ యం. వి. రమణ, శ్రీ పి.వి.గోపాలాచార్యులు, శ్రీ ధవళ శ్రీను వివరించారు. ప్రచురణ కృతి కర్త తరుపున శ్రీ హేమకోటి నరసింహశాస్త్రిని కృతి కర్త శ్రీ సాధువేదుల రామగోపాలశాస్త్రిని దుశ్శాలువలో సత్కరించారు. శ్రీ యం. సన్యాసిరావు సింగీతవిధానని నిర్వహించగా శ్రీ కె. సత్యనారాయణమూర్తి వందన సమర్పణ చేశారు. (నవ)

బిల్లులు మంజూరుకాని వసతిగృహాలు

అనకాపల్లి, ఫిబ్రవరి 15 : విశాఖ జిల్లాలోని ప్రభుత్వ వసతిగృహాలకు గత డిసెంబరు నెలలోపల బిల్లులు మంజూరు చేయని కారణంగా వసతి గృహాల నిర్వహణ కేవలం వార్డెన్లు భుజస్కంధాలపై పడింది. 1987 డిసెంబరు నెల నుండి ఆహారపదార్థాలు సేకరించుట మంజూరుచేయలేదు, వార్డెన్లు పస్తుతిపై నడుస్తున్న ఈ వసతిగృహాలు, వార్డెన్లు బంధువులు కూడా దెబ్బతినే పరిస్థితి ఏర్పడింది.

ఈ బిల్లులు పాస్ చేయకుండా డిప్యూటీ డైరెక్టరు మిన్నకుండటం తో ప్రభుత్వ వసతిగృహాలు మూతపడే పరిస్థితి అరి చేరువలో వున్నట్టు తేలింది.

ఈ జిల్లాలో సుమారు 80 షెడ్యూల్డు కులాలవారికి,సుమారు60 మంది వెనుకబడిన తరగతుల విద్యార్థులకొరకు వసతి గృహాలున్నాయి సుమారు 8000మంది హరిజన విద్యార్థులు, 6000 మంది వెనుకబడిన తరగతివిద్యార్థులు ఈ వసతి గృహాల్లో ఈ జిల్లాలోని వివిధప్రాంతాలకు చెందిన విద్యార్థులు వున్నారు.

కాస్మెటిక్ చార్జీలకు ఎగ్గనామం

పిల్లలందు తలలు విడనగట్టుకొని పోతున్నాయి. ఆరోగ్య వర్తితులకు అలవాటైన ఈ వసతి గృహాలలో కనీసం 15 లు ఇస్తున్నారు. ప్రభుత్వ జిఓలలో పొందుపరచడమే ఇందుకు కారణంగా తెలుస్తోంది.

విశాఖ జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టరు రమణం ఆహార బిల్లులను మంజూరుచేసి వసతి గృహాల దుస్థితి నుండి రక్షించాలని కోరుతున్నాడు, (నవ)

కొప్పాకవద్ద కారు ప్రమాదం:డ్రయివరుఅరెస్ట్

అనకాపల్లి, ఫిబ్రవరి 15 : కరీంకోట పోలీసుస్టేషన్ పరిధిలోని కొప్పాక గ్రామం జంక్షన్ వద్ద ప్రభుత్వ కారుక్రింపడిన ఒక యువకుని అనకాపల్లి ప్రభుత్వఆసుపత్రిలోచేర్పించారని. ఆ కారు డ్రైవరును అరెస్టు చేసినట్లు పోలీసులు తెలిపారు

పాయకరావుపేట నుండి విశాఖపట్నం వెళుతున్న విశాఖ జిల్లా సహకార బ్యాంకు వారి కారు కొప్పాక జంక్షన్ వద్ద పట్టు తప్పి సుదర్శనరాజు (28) అనే యువకుని ఢీ కొనగా ప్రమాదస్థితిలో అనకాపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో అతడిని చేర్పించారు డి.సి.కారుడ్రైవర్ రెడ్డి వెంకటరావును అరెస్టు చేశారు. శ్రీ సుదర్శనరాజు పరిస్థితి క్షీణించిన కారణంగా ఆయనను విశాఖ కింగ్‌జార్జి ఆసుపత్రికి తరలించారు.

"మిత్రస్వరాలు" ఆవిష్కరణ

వెంకటగిరి ఫిబ్రవరి 15 జూడూరు మండలం చెన్నూరులోని "మిత్రమండలి లలిత కళానికేతన్" వారు ప్రచురించిన "మిత్రస్వరాలు"అనేకవితాసంకలనాన్ని విద్యానగర్ ఓరియంటల్ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ వి.విజయసారథి ఇటీవల ఆవిష్కరించారు.

విద్యానగర్ ఓరియంటల్ కళాశాల తెలుగుఉపన్యాసకులు శ్రీపండిట్‌పాదర్‌ను కళానికేతన్ వారు సన్మానించారు (నవ)

కందుకూరులో ఎన్నికల సందడి

కందుకూరు, ఫిబ్రవరి 15 : కందుకూరు పురపాలక సంఘానికి వచ్చేనెల 6న ఎన్నికలు జరుగుతున్నట్లు అధికారికంగా తెలియచేస్తిరి. కందుకూరు పురపాలక సంఘం పరిధిలో కందుకూరు, అనంతపురం, లింగసముద్రం, పూలగుంట వంటివాటిని కలిపి గ్రాత్తగా మున్సిపాలిటీగా ఏర్పాటు చేసారు. అంటే ఈ మున్సిపాలిటీకి ఇటీవలే ఎన్నికైన ప్రజలు పురపాలక సంఘం కమీషనరుతో ఎన్నికలవిషయం, రిజర్వేషన్ విభజించడం, విషయాలపై పత్రికా విలేకరులు అడుగగా తనకేమీ తెలియదని చెప్పారు.

అయితే కార్యాలయంలో మాత్రం హడావుడిగా పనులు జరుగుతున్నాయి. ప్రజలు, రాజకీయనాయకులు దాహంలా కందుకూరు పట్టణాన్ని (పాత పంచాయితీని) 18 డివిజనులుగాను, రూరల్ పంచాయితీలను 6 డివిజనులుగాను మొత్తం 24 డివిజనులను 26వేల ఓటర్లను విభజించినట్లు తెలుస్తుంది. 1986లో మండల ఎన్నికల ఓటర్ల జాబితాను బాగుచేసినట్లు తెలియవచ్చింది. దీనివలన కొంతమంది తమ ఓటుహక్కు లేకుండా చేయటం న్యాయమా అని ప్రశ్నిస్తున్నారు

పత్రికలవారికి సమాచారం కమీషనరు సమాచారం అందించక పోయినప్పటికీ పట్టణంలోని ప్రజలు, రాజకీయనాయకులు ఈ వార్త ఎలా తెలిసిందో అర్థం కావడంలేదు.

పనుకువలస గ్రామంలో 32 ఇండ్లు బూడిదపాలు

కొత్తూరు, ఫిబ్రవరి 15 : సీతంపేట మండలంలో పనుకువలస గ్రామంలో గత బుధవారం రాత్రి అగ్నిప్రమాదం సంభవించి 32 ఇండ్లు దగ్ధమైనాయి, అందు తొమ్మిది పశువుల పాకలు కూడా ఉన్నాయి. పాలకొండ అగ్నిమాపక దళం బృందం అధికారి శ్రీ జి. లవరాజు నాయకత్వంలో వెళ్ళి మంటలు ఆర్పి చేశారు. (నవ)

ఈ నెల 12వతేదీన ప్రకాశంజిల్లా కె పంగులూరులో ఇటీవల ప్రత్తిపంట ఋణమాఫీ బాధలవలన ఆత్మహత్యచేసుకున్న కుమారుని తండ్రిని పరామర్శిస్తున్న రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖమంత్రి డాక్టరు దగ్గుబాటి వెంకటేశ్వరరావు.

మేధావులలో నిర్లిప్తత

విశాఖపట్నం ఫిబ్రవరి15 .."మేధావులలో నిర్లిప్తత, సామాజిక దురాచారాలు, వేళ్ళూటవారం, సమాజాన్ని పట్టి పీడిస్తున్న ప్రధాన సమస్యలు, భారతీయ జనతాపార్టీ రాష్ట్రశాఖ ప్రధానకార్యదర్శి శ్రీ ఎం. వెంకయ్యనాయుడు విమర్శించారు.

డాక్టర్ యార్లగడ్డ లక్ష్మీప్రసాద్ వ్రాసిన "21వ శతాబ్దంలోకి" అనే వ్యాస సంకలనాన్ని గురువారంనాడు శ్రీ వెంకయ్యనాయుడు ఆవిష్కరించారు.

మేధావుల్లో స్వందన కరువై, తమ విజ్ఞానాన్ని స్వార్థ ప్రయోజనాలకు ఉపయోగించుకుంటే, దేశం ఏ విధంగా అభివృద్ధి పథంలోకి వెళుతుందనగలదని, ఆయన ఎదుట ప్రశ్న వేశారు.

నేటి కుల రాజకీయాలను ప్రస్తావిస్తూ, రాబోయే 20 సంవత్సరాలకాలంలో, దేశంలో అన్ని రంగాల్లో కుల ప్రాముఖ్యత పెచ్చుపెరిగి దేశాన్ని చీకటియుగాలు కబళించగలవని శ్రీ వెంకయ్యనాయుడు హెచ్చరించారు నిజానికి రాజకీయ నాయకులకు కుర్చీపిచ్చే తప్ప (పదవి), కులపిచ్చి వుండదని, కానీ కుర్చీపిచ్చిలో, కులాన్ని అడ్డుపెట్టుకుని, జనాలని ప్రోగు చేసుకోవడానికి ప్రాకులాడతారని, ఆయన విమర్శించారు.

ఏడు పంచవర్ష ప్రణాళికలు అమలుకు వచ్చిన కూడా, దేశంలో ఇంకా దారిద్ర్య రేఖకు దిగువన కుమిలి కృశిస్తున్నారంటే బలహీనవర్గాల వారి కోసం, ఎంతదీక్షగా ప్రభుత్వం కృషిచేస్తున్నదో అర్థంచేసుకోవచ్చునన్నారు.

డా. యార్లగడ్డ లక్ష్మీప్రసాద్‌ను శ్రీ వెంకయ్యనాయుడు అభినందించారు.

పుస్తకరచయిత డా॥ యార్లగడ్డ లక్ష్మీప్రసాద్ మాట్లాడుతూ, నేటి రాజకీయ నాయకుల దివ్యత్, వారి పదవీకాలంపై వారికి నమ్మకం లేదన్నారు.

పత్రికాసంపాదకులు ప్రోత్సాహం, పత్రికా విలేకర్ల సహకారం, తనలాంటి ప్రీ-లాన్స్ జర్నలిస్టులకు వుండటం ఎంతయినా హర్షణీయమని ఆయన అన్నారు.

ఆంధ్ర యూనివర్సిటీ రాజనీతిశాస్త్రం అధ్యాపకులు ఆచార్య శ్రీ కె. వెంకటేశ్వర్లు సభకు అధ్యక్షతవహిస్తూ తనకున్న అభిప్రాయాలను స్వేచ్ఛగా, జంకుబొంకు లేకుండా వ్యక్తపరుస్తున్న రచయితను అభినందించారు.

శ్రీ కె. హరిబాబు స్వాగతం చెప్పారు. శ్రీ యస్. టి. రామారావు తన వారసునిగా బాంధ్యాను ప్రకటిస్తారని డా. లక్ష్మీప్రసాద్ ముందుగానే చెప్పారని శ్రీ హరిబాబు అన్నారు.

అడవివినుగుల బీభత్సం

ఇక్కలి,ఫిబ్రవరి 15 : గంధాహారి, సింగుపురం. అనవగోపాడి అనే గిరిజన గ్రామాలోకి అడ అడవి ఏనుగులు చొచ్చుకునివచ్చి వ్యవసాయ భూములలో బీభత్సాన్ని సృష్టించాయి. ఇద్దరు గాయపడ్డారు ఒకరు మృతి చెందారని కంచరవాని పేటకు చెందిన శ్రీ బి. హెచ్ మందరరావు తెలియజేస్తున్నాడు.

ఈ అడవి ఏనుగులు పరిహద్దుగ్రామాలలో విచ్చలవిడిగా సంచరిస్తున్నాయట. తనపడిన వారిని గాయపరుస్తున్నాయట. రాత్రులందు విచ్చలవిడిగా తిరుగుతున్నాయి.

వీటినిపట్టి జంరుప్రదర్శనశాలకుపంపవలసిందిగా అధికారులను గ్రామీణులు విజ్ఞప్తిచేస్తున్నారు.

దిగజారుతున్న మండలాధ్యక్షుల స్థాయి : నారాయణరెడ్డి

వెంకటగిరి, ఫిబ్రవరి 15 : మండలిక వ్యవస్థ ప్రవేశపెట్టిన తరువాత లోగడ సమావేశాలకువస్తుంచబడిన కొన్ని వస్తువులను అధికారులు కొంతకాలం ఆమోదించి తదనంతరం వాటిని స్వస్తిచెప్పారు. అందువల్ల మండలాధ్యక్షుల పదవికి విలువ తీర్చడి సందర్భిరాక్ రంగం బలహీనపరచబడిందని, ఇది మంచి సంప్రదాయం కాదని నెల్లూరుజిల్లా ప్రజాపరిషత్ ప్రతిపక్ష (కాంగ్రెస్) నాయకుడు శ్రీ పాలకుర్తి మండల ప్రజాపరిషత్ అధ్యక్షులు శ్రీ ఎం వి నారాయణరెడ్డి ఒక ప్రకటనలో విమర్శించారు

సమితి అధ్యక్షులు ఆయా ప్రాంతాలలోని వైద్యశాలల సిబ్బంది సహకారం, అంగన్‌వాడీ సంఘాలు, విద్యుత్ సబ్‌స్టేషన్ అధ్యక్షులుగానో లేక సభ్యులుగానో ప్రాతినిధ్యం ఉండేది కాని ప్రస్తుతం అది లేదని బలహీనపడుతున్నదన్నారు.

మంత్రి పర్యటన కార్యక్రమాలు కూడా మండలాధ్యక్షులకు తెలియపరచడంలేదన్నారు.

కాలువ చివరి భూములకు పంట నీరు

నర్సాపురం, ఫిబ్రవరి 15 : మొగల్తూరు మండల ప్రజాపరిషత్ సమావేశం మొగల్తూరులో మండల అధ్యక్షులు శ్రీ అంబే జుజంగరావు అధ్యక్షతన జరిగింది

దాన్యపంటకు నీరు అడ్డు అధికారులు కాలవచివరిభూములకు నీరు అందేలాగున చూడవలసిందిగా కోరుతున్నానని శ్రీ జుజంగరావు అన్నారు వాడకపోండిలర్లు నిత్యావసర వస్తువులు నిర్ణీతరేట్లు ప్రకారము అమ్మవలసిందిగాకోరారు మూరాలు కట్టి డీలర్ల బెదిరింపులకు లొంగేది లేదని అన్నారు. మొగల్తూరు పేదపాలెంకు కొత్త కాలవ మంజూరు అయి రూ 40 లక్షలు గ్రాంటు మంజూరు అయిందని, జిల్లా పరిషత్‌రోడ్ వెంబడి కాలవ్రతవ్వేకం జరుగుతుందని, కాలవ త్రవ్వకంలో కొద్దిపాటి భూమి పోయిన రైతులు సహకరించవలసిందిగా కోరారు

వారతప్ప గ్రామములోని చేలు నీరు లేక ఎండిపోతున్నాయని నీరు వంతులు కట్టి యిరిగేషన్ శాఖవారు నీరు వంతులు క్రమబద్ధంచేయవలసిందిగా ముత్యాలపల్లి సర్పంచ్ శ్రీ కె రామారావు కోరారు ప్రభుత్వము శిస్తులు పాతరేట్లపై వసూలు చేయమని ప్రకటన ఇచ్చినా హెచ్చు పన్నులు వసూలు చేస్తున్నారని గత సంవత్సరము మార్చివర్షాలు మొదటిపంట మండంలో పూర్తిగా దెబ్బతిన్న కారణముగా పన్ను వసూలు వాయిదా చేయాలని కోరారు రైతులకు ఇస్తానన్న సబ్సిడీ రూ 250లు కూడా యింతవరకు ప్రభుత్వము ఇవ్వలేదని అన్నారు. ముత్యాలపల్లిలో నిత్యావసర వస్తువులు ఎక్కువరేట్లకు విక్రయిస్తున్నారని విమర్శించారు శేరిపాలెం సర్పంచి మాట్లాడుతూ భూములన్నిటికి నీరు అందేలా చూడాలనికోరారు గ్రామములోని విద్యుత్ స్థంభాలు తుప్పుపట్టి ప్రమాదపరిస్థితులో ఉన్నాయని వెంటనే వాటిని మార్చవలసిందిగా విద్యుత్ శాఖ అధికారులను కోరారు.

పి. డబ్ల్యు డి. అధికారులు, రైతులు సహకరించుకుని నీరుసరఫరా పద్ధతుల్లో వంపిణీ చేసుకోవలసిందిగా తె.పి.పాలెం సర్పంచ్ శ్రీ అంబెరాజుబాబు కోరారు.

ఉప్పునీరు,గాలివల్లవిద్యుత్ స్థంభాలు తుప్పుపట్టి పోతున్నాయనివాటిస్థానే కొత్త స్థంభాలు వేస్తున్నట్లుగా విద్యుత్‌శాఖ అధికారి శ్రీ ఎ వి యస్ యన్ రాజు తెలిపారు, కరెంటు కోతవల్ల కరెంటు పొదుపుగా వాడవలసిందిగా శ్రీ రాజు కోరారు

బరీఫ్ పంటలో సొసైటీ ద్వారా ఋణముగా పొందిన రైతులు దాన్యపంటకు మొదటి పంటకు తీసుకున్న ఋణమునై 20 శాతము పడుగు మందులుగా సొసైటీయివ్వగలదని సొసైటీ అధ్యక్షుడు శ్రీ ఎం. రామభాస్కరరావు తెలిపారు.

నరసాపురంపాలెంలో మధ్య సహజ నాయుపుతో విద్యుదుత్పాదన కేంద్రము నిర్మించాలని కోరుతూ మండల ప్రజాపరిషత్ తీర్మానము చేసి ప్రభుత్వానికి పంపగలమని శ్రీ జుజంగరావు తెలిపారు

శ్రీ దాసరి ప్రసాద్,శ్రీజి సూర్యనారాయణ తదితర సర్పంచులు రైతు సమస్యలు వివరించారు. (నవ)

పాల్వంచలో సి.పి.యం. నిరసన ర్యాలీ

పాల్వంచ, ఫిబ్రవరి 15. త్రిపురలో కాంగ్రెస్ పార్టీ అక్రమపద్ధతుల్లో అధికారాన్ని చేజిక్కించుకున్నదని నిరసనగా స్థానిక సి.పి.ఎం కార్యకర్తలు 50 మంది సైకిల్‌కార్యాలీ నిర్వహించారు.

కేంద్రప్రభుత్వం సైనికుల్ని పంపి త్రిపురలో సృష్టించిన పోలింగ్ బూతులను స్వాధీనం చేసుకొని అధికారంలోకి వచ్చిందని వారు నిందించారు. (నవ)

చీరాల యంగ్ ఫ్రెండ్స్ కల్చరల్ అసోసియేషన్

చీరాల, ఫిబ్రవరి 15 : చీరాల యంగ్ ఫ్రెండ్స్ కల్చరల్ అసోసియేషన్‌కు అధ్యక్షులుగా శ్రీయుతులు ఆర్. రాఘవరావు, కార్యదర్శి జి శ్రీనివాసులు, కోశాధికారి ఎం వి రమణారావు మరికొంతమంది కార్యవర్గ సభ్యులతో నూతన కార్యవర్గం ఎన్నిక అయింది. (నవ)

గ్రామపంచాయితీ కార్యాలయం, కొవ్వాడలంక

తేది. 9-2-88

టెండరు ప్రకటన

మండపల్లి మండలం కొవ్వాడలంక గ్రామ పంచాయితీకి 1X40 "W" ట్యూబులైటు విక్రయిస్తే సక్రమంచేయుటకు ది. 20.2.88 వ తేది ఉదయం గం. 11.00 లకు గ్రామపంచాయితీ కార్యాలయమువద్ద సర్పంచ్ గారిచే సీల్డు టెండర్లు తీసుకొని అదేరోజు ఉదయం గం.11.30 ని లకు హాజరైన టెండరుదార్లు సమక్షములో పరిశీలించబడును. టెండరుదారులు చేలోబాడు రూ.100లు ధరావత్తు చెల్లించి టెండరుపాటు రద్దు జరపర్చవలెను మిగిలిన విషయములు ఆఫీసు పనివేళలలో తెల్సుకొనవచ్చును.

(సం.) మోరు గోపాలకృష్ణ
సర్పంచ్.

తుఫాన్ బాధితుల పట్ల ప్రభుత్వ నిరాదరణ

నెల్లూరు, ఫిబ్రవరి 15 : గత నవంబరు తుఫానువల్ల నెల్లూరుజిల్లాలో తీవ్ర నష్టం జరిగిన రాష్ట్రప్రభుత్వం గాని, కేంద్రప్రభుత్వం గాని తుఫాను బాధితులకు తగిన సహాయం అందించలేదని అఖిలభారత వ్యవసాయ కార్మికసంఘం అధ్యక్షుడు, పార్లమెంట్ మాజీ సభ్యుడు శ్రీ గుజ్జల యల్లమందారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.

పూర్తిగా దెబ్బతిన్న పరి, అరటిచెట్లు, ఇండ్లకు కొంతమందికి కొంతమేరకే సహాయం అందినట్లు తెలుస్తున్నదన్నారు. పూర్తిగా నష్టపోలేదనే సాకులో అనేక మందికి సహాయం నిరాకరించడం జరిగింది కూడా. 20 వేలమంది తమపాడు తోటలవారికి యింతవరకు సహాయం అందలేదన్నారు కష్ట వాగ్దానాలతో తెలుగుదేశం ప్రభుత్వం తన నిర్లక్ష్యవైఖరిని ప్రదర్శిస్తున్నదన్నారు

అర్హులయిన వారికి రేషన్‌కార్డులు యివ్వడం లేదన్నారు.

సహకార వేతన కార్యదర్శుల నిరవధిక సమ్మె

వెంకటగిరి, ఫిబ్రవరి 15 : ఆంధ్రప్రదేశ్‌రాష్ట్ర ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘముల కార్యదర్శుల ఉద్యోగుల యూనియన్ పిలుపు మేరకు నెల్లూరుజిల్లా దక్కిలి బాలాయంపల్లి, వెంకటగిరి మండలాల్లో పరిధిలోవున్న 16మంది సహకార సంఘములు వేతన కార్యదర్శులు యిద్దరు-ఉద్యోగులు-మొత్తం 18 మంది యీనెల 10వతేదీ నుండి తమ కోర్కెలపరిష్కారానికై నిరవధిక సమ్మె ప్రారంభించారు.

మొత్తం జిల్లాలో 193 మంది వేతన కార్యదర్శులు సమ్మెలో వున్నారు.

కార్యదర్శులను చీఫ్ ఎగ్జిక్యూటివ్‌లుగా నియమించాలనియు చీఫ్ ఎక్జిక్యూటివ్‌లకు ప్రభుత్వ యి. డి. సి. జీతములు, సర్వీసు నిబంధనలు వర్తింపచేయాలనియు గుమస్తాలు సెల్సుమెన్‌లకు ప్రభుత్వ రికార్డు అసిస్టెంట్ల జీతములు పర్సీనులు వర్తింపచేయాలనివారు ప్రభుత్వాన్ని కోరుతున్నారు. (నవ)

గూడూరు ప్రాంతంలో అతిసార వ్యాధి

గూడూరు, ఫిబ్రవరి 15 : గూడూరులో అతిసార వ్యాధి ప్రబలంగా ఉంది. రాజిపేట నివాసి పల్లా వెంకటసుబ్బయ్య (36 సం॥) మృతి చెందాడు

మండలంలో అనేక గ్రామాలలో అతిసారవ్యాధి సోకినవారు చికిత్సలు పొందుతున్నారు.

వింజమూరు స్టేట్‌బాంక్ ఖాతాదారుల సమావేశం

వింజమూరు, ఫిబ్రవరి 15 : తమ ఖాతాదారులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి సంఘాల స్వీకరణకై స్థానిక స్టేట్‌బాంక్ బ్రాంచివారు ఖాతాదారుల సమావేశం ఏర్పాటుచేశారు. ఈ సమావేశాన్ని మూడు నెలకొకసారి నిర్వహిస్తున్నారు.

తమ శాఖ వ్యవసాయరంగానికి పది గ్రామాలలో రు 90 లక్షలు వంపిణీ చేసిందని బ్రాంచి మేనేజరు శ్రీ టి. మోహనరావు తెలిపారు. తమ శాఖ పేద పౌరులకు అత్యధిక ప్రాధాన్యతనిస్తోందని కూడా చెప్పారు.

ఖాతాదారుల తరపున శ్రీ కె. పాపయ్య, శ్రీ పైపలోయి వెంకయ్య, శ్రీ అల్లింగం యలమందయ్య ప్రసంగించారు. శ్రీ టి.వి.రమేష్‌బాబు కృతజ్ఞతలు తెలిపారు.

చావలిపాడు గ్రామపంచాయితి కార్యాలయం

టెండరు ప్రకటన

తేది 9-2-88

మండపల్లి మండలం చావలిపాడు గ్రామ పంచాయితీ పరియాలో యీ క్రింది తెల్పిన పనులు చేయుటకు ది 14-2-88వ తేదీ ఉదయం గం 11-00 లకు చావలిపాడు గ్రామపంచాయితి కార్యాలయ సర్పంచ్ గారిచే గాని వారి అనుమతి పొందిన వారిచే గాని కాంట్రాక్టర్లు నుండి సీల్డు టెండర్లు తీసుకొని అదేరోజు ఉదయం గం 11-30 నిలకు టెండరుదార్లు సమక్షములో పరిశీలించబడును.

వ. నెం.	పని వివరము	ఎస్టిమేటు విలువ	ధరావతు	పూర్తిచేయు కాలము
1	మంచినీళ్ళ బావులు రేవుకు మెట్లు కట్టుట	రూ. 10000	2½%	ఒకనెల
2.	తెలుగు మహిళా బహిర్ ప్రదేశమువద్ద బోర్‌వెల్ వేయుట.	900	2½%	ఒకనెల

(సం) సర్పంచ్.

ఈవారం సినిమా రంజనిలో కొన్ని స్పెషల్స్!!

గోవింద నిహలానీ "తమస్"ను ఎందుకు సృష్టించాడు?

సమగ్ర,సచిత్ర కథనం!!

గ్లామర్ క్వీన్ శ్రీదేవి కొత్త ఆలోచన?

సంచలనాత్మకమైన ఇంటర్వ్యూ!!

సినిమారంజని
ఆంధ్రపత్రిక సంస్థ నుంచి మరో అమూల్యం!!

ఒంగోలులో 'సగటుమనిషి'

ఒంగోలు, ఫిబ్రవరి 15 : ప్రముఖ సినీనటుడు శ్రీ మోహన్‌బాబు నిర్మిస్తున్నారని చెప్పుకుంటున్న శ్రీ మద్యాల సుబ్బయ్య దర్శకత్వం వహిస్తున్నారని, ఇందులో మద్యపానానికి బానిసలైన పాతికేళ్ళ సినిమాలో ఇమడలేక దారితప్పుతున్నారని, ఈ అంశాన్ని ఇతివృత్తంగా తీసుకొని నాటు ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారని చెప్పుకుంటున్నారు. శ్రీ మద్యాల సుబ్బయ్య దర్శకుడు చెప్పారు. ఇప్పటికే రెండు పాటలు, రెండు ఫైట్లలో 40 శాతం చిత్రం నిర్మాణం పూర్తి అయిందని, ఇందులో డాన్సులే లేవని, పాటలేకాంగ్ మాత్రం వుందని అయన తెలిపారు. మొత్తం రెండవ వారానికల్లా చిత్రాన్ని పూర్తిచేసి ఏప్రిల్ నెలలో విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నట్లు నిర్మాత శ్రీ ఎం. నాగేశ్వరరావు తెలిపారు.

నటులు చంద్రమోహన్, శరత్‌బాబు, చేదు, రాళ్ళపల్లి, చలపతిరావు, ప్రదీప్ శక్తి, చిట్టిబాబు, పొట్టిప్రసాద్, నటీనటులు కల్పన, సీత, నిర్మల, మంజుల, లక్ష్మిప్రియ, చెన్నై ప్రభృతులు ఈ చిత్రములో ప్రముఖ పాత్రలు నిర్వహిస్తున్నారు. కథ-మాటలు- ఎస్. వి. ఎస్. హరనాథరావు, పాటలు - గుండవరపు సుబ్బారావు, అదృష్టదీపక్. నడిపి, దేవ ప్రద సంగీతం - కృష్ణ-చంద్ర వినోదానికి తోడు సందేశాన్ని జోడించి చిత్ర వికరను దృష్టిలో పెట్టుకొని, స్వర్గీయ టి. కృష్ణ ఆశయాలకు అనుగుణంగా తాను ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నట్లు దర్శకుడు, నిర్మాత తెలియజేశారు.

క్రీడారంగం:

ఆసియాకప్ పోటీ రద్దు

ఢాకా, ఫిబ్రవరి 15 : భారత జట్టు పోటీ నుండి విరమించిన కారణంగా ఈ నెలాఖరులో జరగవలసిన ఆసియా కప్ క్రికెట్ పోటీని రద్దు చేస్తున్నట్లు బంగ్లాదేశ్ ప్రభుత్వం ప్రకటించింది.

చాలా విచారంతో ఆ నిర్ణయం తీసుకున్నాం అని బంగ్లాదేశ్ క్రికెట్ కంట్రోల్ బోర్డు అధ్యక్షుడు అనిసుల్ ఇస్లామ్ మహమ్మద్ పేర్కొన్నాడు

అక్టోబరు ప్రాంతాలలో పోటీల నిర్వహణకు ఒక తేదీని నిర్ణయించ వలసిందిగా ఆసియా క్రికెట్ సమాఖ్యను బంగ్లాదేశ్ కోరుతున్నదని, పోటీలను ఆగడం రమకు ఇప్పటికీ ఇష్టంలేదని అదని అన్నాడు.

పాకిస్తాన్, భారత్, శ్రీలంక, బంగ్లాదేశ్ జట్లతో ఈ పోటీలు ఫిబ్రవరి 22న ప్రారంభం కావలసి వుంది అయితే బంగ్లాదేశ్‌లో ప్రస్తుతం రాజకీయ ఆందోళన తీవ్రంగా సాగుతున్న కారణంగా భారత జట్టును పంపరాదని ప్రభుత్వం నిర్ణయించింది.

భారత జట్టు పాల్గొనకుండా పోటీని నిర్వహించడం బంగ్లాదేశ్ క్రికెట్ కంట్రోల్ బోర్డుకు యిష్టం లేదని ఇస్లాం మహమ్మద్ తెలిపాడు.

"అందరూ పాల్గొనాల్సిన పోటీకి మా అభిమతం. పెద్దజట్టు పోటీకి రాకపోతే పోటీ నిర్వహించడం అర్థరహితం అని పాయింట్లు సాధించి గత రికార్డును అందుకోగలిగాడు. గతంలో రవిశాస్త్రి, పిసిశ్వరన్‌లు ఈరికార్డు నెలకొల్పారు ఈ రికార్డును ఆనంద్ అధిగమిస్తారని. చాలమంది ఊహించినగానీ అనుకోని పరాజయం ఎదురయింది.

ఆనంద్ ఓటమి

వైవేరి, ఫిబ్రవరి 15 : ఇక్కడ జరుగుతున్న 25వ జాతీయ "ఎ" చదరంగం చాంపియన్‌షిప్ అఖరి రౌండ్‌లో గ్రాండ్ మాస్టర్ విశ్వనాథన్ ఆనంద్ తమిళనాడుకు చెందిన ఏ. మిత్రకాంత్ చేతిలో ఓడిపోయాడు.

రెండవ "సీడ్" అయిన దివ్యేందు బారువా కూడా సీరత్‌కు మార్‌మిత్రా చేతిలో ఓడిపోయాడు.

ఆర్.ఎస్. గుప్తాను ఓడించి ముదుగన్ 13 పాయింట్లతో రెండవ స్థానం సంపాదించాడు.

అఖరి రౌండులో ఓడిపోయిన ఈ టోర్నమెంటులో ఆనంద్ విజేత అయ్యాడు.

జరగబోయే అంతర్జాతీయ పోటీలలో భారత దేశానికి ప్రాతినిధ్యం వహించే జట్టులో విశ్వనాథన్ ఆనంద్‌తోపాటు డి.బాబూ, ముదుగన్, రవిశేఖర్, ప్రసాద్, తిప్సి వున్నారు.

ఆనంద్ ఈ పోటీలో 14.5 పాయింట్లు సాధించి గత రికార్డును అధిగమించాడు. గతంలో రవిశాస్త్రి, పిసిశ్వరన్‌లు ఈరికార్డు నెలకొల్పారు ఈ రికార్డును ఆనంద్ అధిగమిస్తారని. చాలమంది ఊహించినగానీ అనుకోని పరాజయం ఎదురయింది.

ఏలూరు హాకీలో విశాఖజట్టు విజయం

ఏలూరు, ఫిబ్రవరి 15 : కోస్తా ఆంధ్ర జిల్లాల ఓపెన్ హాకీ టోర్నమెంటులో వైజాగ్ జట్టు ఎంపం చిరి జట్టును 2-0 స్కోరుతో ఓడించి విజయం సాధించింది. అట మొదటి నగంలో వైజాగ్ ఒక గోల్‌ను రెండవ నగంలో రెండవ గోల్‌ను చేసింది.

ఈ పోటీల్లో మొత్తం అరు కోస్తా జిల్లాలనుండి ఎనిమిది జట్లు పాల్గొన్నవి. పశ్చిమగోదావరి హాకీ సంఘం ఆధ్వర్యంలో పొట్లూరివత్యనారాయణస్మారక కోలింగ్ ట్రోఫీని, వెయ్యి రూపాయల నగదును వైజాగ్ బోర్డుకు లభించింది. రన్నర్పుకివ్వ యంపంచిరి జట్టుకు లభించింది.

తొలిరోజున ఈ పోటీలను జిల్లా పోలీస్ సూపరింటెండెంటు శ్రీ సురేష్ బహుగుణ ప్రారంభించారు.

జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ పాలకవర్గ డైరెక్టరు శ్రీ జి సీతారామారావు అధ్యక్షతన జరిగిన బహుమతి ప్రదానోత్సవ సభలో జిల్లా కలెక్టరు సతీమణి శ్రీమతి దుర్గాకిషోర్ బహుమతులందజేశారు.

ఏలూరులో జాతీయ స్త్రీల హాకీ పోటీలు ?

త్రీం జాతీయ హాకీపోటీలు ఏలూరులో త్వరలో నిర్వహించడానికి పశ్చిమ గోదావరి జిల్లా క్రీడా మండలి అంగీకరించినందుకు రాష్ట్ర హాకీ సంఘం ఉపాధ్యక్షులు శ్రీ ఎం. నిరంజన్‌రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు (ని)

తనయుని కోసం తండ్రి తపన

తణుకు, ఫిబ్రవరి 15 : ఈ మండలంలోని తేలప్పగుంట గ్రామంలో మాజీ సైనికోద్యోగి కిడ్నాప్ చేయబడినట్లు అనేక సార్లు అధికారులకు, నాయకులకు అతని తండ్రి మొరపెట్టుకున్నా ఫలితం లేకపోయింది.

పద్యుడ్‌పలసేన్ సైనికోద్యోగిగా పదవీ విరమణ చేసిన తర్వాత తేలప్పగుంటలో చిన్నకిళ్ళీకొట్టుపెట్టుకొని జీవిస్తున్నట్లు, రెండు సంవత్సరాల క్రితం తమిళనాడుకు చెందిన ఒకరు కిడ్నాప్ చేసినట్లు ఆరోపిస్తూ, అనేకసార్లు అధికారులకు వినతి పత్రాలు యిచ్చినా ఉపయోగం లేకపోయింది.

ప్రత్తి రైతులను ఆదుకోవాలి

(1 వ పేజీ తరువాయి)

దేశంలో తయారీకి అవసరమైనదంపట్ల నేను నివారించడానికి సందులేని తెల్లదోమ వ్యాపించిందని వాడు పేర్కొన్నాడు.

వ్యాధులద్వారా ఎకరాకు పొందిన నైపుణ్యం అధికారులనుండి వత్తిడి లేకుండా చూడాలని, బంగారం చేలంచేయకుండా కేంద్రం తగు చర్యలు తీసుకోవాలని, బంగారంపై ఉన్నఅప్పులను పంట రుణాలుగా మార్పు చేయాలని, వడ్డీలు మాఫీ చేయాలని, మళ్ళీ వ్యవసాయపనుల కోసం అప్పులు ఇవ్వాలని శ్రీ కొరటాల నర్సయ్యగారు కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు.

రాష్ట్ర ప్రభుత్వంపై విమర్శలు

ప్రకాశం జిల్లాలోని 10 మండలాల్లోను, గుంటూరు జిల్లాలోను ప్రత్తిపైలుంకిచ్చిన సహకార సంఘాలు రైతులపై వడ్డీ మాఫీ చేయాలని, కత్తి ఎడవుట, విత్తనాలు అరికట్టాలని, గతంలో పలు సార్లు ఇచ్చిన హామీలన్నీ అమలు చేయాలని అయన విమర్శించారు.

ప్రత్తిపైరుకున్న ప్రాముఖ్యతో రోజు గరవని స్థితిలో ఉన్నదని తు 270 రైతులకు కేజీలియ్యాలొచ్చిన అడుగెలలు పాటు ఇవ్వాలని, జీవనానికి ఆరు నెలలపాటు నెలకు రు 5వందలు చొప్పున అప్పులు ఇవ్వాలని, సహకార సంఘాల్లో గత నాలుగు సంవత్సరాలలో అప్పులు తీసుకున్న ప్రత్తిపైలుంకిచ్చి వడ్డీ మాఫీ చేయాలని శ్రీ కొరటాల కోరారు.

ప్రధాని రాజీవ్‌ను కలిసేందుకు ప్రయత్నం

శ్రీయుతులు దాగారెడ్డి, నర్సిరెడ్డి, రాజేశ్వరరావు తెలుగుదేశంతో సహా అన్ని పార్టీల ఆధ్వర్యంలో ప్రధాన మంత్రి శ్రీ రాజీవ్‌గాంధీని కలవటానికి ప్రయత్నాలు జరుగుతున్నాయని అయన చెప్పారు

ప్రధానితో ఇంటర్వ్యూ కల్పించటానికి శ్రీ దాగారెడ్డిని కోరగా కృషిచేస్తామని అన్నారట

రేపటి 2 70 చొప్పున ప్రత్తి రైతులందరికీ రోజులు పాటు ఇవ్వాలని పౌరసరఫరాల శాఖ మంత్రి శ్రీ ముత్తా గోపాలకృష్ణను కోరగా, పూర్తి వివరాలు వచ్చే వరకు హామీ ఇవ్వలేమని, ఇవ్వటానికి కృషి చేస్తామని చెప్పారని శ్రీ కొరటాల చెప్పారు.

ప్రత్తిరైతులు 5 0 కోట్ల మేరకు అప్పులుపాలు కావడమేగాక, వంటను కోల్పోవడం వల్ల మరికొన్ని కాలంలో చేనేతపరిశ్రమ తీవ్రఇబ్బందులను ఎదుర్కొనవలసి ఉంటుంది.

రాష్ట్రంలో 3 లక్షల మగ్గాలద్వారా 30 లక్షలమంది చేనేత పరిశ్రమపై ఆధారపడినవారంతా నూలులేక పని లేని పరిస్థితి ఏర్పడుతుందని అయన చెప్పాడు.

బిలియర్డ్స్ పోటీలు : సీడెడ్ క్రీడాకారుల ముందంజ

గుంటూరు, ఫిబ్రవరి 15 స్థానిక ఎల్. వి. ఆర్ అండ్ సన్స్ క్లబ్‌లో ప్రారంభమైన 54వ జాతీయ బిలియర్డ్స్ స్నూకర్స్ 12వ జూనియర్ బిలియర్డ్స్ స్నూకర్ పోటీలలో సీనియర్స్ విభాగంలో సీడెడ్ క్రీడాకారులు తమ ప్రత్యర్థులను ఓడించి ముందంజలో వున్నారు

ఎన్.బి అగర్వాల్ (హైదరాబాద్) ఎ. కర్మన్, (హర్యానా)ను 981-300ం లేదాతో ఓడించాడు సయ్యద్ హబీబ్ (తమిళనాడు) మల్లిక్(హైదరాబాద్) 545-496 స్కోరుతో అతి కష్టం మీద గెలిచాడు. సి. అరవిందపావర్ (కర్నాటక) ఆర్ ఎల్ సూద్ (హెచ్‌పి) పి. 929-372. ఆర్. చోప్రా (బీహార్), టి.పి. గుప్తా(తమిళనాడు) పై 651-423, ఎ రావు(బీహార్), ఎస్. జయరాజ్(ఎ పి) పై 630-417, కోష (జమ్మూకాశ్మీర్) పవన్‌వీర్(పంజాబ్)పై 436-284 స్కోరుతో గెలిచారు.

పోటీలను రాష్ట్ర హోంశాఖామాత్యుడు డాక్టర్ కోడెల శివప్రసాద్‌రావు ప్రారంభించారు.

25నుంచి కంతేరులో జిల్లాస్థాయి క్రికెట్ పోటీలు

గుంటూరు, ఫిబ్రవరి 15 గుంటూరుకు దగ్గరలోవున్న కంతేరు గ్రామములో ఈ 25నుంచి వానిరెడ్డి మల్లి భార్జునరావు స్మారకజిల్లా స్థాయి క్రికెట్ పోటీలను జరపడంనిమిత్తం కార్యనిర్వాహక కార్యదర్శి శ్రీ వల్లూరిపల్లి శారదేశ్వర్ తెలిపారు. పాల్గొనేజట్లు వంద రూపాయలు ప్రవేశ రుసుము 32లంచ వలసివుంటుంది ఎంట్రీలు ఈనెల 20వ తేదీలోగా శ్రీ వి వి రమణ కేరాఫ్ ఈటీవీల్ చికెన్ ఎగ్ సెంటర్, బృందావన్ గార్డెన్ సెంటర్ గుంటూరు అనుచిరునామాకు పంపవలసిందిగా నాడు కోరారు. (నవా)

Printed and published for Nageswara Rao Estates Private Ltd. by S Nageswara Rao at the Andhra Patrika Press, Gandhinagar, Vijayawada-520 003
Vijayawada Acting Editor S. Venkateswara Rao,
Chief Editor S Radhakrishna
Phones Business 61247, 61248, 75569 Editorial 75667

రీన్‌హార్డ్ పీమర్

మెలనీ, కరోలా

మోనికా పీమర్

మాతృహృదయంలో చిమ్మిన హాలాహలం

చూడగానే ముద్దొచ్చే పసిబాలలు మెలనీ, కరోలా ఈ లేత గులాబీలు ఇంకా వికసించనుండనే. పరిమళించకుండానే వేరాలిపోయాయి. కాదు, కన్నతల్లే కాలరాచింది. ఇంత చక్కటి బిడ్డలను స్వయంగా గొంతునొక్కి చంపింది

ఈ కేసుపై పశ్చిమ జర్మనీ కోర్టులో 10 మాసాలు విచారణ జరిగింది. 90 మంది సాక్షులను విచారించారు కన్నకూతుళ్ళను హత్య చేసిన నేరానికి కోర్టు మోనికాపీమర్‌కు యావజ్జీవ కారాగారశిక్ష విధించింది. కోర్టు తీర్పుపై అప్పీలు చేస్తానని ఆమె తరపు న్యాయవాది ప్రకటించాడు. మెలనీ వయసు 7 సంవత్సరాలు కరోలా వయసు ఐదేళ్ళు.

తన బిడ్డలు కనిపించటంలేదని మోనికాపీమర్ పోలీసులకు మొదట ఫిర్యాదు చేసింది. పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. ఫిర్యాదుఅందిన తరువాత మూడురోజులకు పిల్లలశవాలు వారిఇంటికి సమీపంలోనే కనిపించాయి.

ఇది కన్నవెరేసు కాదని తేలడంతో పోలీసుల అనుమానం మొదట మోనికా భర్త రీన్‌హార్డ్‌మీద పడింది తనకేమీ సంబంధంలేదని అతడు చెప్పాడు. ఈ నేరం తాను చేయలేదని మోనికా చెప్పింది. పోలీసులు కేసును ఇంకా దర్యాప్తు చేస్తున్నవేళలో మోనికా తన భర్తపై చేసిన ఆరోపణ ఈ కేసులో చిక్కుముడిని విడదీసినట్లయింది. హత్య జరిగిన తరువాత నాలుగు వారాలకు తన భర్తే బిడ్డలను చంపాడని ఆమె పోలీసులకు చెప్పింది.

ఈ ప్రకటనతో పోలీసులు పని చాలా సులువయింది అయితే గానీ, ఆమె భర్త గానీ బిడ్డలను చంపి వుండరనే నిర్ణయానికి వచ్చారు. వారిద్దరిలో ఎవరుచంపారో నిర్ధారించడానికి పోలీసులు అనేక సాక్ష్యాధారాలు సేకరించారు తల్లి మోనికాయే ఈ ఘాతుకానికి పాల్పడ్డట్లు ప్రాసిక్యూషన్ ఆరోపణ చేసింది. ప్రాసిక్యూషన్ వాదాన్ని అంగీకరిస్తూ కోర్టు ఆమెకు జీవితఖైదు విధించింది.

ఆమె నేరం చేసిన మాట నిజమే. కన్నబిడ్డలను నిర్దాక్షిణ్యంగా గొంతు నులిమి చేయడం నిజమే. అయితే ఆమె తన కన్నబిడ్డలనే హత్య చేసిందంటేకారణాలేమిటి? గోడుమర్రలు తినిపించే కన్నతల్లి చేయలే ఉరితాడే దిగిసిందంటే ఆమె అనురవించిన మానసిక బాధ ఎంతటిది? కోర్టుశిక్షనుండి తప్పించుకున్న ఆమె భర్తకుగానీ, బంధువర్గానికిగానీ ఈ హత్యంలో ఏకతంగా సంబంధంలేదని అందామా? నాణానికి ఒకవైపే చూస్తే ఎలా

మోనికా గ్రామీణ వాతావరణంలో పెరిగింది. ఆ ప్రాంతంలో ఆమెకు సైనికులు స్థావరాలున్నాయి. కొందరు యువకులుసైనికులలో పరిచయం పెంచుకునేవాడు కానీ సైనికులు ఎల్లకాలం అక్కడే వుండిపోకపడా ఏదో ఒకరోజు చెప్పకుండా స్వదేశం వెళ్లిపోయేవారు! ఇలా మోనకోయిన వనిత లెందరో వున్నారు. మోనికాసోదరి బ్రిగిట్టె కథ కూడా ఇటువంటిదే. ఆమె ఒక అమెరికన్ సైనికుడుని ప్రేమించింది. పెళ్ళి కూడా చేసుకుంది అతడు స్వదేశం వెళుతూ ఆమెకు విడాకులిచ్చాడు. ఆమె మళ్ళీ మరొక సైనికుడిలో స్నేహం చేస్తోంది.

బ్రిగిట్టె తనసోదరి మోనికాను డిస్కోక్లబ్‌కు తీసుకువెళ్లి గ్రాత్త ప్రపంచాన్ని పరిచయం చేసింది. అక్కడ ఎంతో స్వేచ్ఛగావుంది. గ్రాత్తస్వర్గాలు అనుభవమలోకి వచ్చాయి. తన అమెరికన్ ప్రియుడు తనకోసం స్వర్గంనుండి దిగి వచ్చాడనుకుంది అతడిని గ్రుడ్డిగా నమ్మింది. అతడు చాలా తెలివయిన వాడు. తనకిష్టమైనవే చెప్పాలి, సుగ్గుడు చిడ్డలున్న సంగతి దాచిపెట్టాడు. అతడు ఇప్పుడు అమెరికా వెళ్ళిపోయాడు.

తాను ప్రేమించిన వ్యక్తి కపటిఅని తెలిసి ఆమె ఎంత బాధపడిందో ఎవరికి తెలుసు పడుచాత అతడు పెట్టిన చిత్రహింసలతో ఆమె హృదయం కఠినశిలగా మారిపోయింది. మాతృ ప్రేమ ఇంకిపోయింది ప్రేమ హృదయం నుండి ద్వేషం, కసి జనించాయి. కన్నబిడ్డలను చంపినోగానీ అని పట్టారభేదు

తల్లి ప్రేమ ఎంతటి పవిత్రమైనదో ఆమె మరణంతో ఎవరికి తెలుసు పడుచాత అతడు పెట్టిన చిత్రహింసలతో ఆమె హృదయం కఠినశిలగా మారిపోయింది. మాతృ ప్రేమ ఇంకిపోయింది ప్రేమ హృదయం నుండి ద్వేషం, కసి జనించాయి. కన్నబిడ్డలను చంపినోగానీ అని పట్టారభేదు

ఏటా వంద గ్రామాలకు మంచినీటి సౌకర్యం

మంగళగిరి, ఫిబ్రవరి 15 : రాబోవు సంవత్సరం నుండి ప్రతిఏటా రాష్ట్రంలో వంద గ్రామాలకు రక్షిత మంచినీటి పథకాలు తెలుగుదేశం ప్రభుత్వం అమలు చేయనున్నట్లు రాష్ట్ర హోంశాఖామంత్రి శ్రీ కోడెల శివప్రసాద్ యిక్కడకు సమీపంలో గల పెనుమాక గ్రామరక్షిత పథకాలు తెలుగుదేశం ప్రభుత్వం అమలు మంచినీటి సరఫరా పథకానికి ప్రారంభోత్సవం చేసిన అనంతరం జరిగిన సభలో చెప్పాడు. దీనికి రు. 10 లక్షల ఖర్చు అయింది.

తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో 80 శాతం గ్రామాలలో స్వంత పాఠశాల భవనాలు ఏర్పరచి విద్యార్థులకు సాంకేతిక విద్య బోధించనున్నట్లు, విద్యకు సంవత్సరానికి రు 800కోట్లు ప్రభుత్వం ఖర్చు చేస్తున్నట్లు మంత్రి ప్రసాద్ చెప్పాడు.

నిరుద్యోగులకు దరఖాస్తులకు ఫీజులు మినహాయింపు, ఇంటర్వ్యూలకు వెళ్ళేందుకు ప్రయాణ చార్జీలు వచ్చే సంవత్సరం నుండి చెల్లించేందుకు ప్రభుత్వాలు జరుగుతున్నాయన్నాడు.

సభకు కాసవపయ్యడు శ్రీ కోటేశ్వరరావు అధ్యక్షత వహించాడు. సభలో సర్పంచ్ శ్రీ కె. వెంకటరెడ్డి, శ్రీ పీతాధాన్యయ్య, శ్రీ కదీర్, శ్రీ రామమోహనరావు పాల్గొన్నారు.

గుంటూరులో పారిశుద్ధ్య దుస్థితి

గుంటూరు, ఫిబ్రవరి 15: గుంటూరు మున్సిపాల్టీలోని 1040 మందిమున్సిపల్ సిబ్బంది గత 9వ తేదినుండి నిరవధిక సమ్మె చేస్తుండటంతో అసలే అధ్వాన్నంగావుండే పారిశుద్ధ్య పరిస్థితి మరింత మురికికూపంగా తయారైంది.

కాలువలనిండి రోడ్డుపై మురికినీరు ప్రవహిస్తోంది. ఏమూలచూసినా చెత్త కుప్పలు చెరిగి రోపులు. ఇరుగుప్రక్కలవారు పెరిగాయి, ప్రజలకు అంటువ్యాధులు ప్రబలే సూచనలు కానవస్తున్నాయి.

అయితేకనీసం మున్సిపల్ అధికారులు పరిస్థితిని చక్కదిద్దటానికి ప్రయత్నిస్తున్న సూచనలు ఏమాత్రం కానరావడం లేదు.

సమ్మె సాగిస్తాం

తమ కోర్కెలు నెరవేరేవరకు నిరవధిక సమ్మె కొనసాగిస్తామని రాష్ట్ర సమాఖ్య ప్రధాన కార్యదర్శి శ్రీవి. కోటేశ్వరరావు చెప్పారు

నగర యూనియన్ నాయకులు శ్రీ ఉప్పలపు సుబ్బరామయ్య, ఏ. ఐ. టి. యు నాయకులు శ్రీ దాలబోరి సమ్మెకు పూర్తిమద్దతు ప్రకటించారు.

మున్సిపల్ వర్కర్ల సమ్మె నివారణకు కృషి చేయవలసిందిగా మున్సిపల్ కౌన్సిల్, కాంగ్రెసు కార్యదర్శి శ్రీ పెట్టు కృష్ణారెడ్డి మున్సిపల్ మంత్రికి ట్రాన్సు ఒక లేఖలో కోరారు.

కార్యాలయం చేసిన ఎడల పట్టణంలో పారిశుద్ధ్యం లోపించి అంటువ్యాధులు ప్రబలే ప్రమాదముందని కౌన్సిలర్‌లు శ్రీమతి చిలకలపూడి ఇందిర, శ్రీ మెట్టు కృష్ణారెడ్డి, శ్రీ అలుగుమాళ్ళ వెంకటేశ్వర్లు, శ్రీ చెన్ను రామ్మోహనరావు, శ్రీ మందాటి సుబ్బారావు, వైస్ చైర్మన్ శ్రీ పి.ఫిఎల్. నరసింహారావు, శ్రీ కందికట్ల నరసింహారావు తదితరులు మంత్రికి విజ్ఞప్తి చేశారు. (వి)

నీటిసరఫరాలో ప్రపంచలక్ష్యం నెరవేరదా?

న్యూఢిల్లీ, ఫిబ్రవరి15: అంతర్జాతీయ మంచినీటి సరఫరా కార్యక్రమం, ఆరోగ్య రక్షణ కార్యక్రమం 1990లో పూర్తి కావస్తున్నప్పటికీ ప్రపంచంలో యింకా 200 కోట్ల మందికి పరిశుభ్రమైన నీరు అందవలసివుంది.

1990 నాటికి ప్రపంచంలోని ప్రతి ఒక్కరికీ మంచినీరు, ఆరోగ్య రక్షణ అందజేయాలన్న ఉద్యమ లక్ష్యం నిధుల కొరత మూలంగా నెరవేరలేకపోతున్నది. ఆ లక్ష్యం కనుచూపుమేరలో కనబడటం లేదు.

అభివృద్ధి చెందుతున్న దేశాలలో నీటి కాలుష్యంవల్ల వచ్చే అంటువ్యాధుల కారణంగా ప్రతియేటా 250 లక్షల మంది ప్రజలు మరణిస్తున్నట్లు ప్రపంచ ఆరోగ్య సంస్థ అందనాల మూలంగా తెలుస్తున్నది.

ప్రపంచ వ్యాప్తంగా 75 శాతం పట్టణ ప్రాంతాలకు, 40శాతం గ్రామీణ ప్రాంతాలకు మాత్రమే రక్షిత మంచినీరు అందించబడుతున్నది అంతే కాకుండా 50శాతం పట్టణ ప్రాంతాలకు, 15 శాతం గ్రామీణ ప్రాంతాలకు తగినంత ఆరోగ్య రక్షణ వసతులు అందజేయనట్లు ఆరోగ్య సంస్థ తాజా లెక్కలు తెలుపుతున్నాయి. భారతదేశంలో గత 40 సంవత్సరాలుగా 2000 లక్షల మంది ప్రజలకు మంచినీరు అందుబాటులో వుందని అధికారిక లెక్కలు తెలియజేస్తున్నాయి.

దేశంలోని పలు గ్రామీణప్రాంతాలకు రక్షిత మంచినీరు అందడమనేది కలగానే మిగిలిపోతున్నది. కారణం మంచినీరు అందే ప్రాంతానికి 2 కిలోమీటర్ల దూరంలో 227 మేం గ్రామాలున్నట్లు యిటీవల ప్రభుత్వసర్వే తెలియజేసింది.

గత కొద్ది సంవత్సరాలుగా మంచి నీటిపై ప్రపంచం 100లేదా 120కోట్ల డాలర్లు మాత్రమే వ్యయం చేస్తున్నదని, 100దేశాలలోమంచినీటికిగానుయునిసెఫ్ ఒక్కటే 600లక్షల డాలర్లను సంవత్సరానికి కేటాయిస్తున్నదని యునిసెఫ్ వారి సరాల ఆరోగ్యరక్షణ బృందం అధ్యక్షుడు శ్రీ మార్టిన్‌బేయర్ తెలియజేశారు.

భూమిపైవున్న ప్రతిఒక్క వ్యక్తికి పరిశుభ్రమైన నీరు అందజేయాలంటే 15000కోట్లడాలర్లు అవసరమవుతాయని నిపుణులు అంచనావేస్తున్నారు.

అంటువ్యాధులలో 80 శాతం మురికి నీటిమూలంగానే సంభవిస్తున్నట్లు ప్రపంచ ఆరోగ్యసంస్థ అంచనాలద్వారా తెలుస్తున్నది.

అపరిశుభ్రమైన నీటివల్ల ఖుష్టు, మలేరియా, టైఫాయిడ్, అంతత్వం ఎంటివి సంక్రమిస్తున్నాయని ఆ అంచనాలు వివరించాయి.

అభివృద్ధిచెందున్న దేశాలలో 5ఏళ్ళ లోపు పిల్లల్లో అతిసార వ్యాధి వచ్చిన కేసులు 10000 లక్షలకు పైగా వున్నాయని ఆరోగ్య సంస్థ పేర్కొన్నది. దీనిమూలంగా ప్రతి సంవత్సరం దాదాపు 50 లక్షల మంది మరణిస్తున్నారని, భారతదేశంలోనే మూడింట ఒకవంతు ఈ వ్యాధి మూలంగా మరణిస్తున్నట్లు ఆ సంస్థ పేర్కొన్నది.

కలరా, టైఫాయిడ్‌కూడా లక్షలాది మందిని బాధిస్తున్నాయని ఆ సంస్థ వివరించింది

భారతదేశంలో 70 శాతం నీరు మానవుల ఉపయోగానికి పనికిరాదని జాతీయ పరిపరాం ఇంజనీరింగ్ పరిశోధన సంస్థ తెలియజేసింది

ఉత్తరప్రదేశ్‌లోని 11 పెద్ద నగరాలలో మంచినీరు కలుషితమై వుందని రాష్ట్ర ఆరోగ్యశాఖ యిటీవల జరిపిన సర్వేలో వెల్లడైంది.

అరకొర అవసరాలు
పద్మ భూషణ్
నటసార్వభౌములు
అద్వితీయ సమ్మేళనం!
ఏకపాత్రకే తమగుణం
శతదినోత్సవ
పాదలోక చిత్రం!

ఫిబ్రవరి 19 వస్తోంది!

త్రిమితోత్సవము 11 రోజులు!
విజయవాడ సంతూరు ఏలూరు మచిలీపట్నం గుంటూరు ఒంగోలు
శ్రీ విజయటాకీస్
శ్రీ విజయటాకీస్
శ్రీ గోపాలకృష్ణ
కృష్ణ కిషోర్
నీలా మహల్
నెల్లూరు

RAOMALAYA ADS.

పద్మభూషణ్ అక్కినేని నటించిన
డా. బి. వి. ఎస్. ప్రొడక్షన్స్
చెంచులక్ష్మి
పద్మాలయ ఫిలింస్
గాంధీనగరం
విజయవాడ 3
ఫోన్ 61143
బి.ఎ.సుబ్బారావు
ఎస్.రామేశ్వరరావు
దర్శకత్వం: కె.వి.రెడ్డి
సంగీతం: పెండ్యాల నాగేశ్వరరావు
మాటలు: డి.వి.నరసరాజు
పాటలు: దాశరథి, సి.నారాయణరెడ్డి, వేటూరి సుందరరామమూర్తి
నృత్యాలు: పసుమర్తి కృష్ణమూర్తి, పి.కె.మూర్తి
ఛాయాగ్రహణం: మార్కస్ బార్లే
కళ: తోట తరణి
నిర్మాణ నిర్వహణ: కె.ఎల్.నారాయణ
నిర్మాత: కె.వి.రెడ్డి

దేవీఫిలింప్రొడక్షన్స్
మంచిదొంగ
మీరు ఎన్నిసార్లు చూశారు?
కె.రాఘవేంద్రరావు కె.దేవీవరప్రసాద్



GEETHAMARTS. VIJAYA

దీపావళి మరియు క్రిస్మస్ బంపర్లలో
అఖండ విజయం పొందిన తర్వాత

రాయల్ భూటాన్ ప్రభుత్వపు
HOLI BUMPER
242వ డ్రా 25-2-88న
మొదటి బహుమతి నూ/రూ
టిక్కెట్టు నూ/రూ. 10ని
ప్రతిరి స్త్రీ పెయిడ్
51 లక్షలు

బహుమతి క్యాటగిరి	బహుమతుల సంఖ్య	గెలుపొందిన వారి బహుమతి మొత్తం నూ/రూ.
2ND	1	10,00,000/-
3RD	50	1,00,000/- each
4TH	50	50,000/- each
5TH	100	10,000/- each
6TH	500	5,000/- each
7TH	5000	500/- each
8TH	50000	100/- each

5 లక్షల టిక్కెట్లలో మాత్రమే
మీరంలో ఆదాయం పన్ను మినహాయింపు ఉండదు
Organiser M/s MANIAN AGENCY, MADRAS DELHI, BANGALORE
Sole Stockist M/s SANJAY AGENCY,
F 79 BHAGAT SINGH MARKET NEW DELHI 110 001 PHONES 343415 345476
Associates M/s P H JAIN MAJESTIC LOTTERY STORES
BOMBAY 400 002 PHONES 317963 9908 2
Deputy Secretary Directorate of Lotteries Royal Govt of Bhutan Phuntsholing Bhutan